
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 286, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 20 - జనవరి - 2026 , వెల రూ.5/-

## పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ పర్యటన

### దావోస్ కు బయల్దేరిన రేవంత్ రెడ్డి

దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్న రేవంత్

వనదేవతల దర్శనం పూర్తి చేసుకుని స్విట్జర్లాండ్ పయనం




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు బయలుదేరారు. ఈ ఉదయం మేడారం వనదేవతల దర్శనం పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి... అక్కడి నుంచి నేరుగా హెలికాప్టర్‌లో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు బయల్దేరారు. ఐదు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి అంతర్జాతీయ స్థాయి సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను వివరించనున్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. తెలంగాణలో మౌలిక వసతులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, మిగతా.. 2లో

## చొరబాటుదారులకు తృణమూల్ వత్తాసు

ఓట్ల కోసం దేశ భద్రతతో ఆటలా?

భూముల్ని ధారాదత్తం చేసిన కాంగ్రెస్

అస్సాం, బెంగాల్ సభల్లో మోదీ విమర్శలు




సింగూర్, కలియాబోర్: ఓటుబ్యాంకు రాజకీయాల కోసం పశ్చిమబెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ సర్కారు దేశ భద్రతతో ఆటలాడుకుంటోందని ప్రధాని మోదీ ఆరోపించారు. అస్సాంను కాంగ్రెస్ పాలించినప్పుడు ఓట్ల కోసం భూముల్ని చొరబాటుదారులకు మిగతా.. 2లో




### 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన...

### కీరవాణిని అభినందించిన బండి సంజయ్

- వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా రిపబ్లిక్ డే పరేడ్ ప్రత్యేక ప్రదర్శన
- సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి
- దేశవ్యాప్తంగా 2500 మంది కళాకారులతో భారీ కార్యక్రమం
- కీరవాణి కృషిని కొనియాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహణ

### పాత తరం తప్పుకుని.. కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి: నితిన్ గడ్కరీ

పాత తరం తప్పుకోవాల్సిన సమయం ఆసన్నమయిందన్న గడ్కరీ




కొత్త తరానికి బాధ్యతలను అప్పగించాలని సూచన

వాహనం బాగా నడుస్తున్నప్పుడే బాధ్యతలను ఇవ్వాలని వ్యాఖ్య

## సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

### ఆధునీకరించిన గద్దెలను ప్రారంభించిన సీఎం రేవంత్




- ఆదివాసీల అతిపెద్ద పండుగ అయిన మేడారం సమ్మక్క - సారలమ్మ పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అంకితం

దాదాపు వెయ్యేళ్ల వీరగాథకు, జాతి వారసత్వ సంపదకు సంబంధించిన చరిత్రకు అద్దం పట్టేలా రూపుదిద్దుకున్న మేడారం గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని పునఃప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు మిగతా.. 2లో





### ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...

- మరణించిన ఆరుగురు మావోయిస్టుల గుర్తింపు
- ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్
- ఈ నెల 17 ఉదయం నుంచి 18 సాయంత్రం వరకు కాల్పులు
- మృతుల్లో నలుగురు మహిళా మావోయిస్టులు

### నీతులు చెప్పే డీజీపీ ఖాకీ బుక్ ఎక్కడకు వెళ్లింది?: హరీశ్ రావు

ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా? అన్న హరీశ్ రావు



కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై మౌనం వహిస్తున్నారని విమర్శ

జర్నలిస్టులు, బీఆర్ఎస్ నేతలపై మాత్రం సిట్ లు వేస్తున్నారని మండిపాటు

హైదరాబాద్: కాంగ్రెస్ నేతలపై వస్తున్న ఆరోపణలపై పోలీసులు మౌనం పాటించడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తీవ్రంగా తప్పుబట్టారు. చట్టం అందరికీ సమానమని చెబుతూ నీతులు చెప్పే డీజీపీ శివధర్‌రెడ్డి ఖాకీ బుక్ ఇప్పుడు ఎక్కడికెళ్లిందని ఎద్దేవా చేశారు. "ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా?" మిగతా.. 2లో

### ట్రంప్ వ్యాఖ్యల ఎఫెక్ట్.. రికార్డు స్థాయికి చేరిన పసిడి, వెండి




యూరప్ దేశాలపై కొత్త సుంకాలంటూ ట్రంప్ బెదిరింపులే ప్రధాన కారణం

ఎంసీఎక్స్ లో తులం బంగారం ధర రూ. 1.44 లక్షలకు చేరిన వైనం

### కవిత కొత్త పార్టీ... రంగంలోకి ప్రశాంత్ కిశోర్!




- కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కవిత అడుగులు
- వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు
- తెలంగాణ జాగృతిని రాజకీయ శక్తిగా మారుస్తానని ప్రకటన
- మైనార్టీలు, బీసీలు, యువతకు తన పార్టీలో చేరాలని ఆహ్వానం

హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక, తన రాజకీయ భవిష్యత్తుపై కల్వకుంట్ల కవిత పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రయత్నాలను ఆమె ముమ్మరం చేశారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా మిగతా.. 2లో

# దావోస్ వేదికగా పెట్టుబడుల వేట..

- ★ పక్కా ప్రణాళికతో సీఎం చంద్రబాబు బృందం
- ★ దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- ★ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వ బృందం పర్యటన
- ★ గ్రీన్ ఎనర్జీ, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ రంగాలపై ప్రధానంగా దృష్టి
- ★ వివిధ దేశాల పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పోరాతో సమావేశాలు
- ★ మంత్రులు లోకేశ్, టీజీ భరత్ తో కలిసి పర్యటిస్తున్న సీఎం



అమరావతి: ఏపీకి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు స్విట్జర్లాండ్ పర్యటనకు బయల్దేరారు. కాసేపట్లో జూరిచ్ చేరుకోనున్న ఆయన, అక్కడి నుంచి దావోస్ వెళ్లి నాలుగు రోజుల పాటు జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొంటారు. సీఎం వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా పలువురు ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ఉన్నారు. ఈ ఏడాది డబ్ల్యూఈఎఫ్ సదస్సుకు రికార్డు స్థాయిలో సుమారు 130 దేశాల నుంచి 3 వేల మంది ప్రతినిధులు, 60 దేశాల ప్రభుత్వ అధినేతలు హాజరవుతారని మిగతా.. 2లో



### సీఎం చంద్రబాబును కలిసిన సింగపూర్ అధ్యక్షుడు

సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నంతో సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో సీఎంకు ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడ చంద్రబాబును సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నం, అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కలిశారు. వివిధ అంశాలపై చంద్రబాబు వారితో చర్చించారు. దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు సీఎం వెళ్లనున్నారు. జ్యూరిక్ నుంచి రోడ్డుమార్గంలో ఆయన దావోస్ చేరుకుంటారు.

## 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన...
### కీరవాణిని అభినందించిన బండి సంజయ్

హైదరాబాద్: ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ కోసం కీరవాణి స్వరాలు సమకూర్చడం ఒక చరిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు. వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2,500 మంది కళాకారులతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తుండడం నిజంగా అద్భుతమని బండి సంజయ్ కొనియాడారు. సంగీతం, జాతీయ స్ఫూర్తి, ప్రతిష్ఠ అన్నీ కలగలిసిన ఈ కార్యక్రమం దేశానికి ఒక చారిత్రక నివాళి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో భాగంగా, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రదర్శన జరగనుంది. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చిన 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,500 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొననుండగా, దీనికి కీరవాణి సంగీతాన్ని సమకూర్చారు. ఈ అరుదైన అవకాశంపై కీరవాణి కూడా స్పందించారు. "వందేమాతరం! చరిత్రాత్మక గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా, జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు సంగీతం సమకూర్చే గౌరవం నాకు దక్కింది. ఇది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. దేశ స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలి" అని ఆయన తన సోషల్ మీడియాలో తెలిపారు. ఈ అపురూప ఘట్టం కోసం దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## పాత తరం తప్పుకుని.. కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి: నితిన్ గడ్కరీ

ఢిల్లీ: పాత తరం క్రమంగా తప్పుకోవాలని, కొత్త తరం బాధ్యతలను స్వీకరించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నాగపూర్ లో జరిగిన 'అడ్వాంటేజ్ విదర్భ ఆధ్యోగిక్ మహోత్సవ్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... అడ్వాంటేజ్ విదర్భ ఇనిషియేటివ్ లో ఆశిష్ కాలే కీలక పాత్రను పోషిస్తున్నారని కొనియాడారు. ఆశిష్ తండ్రి తన స్నేహితుడని... కొత్త తరానికి అవకాశం కల్పిస్తూ తాము క్రమంగా బాధ్యతల నుంచి తప్పుకోవాల్సిన సమయం ఆసన్నమయిందని చెప్పారు. వాహనం బాగా నడుస్తున్నప్పుడే కొత్త తరానికి బాధ్యతలను అప్పగించాలని అన్నారు. బాధ్యతల నుంచి పాత తరం తప్పుకుని కొత్త పనుల్లో నిమగ్నమవ్వాలని చెప్పారు. విదర్భ ప్రాంతంలో ఎంతో మంది గొప్ప వ్యాపారవేత్తలు ఉన్నారని గడ్కరీ తెలిపారు. మన దేశ పారిశ్రామిక పటంలో విదర్భకు గొప్ప స్థానం కల్పించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఇండస్ట్రీ, అగ్రికల్చర్, అలైడ్ సెక్టార్లు, సర్వీస్ సెక్టార్ ల మధ్య సమతుల్యత ఉన్నప్పుడే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...

హైదరాబాద్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఉత్తర-పశ్చిమ ప్రాంతంలో భద్రతా బలగాలు మరో కీలక విజయాన్ని సాధించాయి. భోపాలపట్నం-ఫర్సేగఢ్ సరిహద్దుల్లోని అటవీ, కొండ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ ఇంచార్జ్ డీవీసీఎం దిలీప్ బెండ్జా సహా మొత్తం ఆరు మంది మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల కదలికలపై అందిన నమ్మకమైన సమాచారంతో డీఆర్‌జీ బీజాపూర్, డీఆర్‌జీ దంతేవాడ, ఎస్‌టీఎఫ్, కోబ్రా బలగాలు (202, 206, 210 బెటాలియన్లు), సీఆర్‌పీఎఫ్ 214 బెటాలియన్‌కు చెందిన సంయుక్త బృందాలు ఈనెల 17న ప్రత్యేక సర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ ఆపరేషన్‌లో జనవరి 17 ఉదయం నుంచి 18 సాయంత్రం వరకు మధ్య తీవ్ర కాల్పులు చోటుచేసుకున్నాయి. మృతులను దిలీప్ బెంజా (రివార్డు రూ.8 లక్షలు), మాధవి కోసా (రూ.5 లక్షలు), పాలో పోడియం (రూ.5 లక్షలు), లఖీ మద్కం (రూ.5 లక్షలు), జుగ్గో బంజం (రూ.2 లక్షలు), రాధా మెట్ట (రూ.2 లక్షలు)గా గుర్తించారు. వీరిపై మొత్తం రూ.27 లక్షల రివార్డు ఉందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పత్తిలింగం తెలిపారు. కీలక నేత దిలీప్ బెంజాపై బీజాపూర్ జిల్లాలో 135 క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఘటనాస్థలంలో నుంచి రెండు ఏకే-47లు, ఒక ఇన్సాస్, రెండు 0.303 రైఫిళ్లు, ఒక కార్బైన్‌తో పాటు పేలుడు పదార్థాలు, వైర్‌లెస్ సెట్లు, మావోయిస్టు సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. దిలీప్ బెండ్జాపై 135కు పైగా కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు.

## ట్రంప్ వ్యాఖ్యల ఎఫెక్ట్.. రికార్డు స్థాయికి చేరిన పసిడి, వెండి

ఢిల్లీ: సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి ధరలు ఈరోజు చరిత్రాత్మక గరిష్ఠ స్థాయికి చేరాయి. గ్రీన్‌లాండ్ వివాదం నేపథ్యంలో పలు యూరోపియన్ దేశాలపై కొత్తగా సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించడంతో ఇన్వెస్టర్లు బంగారం వైపు పరుగులు పెట్టారు. దీంతో అంతర్జాతీయంగా, దేశీయంగా పసిడి, వెండి ధరలు కొత్త రికార్డులు సృష్టించాయి. దేశీయ మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి ఫ్యూచర్స్ బంగారం ధర 1.68 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1,44,905 పలికింది. అలాగే మార్చి ఫ్యూచర్స్ వెండి ధర ఏకంగా 4.39 శాతం వృద్ధితో కేజీకి రూ. 3,00,400 వద్ద ఆల్ టైమ్ హై రికార్డును నమోదు చేసింది. అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో కూడా ఔన్స్ బంగారం ధర 1.6 శాతానికి పైగా పెరిగి 4,700 డాలర్ల స్థాయిని తాకింది. గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేసేందుకు అమెరికాను అనుమతించే వరకు యూరప్‌లోని ఎనిమిది దేశాల నుంచి దిగుమతులపై సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామంతో ఇన్వెస్టర్లలో ఆందోళన పెరిగి, వారు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం, వెండి వైపు మళ్లించారు. రాజకీయ అస్థిరత, అమెరికా ద్రవ్య విధానంపై నెలకొన్న సందేహాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా బంగారం ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయని మెహతా ఈక్విటీస్ ఉపాధ్యక్షుడు రాహుల్ కలంత్రి తెలిపారు. సోలార్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏఐ వంటి రంగాల్లో వెండికి పెరుగుతున్న డిమాండ్ కూడా దాని ధరలు పెరుగుదలకు కారణమవుతోంది. డాలర్ ఇండెక్స్‌లోని ఒడుదొడుకులు, సుంకాలపై యూఎస్ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ వారం కూడా బులియన్ మార్కెట్‌లో ఒడుదొడుకులు తప్పవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## కవిత కొత్త పార్టీ... రంగంలోకి ప్రశాంత్ కిశోర్!

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) ఆమెకు సహాయం అందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో తీవ్రమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత రెండు నెలల వ్యవధిలో ప్రశాంత్ కిశోర్ రెండుసార్లు హైదరాబాద్ వచ్చి కవితతో రహస్యంగా సమావేశమయ్యారని సమాచారం. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా కూడా వీరి మధ్య భేటీ జరిగినట్లు తెలుస్తోంది. కొత్త పార్టీని ప్రకటిస్తే రాజకీయ పరిస్థితులు ఎలా ఉంటాయి, పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, అనుసరించాల్సిన వ్యూహాలు వంటి కీలక అంశాలపై వీరిద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చలు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ సమావేశాలపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. మరోవైపు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకే కొత్త పార్టీ అవసరమని కవిత బలంగా వాదిస్తున్నారు. గతంలోని 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చి, 2029 ఎన్నికల్లో ప్రజల పక్షాన పోటీ చేస్తామని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పార్టీ విధివిధానాల రూపకల్పనకు దాదాపు 50 కమిటీలతో అధ్యయనం చేయిస్తున్నారు. అదే సమయంలో మైనార్టీలు, బీసీలు, యువత తనతో కలిసి రావాలని, తన 'తెలంగాణ సెక్యులర్ పార్టీ'కి మద్దతివ్వాలని పిలుపునిస్తున్నారు. గతంలో ఏపీలో వైఎస్ జగన్‌కు, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్‌కు, వ్యూహకర్తగా పనిచేశారు. తమిళనాడులో నటుడు విజయ్ పార్టీకి కూడా సేవలు అందిస్తున్నారు. మరోవైపు కవితతో జతకట్టడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు కవిత క్షేత్రస్థాయి సన్నాహాలు, మరోవైపు పీకే వ్యూహాత్మక మార్గదర్శకత్వంతో త్వరలోనే కొత్త పార్టీ ప్రకటన ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త రాజకీయ ప్రయోగం తెలంగాణలో ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

## నీతులు చెప్పే డీజీపీ ఖాకీ బుక్ ఎక్కడకు వెళ్లింది?: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి



"ఖాకీ బుక్‌కు కాకి ఎత్తుకుపోయిందా?" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంబర్‌పేట్‌లో సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన ఏబీసీస్ నేత, ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కాంట్రాక్టర్లను రూ.8 కోట్లు ఇవ్వాలని బెదిరించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో స్వయంగా బాధిత కాంట్రాక్టర్ ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఈ కేసులో సిట్ ఎందుకు వేయలేదని నిలదీశారు. జర్నలిస్టులు, బీఆర్ఎస్ నేతలపై మాత్రం సిట్‌లు, కమిషన్లు వేస్తారని, కాంగ్రెస్ నేతల విషయంలో ఎందుకు నిబంధనలు మారతాయని హరీశ్‌రావు మండిపడ్డారు. జర్నలిస్టుల కేసులో సిట్ ఏర్పాటు సీఎం రేవంత్ రెడ్డికి తెలియదని చెబుతున్నారని, అదే నిజమైతే ఆయన ముఖ్యమంత్రిగా పూర్తిగా విఫలమైనట్లే అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర పరిపాలన బాధ్యత వహించే సీఎం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. చట్టాన్ని రాజకీయాల కోసం వాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీశ్‌రావు హెచ్చరించారు.

## పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ పర్యటన

మొదటి పేజి తరువాయి

తెలంగాణలో మౌలిక వసతులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, వ్యాపారానికి అనుకూల వాతావరణాన్ని గ్లోబల్ ఇన్వెస్టర్లకు వివరించనున్నారు. ఈ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారు. మేడారం అమ్మవార్ల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ విదేశీ పర్యటన తెలంగాణకు కొత్త పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు తీసుకువస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

ఈ నెల 19 నుంచి 23 వరకు దావోస్‌లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్)2026 సదస్సులో పాల్గొని రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేయనుంది. సదస్సులో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్2047 ఉద్దేశాలు, లక్ష్యాలకు విస్తృత ప్రచారం కల్పించనుంది. సీఎం రేవంత్ 20న తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీ, తెలంగాణ ఏఐ హబ్‌ను అక్కడ ఆవిష్కరించనున్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించిన విజన్ డాక్యుమెంట్ దార్శనికత, రాష్ట్రాభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పేరుతో రూపొందించిన ప్రణాళికలు, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను దావోస్ సదస్సులో రాష్ట్ర బృందం వివరించనుంది. జీఎస్డీపీ వృద్ధికి అవలంబిస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలు, మౌలిక సదుపాయాలు, 2047 నాటికి సాధించాల్సిన అభివృద్ధి లక్ష్యాల ప్రణాళికలను పెట్టుబడిదారుల సమక్షంలో ఆవిష్కరించనుంది. దావోస్‌లో ఏర్పాటు చేసే తెలంగాణ పెవిలియన్ వేదికగా గూగుల్, సేల్స్‌ఫోర్స్, హనీవెల్, ఎల్‌ఓరియల్, నోవార్టిస్, టాటా గ్రూప్, డీపీ వరల్డ్, ఇన్ఫోసిస్, సిస్కో వంటి ప్రముఖ కంపెనీల సీఈవోలతో సీఎం రేవంత్ భేటీ అవుతారు. కొన్ని రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొంటారు.

## దావోస్ వేదికగా పెట్టుబడుల వేట..

మొదటి పేజి తరువాయి

60 దేశాల ప్రభుత్వ అధినేతలు హాజరవుతారని అంచనా. భారతదేశం నుంచి ఏడుగురు ముఖ్యమంత్రులు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించేందుకు ఏపీ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో సిద్ధమైంది. ఇందుకోసం ప్రత్యేకంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు కూడా రూపొందించింది. ప్రధానంగా గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమోనియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ వంటి భవిష్యత్ ఆధారిత రంగాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. వీటితో పాటు టూరిజం, హాస్పిటాలిటీ, విద్య, వైద్య రంగాల్లోనూ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రణాళికలు రచించింది. రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, నూతన పాలసీలను ప్రపంచ స్థాయి కంపెనీలకు సీఎం బృందం వివరించనుంది. ముఖ్యంగా అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటు, లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేసేందుకు చేపట్టిన 'అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్' కోర్సు గురించి సదస్సులో ప్రముఖంగా ప్రస్తావించనున్నారు. ఇప్పటికే ఈ కోర్సులో 50 వేల మంది నమోదు చేసుకున్న విషయాన్ని పారిశ్రామికవేత్తల దృష్టికి తీసుకెళ్లనున్నారు. అలాగే, కాకినాడలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ అమోనియా-గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్లాంట్ ప్రాజెక్టును కూడా ప్రత్యేకంగా ప్రస్తావించనున్నారు. గతేడాది (2025) జరిగిన డబ్ల్యూఈఎఫ్ సదస్సులో జరిపిన చర్చల ద్వారా ఏపీ సుమారు రూ.2.36 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగింది. ఈసారి అంతకుమించిన పెట్టుబడులను రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యటన తొలి రోజే సీఎం చంద్రబాబు ఏడు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇందులో భాగంగా 20 దేశాల నుంచి హాజరయ్యే తెలుగు ప్రజలతో 'తెలుగు డయాస్పోరా' వేదికగా సమావేశం కానున్నారు.

## కేంద్రం, రాష్ట్రం జత.. అభివృద్ధి జాత!

అమరావతి: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఎన్డీయే ప్రభుత్వం కష్టపడుతోంది. ఒక్కో రూపాయి సమీకరించుకుంటూ సద్వినియోగం చేస్తోంది. కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి అధిక నిధులు సాధించేందుకు కసరత్తు చేస్తోంది. అటు ఢిల్లీలో కేంద్రమంత్రులను, మంత్రిత్వశాఖల అధికారులను సమన్వయం చేయడంతో పాటు రాష్ట్రంలోనూ యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరుగు పెట్టిస్తున్నారు. నిధులు తెచ్చుకోవడం, ఖర్చు చేయడం, అదనంగా సాధించడం అన్న 3 సూత్రాలతో యంత్రాంగాన్ని ముందుకు నడిపిస్తున్నారు. నెల రోజుల్లోనే రెండు సార్లు సమీక్షించి లక్ష్యాలు విధించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 76 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి రాష్ట్ర, కేంద్ర వాటా నిధులు కలిపి రూ.24,513 కోట్ల కేటాయింపులు సాధించారు. జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లూ కేంద్ర పథకాల్లో రాష్ట్రానికి రూ.39,642 కోట్లు కోత పడ్డాయి. రూ.10,171 కోట్లు వేరే పథకాలకు మళ్లించారు. ఎన్డీయే ప్రభుత్వం తొలి ఏడాదిలోనే వీటిని గాడిన పెట్టి రూ.17 వేల కోట్ల వరకు ఖర్చు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్ర ప్రభుత్వం రూ.15,173 కోట్లు కేటాయించింది. ఆ పథకాల్లో రాష్ట్ర వాటా మొత్తం రూ.9340 కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరంలో 76 పథకాలకు మొత్తం రూ.24,513 కోట్లు ఖర్చు చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

కేంద్ర ప్రాయోజిత పథకాలను రెండు తరహాల్లో అమలు చేస్తున్నారు. గతంలో కేంద్ర నిధులను రాష్ట్రాలు పక్కదారి పట్టించిన నేపథ్యంలో కొత్త విధానాలు అమలు చేశారు. ఇందులో సింగిల్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఏ) తరహా చెల్లింపులు, స్పర్శ్- (సింగిల్ నోడల్ ఖాతా) చెల్లింపులు. సింగిల్ నోడల్ ఏజెన్సీ ద్వారా అమలయ్యే కేంద్ర పథకాల్లో కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్ర ఖజానాకు చేరతాయి. బిల్లులు సమర్పించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను నోడల్ ఏజెన్సీలకు విడుదల చేస్తుంది. ఈ విధానం సరిగా లేదని కొత్తగా స్పర్శ్ మార్గదర్శకాలను కేంద్రం తెచ్చింది. ఇందులో ఉన్న కేంద్ర పథకాలకు రాష్ట్రం సింగిల్ నోడల్ ఖాతా ఏర్పాటు చేయాలి. కేంద్ర వాటా నిధులు, రాష్ట్ర వాటా నిధులు ఆ ఖాతాకే విడుదల చేయాలి.

ఎన్నో ప్రయోజనాలు..

పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం అందించేందుకు ఉద్దేశించిన పోషణ 2.0 పథకంలో స్పర్శ్ కింద ఈ ఆర్థిక సంవత్సరం రూ.1,007 కోట్లు కేంద్రం కేటాయించింది. 21 లక్షల మందికి పైగా ప్రయోజనం దక్కుతోంది. సమగ్ర శిక్షా అభియాన్ కింద ఎన్డీయే ప్రభుత్వం రాగానే పాత బిల్లులు చెల్లించడంతో కేంద్రం గత ఆర్థిక సంవత్సరం మరో రూ.1,240.10 కోట్లు ఇచ్చింది. రాష్ట్ర వాటా కలిపి 1,893.50 కోట్లు వెచ్చించడంతో 35 లక్షలమంది విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించే ప్రక్రియ ఊపందుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.1,854 కోట్లు సింగిల్ నోడల్ ఖాతాలో ఖర్చు చేసేందుకు అందుబాటులో ఉంచగా ఇంతవరకు రూ.1,446 కోట్లు ఖర్చు చేశారు. ఈ పథకం కింద లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో వసతులు మెరుగవుతున్నాయి. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద పల్లెల్లో రహదారుల నిర్మాణానికి రూ.550 కోట్లు కేటాయించారు. పనులు ఇంకా ఊపందుకోవాల్సి ఉంది. ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన కింద రూ.111 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటివరకు రూ.62 కోట్లు ఖర్చు చేశారు. ఉపాధి హామీ పథకం కింద రూ.1,838 కోట్లు ఖర్చు చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్‌లో గర్భిణులు, నవజాత శిశువులు, పిల్లల ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించి రూ.1,001 కోట్లు మంజూరయ్యాయి. ఇంతవరకు రూ.187 కోట్లు ఖర్చు చేశారు. గత నెల 17వ తేదీ నాటికి రాష్ట్రంలో రూ.10,362 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. నిధులు అందుబాటులో ఉన్నా సరైన పర్యవేక్షణ లేదంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేయడంతో నెల గడవకముందే రూ.2,000 కోట్లకు పైగా వెచ్చించారు. కేంద్రం నుంచి మూడో విడత నిధులు తీసుకునేందుకు అడుగులు వేస్తున్నారు.

## చొరబాటుదారులకు తృణమూల్ వత్తాసు

సింగూర్, కలియాబోర్: ఓటుబ్యాంకు రాజకీయాల కోసం పశ్చిమబెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ సర్కారు దేశ భద్రతతో ఆటలాడుకుంటోందని ప్రధాని మోదీ ఆరోపించారు. అస్సాంను కాంగ్రెస్ పాలించినప్పుడు ఓట్ల కోసం భూముల్ని చొరబాటుదారులకు అప్పగించిందని విమర్శించారు. అస్సాంలోని కలియాబోర్, పశ్చిమబెంగాల్‌లో హుగ్లీ జిల్లా సింగూర్‌లో బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఓటర్లు సుపరిపాలన, అభివృద్ధి కోరుకుంటున్నారని.. బిహార్ ఎన్నికలు, తిరువనంతపురం, ముంబయి స్థానిక ఎన్నికల్లో స్పష్టమయిందన్నారు.

కాంగ్రెస్‌కు అభివృద్ధి ఎజెండా లేదు

"దేశాన్ని ఎన్నో ఏళ్లు పాలించినప్పటికీ కాంగ్రెస్‌కు అభివృద్ధి ఎజెండా లేదు. అందువల్లే ఆ పార్టీ.. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టింది. చొరబాటుదారుల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం కాంగ్రెస్ ఎన్నో ఏళ్లు అస్సాంలో వారికి ఆశ్రయమిచ్చింది. కాంగ్రెస్ పెంచి, పోషించిన అక్రమ వలసదారులు ప్రజల భూముల్ని ఆక్రమించుకుంటున్నారు" అని మోదీ పేర్కొన్నారు.

మాపై విశ్వాసం మరింత బలపడింది

ఇటీవలి ఎన్నికల ఫలితాలను ప్రధాని ఉదహరిస్తూ, భాజపాపై ప్రజా విశ్వాసం మరింత బలపడిందని చెప్పారు. బిహార్‌లో 20 ఏళ్ల తర్వాత కూడా రికార్డుస్థాయి ఓట్లు, సీట్లు తమకే వచ్చాయని గుర్తుచేశారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లోనూ భాజపాకి ప్రజలు రికార్డు స్థాయి మద్దతు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ జన్మస్థలమైన ముంబయిలోనే ఆ పార్టీ నాలుగైదు స్థానాలకు పరిమితమైందని ఎద్దేవా చేశారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో తొలిసారిగా భాజపా మేయర్ ఎన్నికయ్యారని, దేశమంతటా ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. రూ.6,957 కోట్లతో కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేశామని, దీనివల్ల వరదల సమయంలో ఖడ్గమృగాలు, ఏనుగులు, పులుల వంటి వన్యప్రాణులకు సురక్షిత మార్గం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రెండు అమృత్ భారత్ రైళ్లను వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు.

అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపులు

ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పాలనలో పశ్చిమబెంగాల్‌లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని, సరిహద్దులో కంచె నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడం లేదని చెప్పారు. బిహార్‌లో జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పినట్లే.. 2026 ఎన్నికల్లో 'మహా జంగిల్ రాజ్'కు ముగింపు పలుకుతామన్నారు. బెంగాల్ సరిహద్దుల్ని కాపాడుకోవాలంటే సొంత ప్రయోజనాల కోసం కాకుండా దేశాభివృద్ధి కోసం పనిచేసే ప్రభుత్వం కావాలన్నారు. బెంగాల్‌లో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని.. అక్రమ వలసదారులను బెంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో రూ.830 కోట్ల అభివృద్ధి పనుల్ని ఆయన ప్రారంభించారు. కోల్‌కతాలోని వేర్వేరు స్టేషన్ల నుంచి కొత్తదిల్లీ, వారణాసి, చెన్నైలకు వెళ్లే మూడు అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించారు.

## కశ్మీర్‌పై సూచనలు.. పోలండ్ మంత్రికి జైశంకర్ చురకలు

ఢిల్లీ: పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కీతో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు.

ఆ టార్గెట్ రీచ్ అయ్యేవరకు.. జీతం తీసుకోనన్న కలెక్టర్

జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

## మంత్రులకు మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఒక్కో పార్లమెంట్ బాధ్యత ఒక్కో మంత్రికి అప్పగించారు. రేపటి నుంచి పార్లమెంట్ సెగ్మెంట్‌లలో మున్సిపాలిటీల వారిగా ఎన్నికల సన్నాహక సమావేశాలు పెట్టాలని సీఎం ఆదేశించారు. వీక్‌గా ఉన్న మున్సిపాలిటీలలో చేరికలను ప్రోత్సహించాలని నిర్ణయించారు.

### పార్లమెంట్ స్థానాల వారీగా..

భువనగిరి - సీతక్క, ఖమ్మం-కొండా సురేఖ, మహబూబాబాద్- పొన్నం ప్రభాకర్, మల్కాజ్‌గిరి-కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల-శ్రీధర్‌బాబు, మెదక్-వివేక్, కరీంనగర్-తుమ్మల నాగేశ్వరరావు, పెద్దపల్లి- జూపల్లి కృష్ణారావు, నల్గొండ-అడ్లూరి లక్ష్మణ్, వరంగల్-పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నిజామాబాద్-ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆదిలాబాద్-సుదర్శన్‌రెడ్డి, మహబూబ్‌నగర్- దామోదర రాజనర్సింహ, జహీరాబాద్-అజారుద్దీన్, నాగర్ కర్నూల్- వాకిటి శ్రీహరిలకు బాధ్యతలు అప్పగించారు. కాగా, త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కచ్చితంగా మెజారిటీ స్థానాలు దక్కించుకుని తీరుతామని రాష్ట్ర మంత్రివర్గం ధీమా వ్యక్తం చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ బాగుందని.. బీఆర్ఎస్‌ను ప్రజలు ప్రత్యామ్నాయంగా భావించడం లేదని కేబినెట్ అభిప్రాయబడింది. ఆదివారం రాత్రి మేడారంలో రెండు గంటలకుపైగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపై రాజకీయ చర్చ జరిగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఫిబ్రవరి 15లోగా ఎన్నికల పూర్తికి ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం. ఇందులో భాగంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, పార్టీపరంగా వాటిని ఎదుర్కొనే అంశాలపై మంత్రివర్గం చర్చించింది. జిల్లాలవారీగా, మున్సిపాలిటీలవారీగా రాజకీయ పరిస్థితి ఎలా ఉందన్న అంశంపై పలువురు మంత్రులు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రభావం కారణంగా మున్సిపల్ ఎన్నికలను ఎదుర్కోవడం పెద్ద కష్టమేమీ కాదని.. బీఆర్ఎస్, బీజేపీ నామమాత్ర పోటీయే ఇవ్వగలుగుతాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. అయినా ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందామని.. స్థానిక ఎమ్మెల్యేలతోపాటు ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు బాధ్యత తీసుకొని ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. చర్చలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ త్వరలోనే వెలువడనున్నప్పటికీ తన విదేశీ పర్యటన ముందుగానే ఖరారైనందున వెళ్లాల్సి వస్తోందని వివరించారు. కీలక సమావేశాల్లో పాల్గొనేందుకు తాను విదేశాలకు వెళుతున్నానని.. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని గెలిపించి రాష్ట్ర ప్రభుత్వంపట్ల ప్రజలు విశ్వాసం కనబరిచేలా పనిచేసే బాధ్యతను మంత్రులందరూ తీసుకోవాలని ఆయన కోరినట్లు సమాచారం.

## సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

ములుగు జిల్లా: ఆదివాసీల అతిపెద్ద పండుగ అయిన మేడారం సమ్మక్క - సారలమ్మ పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో ముఖ్యమంత్రి గారు కుటుంబ సమేతంగా సమ్మక్కసారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. దాదాపు వెయ్యేళ్ల వీరగాథకు, జాతి వారసత్వ సంపదకు సంబంధించిన చరిత్రకు అద్దం పట్టేలా రూపుదిద్దుకున్న మేడారం గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని పునఃప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. అంతకుముందు గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను ముఖ్యమంత్రి గారు ఆవిష్కరించారు.

మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటించారు. మంగళవారం వేకువ జామునే కుటుంబ సమేతంగా సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్నారు. తొలిమొక్కును రేవంత్ దంపతులు చెల్లించుకున్నారు. తన ఎత్తు బంగారాన్ని(బెల్లం) ఆయన సమర్పించారు. అంతకు ముందు.. ఆధునీకరించిన మేడారం గద్దెలను సీఎం ప్రారంభించారు. సమ్మక్కసారలమ్మ సన్నిధిలో నిర్మించిన నూతన సాలహారం, ద్వారాలు, ఆర్చీలను సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి సీఎం ప్రారంభించారు. సీఎం, మంత్రులను పూజారులు, దేవాదాయశాఖ అధికారులు ఆదివాసీ సంప్రదాయాలు, ఆచారాలతో డోలు వాయిద్యాల నడుమ గద్దెలపైకి స్వాగతం పలికారు. ఆయా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం అనంతరం అమ్మవార్లను దర్శించుకుని బంగారం(బెల్లం) ప్రసాదం స్వీకరించారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి నిన్న(ఆదివారం) మేడారంలో కేబినెట్ భేటీ నిర్వహించారు. అనంతరం మేడారం ఆలయ ఎగ్జిట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తిలకించారు. గిరిజన సంప్రదాయ నృత్యాలు, ఆటపాటలను చూసి మంత్రముగ్ధులయ్యారు. అనంతరం హరిత హోటల్‌లో రాత్రి బస చేశారు. ఇవాళ(సోమవారం) ఉదయం సీఎం రేవంత్ సమ్మక్కసారలమ్మ గద్దెల ప్రాంగణంలో నిర్మించిన పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి వన దేవతలకు చీర, సారెలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరారు.

## తిరుమలలో రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

తిరుపతి: తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక రథసప్తమి ఉత్సవాలకు టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సకల జీవకోటికి వెలుగునిచ్చే సూర్య భగవానుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 25న ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఒకే రోజులో స్వామివారు ఏడు వేర్వేరు వాహనాలపై మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వడం ఈ పర్వదినం యొక్క ప్రధాన ప్రత్యేకత. అందుకే రథసప్తమిని 'అర్ధ బ్రహ్మోత్సవం'గా కూడా పిలుస్తారు. ఉత్సవాలు తెల్లవారుజామున సూర్యోదయ వేళ సూర్యప్రభ వాహన సేవతో ప్రారంభమవుతాయి. అనంతరం చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హనుమంత వాహనం, కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం మీద స్వామివారు వరుసగా భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి చంద్రప్రభ వాహన సేవతో ఈ మహోత్సవం ఘనంగా ముగుస్తుంది. ఒక్కరోజులోనే స్వామివారి ఏడు వాహన సేవలను దర్శించుకునే అరుదైన అవకాశం లభించడంతో దేశవ్యాప్తంగా లక్షలాది భక్తులు తిరుమలకు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దర్శన క్యూలైన్లను సక్రమంగా నిర్వహించడం, తాగునీటి సరఫరా, అన్నప్రసాదాల పంపిణీ, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. రథసప్తమి వేడుకలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## సమయం ఆసన్నమైంది.. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ కీలక పోస్ట్

ఢిల్లీ: వనరుల పరంగా ఎంతో కీలక దీవి అయిన గ్రీన్‌లాండ్ ను చేజిక్కించుకుంటామంటూ ట్రంప్ చేస్తున్న హెచ్చరికలను గ్రీన్‌లాండ్, డెన్మార్క్‌లతో పాటు ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డెన్మార్క్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్ భద్రతకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని నాటో 20 ఏళ్లుగా చెబుతున్నా డెన్మార్క్ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. రష్యాను ఎదుర్కోవడంలో అది విఫలమవడంతో భద్రతా కారణాల దృష్ట్యా తాము ఇప్పుడు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. సమయం వచ్చింది కాబట్టే ఈ విషయంలో తాము కల్పించుకున్నామన్నారు. ఎలాగైనా గ్రీన్‌లాండ్‌ను చేజిక్కించుకుంటామన్నారు.

### ఇకపై శాంతి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు..

ఈ నేపథ్యంలో ట్రంప్ నార్వే ప్రధాని జోనాస్ గహర్ స్టోర్‌కు లేఖ రాశారు. అందులో తాను 8 యుద్ధాలు ఆపినప్పటికీ తనకు శాంతి బహుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో ఇకపై కేవలం శాంతి గురించి మాత్రమే ఆలోచించాల్సిన అవసరం తనకు లేదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇప్పటినుంచి అమెరికాకు ఏది ప్రయోజనకరమో దాని గురించే ఆలోచిస్తానన్నారు. నాటో (చీఫ్)కి పంపిన మరో లేఖలో ట్రంప్ గ్రీన్‌లాండ్ గురించి ప్రస్తావిస్తూ.. ఆ దేశాన్ని చైనా, రష్యాల నుంచి డెన్మార్క్ రక్షించలేనప్పుడు గ్రీన్‌లాండ్‌పై దానికి యాజమాన్య హక్కు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. నాటోను స్థాపించినప్పటినుంచి అమెరికా దానికోసం చాలా చేసిందని.. ఇప్పుడు తమకోసం నాటో ఏదైనా చేయాలన్నారు. గ్రీన్‌ల్యాండ్‌పై మనకు పూర్తి నియంత్రణ లేకపోతే ప్రపంచం సురక్షితంగా ఉండదని హెచ్చరించారు. గ్రీన్‌లాండ్ విషయంలో తమకు మద్దతు తెలపని దేశాలపై 10శాతం అదనపు సుంకాలను విధిస్తున్నట్లు ట్రంప్ చేసిన ప్రకటనపై బ్రిటన్‌తోపాటు ఈయూ దేశాలు మండిపడడంతో అమెరికా అధ్యక్షుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్యలపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ.. ట్రంప్ బెదిరింపులకు లొంగేది లేదని, గ్రీన్‌లాండ్ ఎప్పటికీ డెన్మార్క్‌లో భాగమేనని స్పష్టం చేశారు. ఐరోపా యూనియన్‌కు చెందిన వాణిజ్య ఆయుధం 'ట్రేడ్ బజూక' ను తొలిసారి వాడాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

## అచ్యుతాపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని కోరుకొండ మండల పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆవులకు గేదెలకు, మేకలకు చూడి పరీక్షలు,గర్భ కోసం వ్యాధి చికిత్సలు, దూడలకు నట్టల నివారణ



మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం పశు వైద్యాధికారి డా.లోకేష్,మండల తెలుగు రైతు అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, గోకవరం సి.హెచ్.సి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్ట అరుణ్,అచ్చుతాపురం గ్రామతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోలా ఏసుబాబు,ఆకుల కాశి, నల్లల నాగేశ్వరరావు, చిటికెన సత్యనారాయణ, జుత్తుక నాగేశ్వరరావు, అయినం నాగేశ్వరరావు, పెనుముచ్చ అచ్చయ్య, పశుసంవర్ధక శాఖ సహాయకులు కే చినబాబు, పశు వైద్య సిబ్బంది, గ్రామస్తులు,పాడి రైతులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వక కలయిక



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి లు సోమవారం ఖమ్మంలోని సిపిఎం జిల్లా కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వీరితోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కే రామనారాయణ ఉన్నారు.

## వైరా రిజర్వాయర్ ను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి



వైరా, నేటి శుభోదయ ::: వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా రిజర్వాయర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ ప్రాంతంలోని మిషన్ భగీరథ, బోడెపుడి సుజల స్రవంతి మంచినీటి పథకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ



చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబులు కట్టించిన వైరా రిజర్వాయర్ రైతులకు కల్పతరువు లాంటిదని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ కు కృష్ణ గోదావరి జలాలను అనుసంధానం చేయటం వలన సాగునీరు త్రాగునీరు అందించటంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రైతులకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందని అన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణ గోదావరి జలాలు సాగు నీటి వినియోగంలో వాటాల వద్ద ఘర్షణలు లేకుండా వృధాగా పోతున్న నీటిని లిఫ్ట్ ఇరిగేషన్లు ప్రాజెక్టులు నిర్మాణాలు చేపట్టి రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కోరారు. నీరు ఉన్నచోటనే సంస్కృతి సంపద ఉంటుందనీ అన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి కృష్ణజలాలను వినియోగించుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్, పలువురు జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

## నిరంతరం వైద్య సేవలో బోడేపూడి వైద్య శిబిరం

### వైరా బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం

### 127వ నెల 425 మందికి ఉచితంగా వైద్య సేవలు



వైరా , నేటి శుభోదయ ::: వైరా సిపిఎం కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ప్రతి నెల మూడవ ఆదివారం బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోడేపూడి వైద్య శిబిరాన్ని 127వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం బోడేపూడి వైద్య శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న 425 మంది పేద, మధ్యతరగతి ప్రజలకు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు ఉచితంగావైద్య సేవలు అందించారు. బోడేపూడి వైద్య శిబిరం ద్వారా నెల రోజులకు సరిపడా మందులను కేవలం100 రూపాయలకే అందిస్తున్నారు. బోడేపూడి వైద్య శిబిరంపై పూర్తి నమ్మకంతో వేలాది మంది ప్రజలు గత పది సంవత్సరాల క్రితం నుంచి ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. ఈ సందర్భంగా బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ఆహార అలవాట్లు, నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న ఒత్తిడి వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. శరీర బరువును నియంత్రించుకోవాలని, చక్కెర, స్వీట్లు, కూల్ డ్రింక్స్ మొదలైన వాటిని పూర్తిగా మానేయాలని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరలు, గింజలు ఎక్కువగా తినాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. శీతాకాలంలో చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా షుగర్ పేషంట్స్ గుండె సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు గుడిమెట్ల రజిత గుడిమెట్ల మోహన్ రావు, బొంతు సమత, మాదినేని రజిని, అనుమోలు రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, తోట నాగేశ్వరరావు, హరి వేంకటేశ్వరరావు, అమరనేని కృష్ణ, కంభంపాటి సత్యనారాయణ,? ఐలూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి వనితా క్లబ్ ప్రమాణ స్వీకారం



వైరా, నేటి శుభోదయ ::: ఆదివారం రాత్రి స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వాసవి వనితా క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వనమా విశ్వేశ్వరరావు ముఖ్య అతిథులుగా ఆగిరి వెంకటేష్ ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, అమరవాది లక్ష్మీనారాయణ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ చారు గుండ్ల శ్రీనివాసరావు విచ్చేసారు. వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలిగా మిట్టపల్లి శ్రీ మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా రాయల అన్నపూర్ణ, కోశాధికారి మిట్టపల్లి సుధారాణి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షురాలు కొదుమూరి భాగ్యలక్ష్మి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహిళా సభ అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహా సభ కార్యదర్శి నూకల అన్నపూర్ణ వాసవి వనిత క్లబ్ గౌరవ సలహాదారులు వనమా మణి కుమారి, రంగా వాసవి, వాసవి వనితా క్లబ్ సభ్యులు గజ్జల మాణిక్యమ్మ మిట్టపల్లి రాజ్యలక్ష్మి రాయపూడి




ఉష కొల్లా నాగమణి తెల్లాకుల శైలజ కొప్పురావూరి ప్రవల్లిక కటకం దివ్య కొనతాలపల్లి మౌనిక రాయల విజయలక్ష్మి మిట్టపల్లి అనురాధ వనమాజ్యోతి తదితర సభ్యులు పాల్గొన్నారుప్రమాణస్వీకారం అనంతరం మూడు ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఎస్సీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి

నేటి శుభోదయ 19 పల్నాడు జిల్లా ముటుకూరు: తెలుగు ప్రజల ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సీనియర్ నాయకులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు.. ఆదివారం రాత్రి 8 గంటలకు మాచర్ల నియోజకవర్గం,దుర్గి మండలం,ముటుకూరు గ్రామంలోని ఎస్సీ (మాదిగ) కాలనీలో టిడిపి ఎస్సీ సీనియర్ నాయకులు కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. జోహార్ అన్న ఎన్టీఆర్, జై టిడిపి జై జై టిడిపి జై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వం హోం శాఖ మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత నాయకత్వం, మాచర్ల శాసన సభ్యులు పల్నాటి పులి మన జూలకంటి



బ్రహ్మానందరెడ్డి నాయకత్వం, ముటుకూరు గ్రామ నాయకులు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు అందించిన సేవలు మరువలేనివని,ఆయన మూడు దఫాలుగా రాష్ట్రానికి ఏడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి



పేదవాళ్ల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు అని, ఆయన సేవలను కొనియాడారు. నటుడుగా కథానాయకుడు నిర్మాతగా ఆయన పేరు ప్రఖ్యాతలు పొందారున్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాళ్ళకి కిలో రెండు రూపాయలు బియ్యం పథకం,పక్కా ఇల్లు కట్టించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకె దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలను ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ ఈ రాష్ట్రాన్ని సంక్షేమశీ అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళుతున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించి మరలా అధికారంలోనికి తీసుకురావాలని కోరారు. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తెలుగుదేశం పార్టీ బలోపేతరానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సీనియర్ నాయకులు ముటుకూరు జడ్పీ హైస్కూల్ విద్య కమిటీ చైర్మన్ కుక్కమూడి మరియదాసు, మాచర్ల వెంకట్రామయ్య, కుక్కమూడి ఏసోబు, మాచర్ల కృపాదానం, కుక్కమూడి బద్రి,ఇరికి సాగర్,కుక్కమూడి సతీష్ కుమార్,మాచర్ల అచ్చమ్మ,,కుక్కమూడి ప్రమీల,మాచర్ల కమల కుమారి,కుక్కమూడి సుందరమ్మ, కుక్కమూడీ ముత్తమ్మ, కుక్కమూడి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ పోరులో సత్తా చాటాలి

### కొత్తగూడెంలో బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్రంలో బీఆరఎస్ రోజురోజుకూ మరింత బలోపేతం అవుతుండడాన్ని ఓర్వలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. బీఆరఎస్ గద్దెల్ని కూల్చేయమంటూ రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి హింసను ప్రోత్సహిస్తున్నట్లుగా మాట్లాడడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.ఎంపీ రవిచంద్ర కొత్తగూడెం తెలంగాణ భవన్ లో సోమవారం బీఆరఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పడిన బకాయిల కార్డు (బాకీ కార్డ్)లు, పార్టీ మునిసిపల్ ఎన్నికల స్టిక్కర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల ఇంఛార్జి,ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నాయకులు నెరవేర్చడం లేదని ఎంపీ రవిచంద్ర నిశితంగా దుయ్య బట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నకు 76,000 కోట్లు, ఆడబిడ్డలకు 62,500 కోట్లు, వృద్ధులు,



దివ్యాంగులకు 50,000 కోట్ల చొప్పున బకాయి పడిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. అదేవిధంగా కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీల పంపిణీ,పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం జాడే లేదన్నారు. కౌలురైతులు,ఆటో కార్మికులు, నిరుద్యోగ యువతకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీదరించుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పార్టీ ప్రచురించిన డోర్ స్టిక్కర్లు, బాకీ కార్డులను గడపగడపకు అందించి,ప్రతి ఓటరుతో మమేకమై కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలను వివరిద్దామన్నారు.ఇటీవల రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం పైగా సర్పంచులను గెలిపించుకున్నామని,ఈ ఉత్సాహంతో మనమందరం ముందుకు సాగుదామని ఎంపీ రవిచంద్ర బీఆరఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఇప్పుడొచ్చినా,ఆ తర్వాత జరిగినా,ఎప్పుడొచ్చినా కూడా మొత్తం 60 డివిజన్లలో బీఆరఎస్ విజయఢంకా మోగించడం ఖాయమని ఎంపీ వద్దిరాజు ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు చాలా మంది ఉత్సాహంతో ముందుకు వస్తున్నారని, గులాబీ కండువా కప్పుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని ఆయన వివరించారు.పోటీ చేసేందుకు ఆసక్తి కనబర్చే వారంతా పార్టీ జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని,సర్వే వివరాల ఆధారంగా అభ్యర్థిత్వం ఖరారు చేయడం జరుగుతుందని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ప్రజలతో నిత్య సంబంధాలు కలిగిన, పలుకుపడి ఉన్న వారికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు నిర్ణయించిన నాయకులకు అభ్యర్థిత్వం లభిస్తుందన్నారు.బీఆరఎస్ లో గ్రూప్ రాజకీయాలకు తావులేదని,వనమా వెంకటేశ్వర రావు,రేగా కాంతారావు, రవిచంద్రలకు ఎలాంటి వ్యక్తిగత ఏజెండా లేదని,అందరూ కూడా పార్టీ అధినేత





కేసీఆర్ గ్రూప్ వారేనని స్పష్టం చేశారు.పార్లమెంట్ సమావేశాలు కూడా మొదలవుతున్నందున ముఖ్యమైన సందర్భాల్లో ఒకటి రెండు సార్లు ఢిల్లీ వెళ్లి వస్తానని, 24 గంటలు పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటానని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ మునిసిపాలిటీలో తిరిగి గులాబీ జెండా ఎగురవేసేందుకు మనమంతా కూడా మరింత క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులకు రవిచంద్ర, కాంతారావు, వెంకటేశ్వర రావులు స్టిక్కర్లు, బాకీ కార్డులు,ఓటర్ల జాబితాలు అందజేశారు.

# భట్టి పై అసత్య రాతలు తగవు

### 40 ఏళ్ల మచ్చలేని రాజకీయ జీవితంపై విమర్శలా? బీజేపీని బలపర్చేందుకే మంత్రివర్గంలో చిచ్చుకు యత్నం బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ డిమాండ్

### ఖమ్మం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హితవు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై ఓ ఛానల్ అధినేత తన 'కొత్త పలుకు'లో రాసిన రాతలు సత్య దూరంగా ఉన్నాయని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. పత్రికా స్వేచ్ఛను అడ్డం పెట్టుకుని



ప్రజా నాయకులపై బురద చల్లడం తగదని హెచ్చరించారు. గాంధీ కుటుంబం ప్రేరణతో రాజకీయాల్లోకి వచ్చిన భట్టి విక్రమార్క, గత 40 ఏళ్లుగా సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని నూతి సత్యనారాయణ గౌడ్ గుర్తు చేశారు. "దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా, ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ గా తెలంగాణ ఏర్పాటులో భట్టి కీలక పాత్ర పోషించారు. మచ్చలేని రాజకీయ చరిత్ర కలిగిన అటువంటి నాయకుడిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. తెలుగుదేశం పార్టీతో పొత్తులో ఉన్న బీజేపీని తెలంగాణలో బలపరచాలనే దురుద్దేశంతోనే ఆ ఛానల్ ఇటువంటి అసత్య కథనాలు రాస్తున్నదని అర్థమవుతుందన్నారు. కావాలని రాష్ట్ర మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు సృష్టించి, ప్రభుత్వంపై అస్థిరత కల్పించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి వ్యవహారంలో వాస్తవాలు తెలుసుకోకుండా కల్పిత గాథలు రాయడం తెలంగాణ సమాజాన్ని కించపరచడమేనన్నారు. భట్టి విక్రమార్క మల్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య భావజాలం కలిగిన వ్యక్తి అని, ఉప ముఖ్యమంత్రి గా,ఆర్థిక శాఖ మాత్యులుగా, ఇంధన శాఖ మాత్యులుగా బాధ్యతో నిర్వహిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలోపెట్టి ఉద్యోగులకు 01 వ తారీఖున జీతాలు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర జి డీ పి అభివృద్ధిని పెంచుకుంటూ వస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ,మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అనేక విధాలుగా మహిళలకు బ్యాంకు రుణాలు, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమపథకాలను ప్రవేశ పెడుతున్నారని,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని అనేక ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు, వైద్యాభివృద్ధికి 100 పడకల ఆస్పత్రులు నిర్మిస్తున్నారని, అటువంటి నిస్వార్థ నేతపై అసత్య ఆరోపణలు రాయడం సూర్యునిపై ఉమ్మి వేసిన చందంగా ఉన్నదని అన్నారు. "గతంలో కేసీఆర్ ప్రభుత్వం మీ పత్రికను నిషేధించినప్పుడు కాంగ్రెస్ పార్టీ మీకు అండగా నిలబడింది. ఈ రోజు అదే పార్టీకి మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు. మీ చానల్ కు, ఇతర మీడియా సంస్థలకు ఉన్న వ్యక్తిగత తగాదాలను కాంగ్రెస్ పార్టీకి అంట కట్టడం సరికాదన్నారు. తెలంగాణ సమాజం హర్షించని విధంగా, కేవలం మీ అనుకూల వ్యక్తులను బలపరిచేందుకు రాసే రాతలను కాంగ్రెస్ కార్యకర్తలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా అవాస్తవాలు రాయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు. నిన్న జరిగిన ముఖ్యమంత్రి ఖమ్మం పర్యటనను విజయంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు,శ్రేణులు అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

## 13వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయనున్న మాదినేని నాగరాణి




వైరా, నేటి శుభోదయ ::: వైరా పట్టణానికి చెందిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ మరియు సూర్యోదయ సామాజిక సేవా సంఘం సభ్యురాలు అయిన మాదినేని నాగరాణి 13వ వార్డు జనరల్ మహిళ కావడంతో ఆమె అవార్డు నుంచి పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. సామాజిక స్పృహ కలిగిన నాగరాణి వైరా మున్సిపాలిటీ పరిధిలో హెల్త్ క్యాంపులు ట్రస్టు ద్వారా అన్నదాన కార్యక్రమాలు కోవిడ్ సమయంలో ఎంతోమందిని ఆమె ఆదుకున్నారు ఇదే స్ఫూర్తితో ఆమె సేవ కార్యక్రమాలకు ముందున్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ.2023 ఎన్నికల్లో మదన్ లాల్ గెలుపుకు భర్త లక్ష్మణరావు తో కలిసి ఎంతో కృషి చేశారు. 13 వార్డు ప్రజలతో ఆమెకు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ నేపథ్యంలో 13వ వార్డులో బి ఆర్ ఎస్ పార్టీ టిక్కటిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు.

## కబ్జాల నుంచి పార్కు స్థలాలను కాపాడండి

### భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగల శ్రీశైలం.

### జిల్లా అదనపు కలెక్టర్కు వినతి పత్రం అందజేత.






ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 19: యాచారం మండలం,తమ్మలోనిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ పంచాయతీ,డిటీసీపీ లేఅవుట్లలో ఉన్న పార్కు స్థలాలు అక్రమ కబ్జాలకు గురవుతున్నాయని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగల శ్రీశైలం ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ప్రధాన హైవే రోడ్డుకు సమీపంలో ఉన్న లేఅవుట్లలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో,కొందరు ప్రైవేట్ వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వానికి కేటాయించిన పార్కు స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ఇలాంటి అక్రమ కబ్జాల వల్ల ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని,భవిష్యత్ తరాలకు అవసరమైన ఓపెన్ స్పేస్?లు నశించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.కావున గ్రామ పంచాయతీకి కేటాయించిన పార్కు స్థలాలలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని,సరిహద్దులు స్పష్టంగా గుర్తించి అక్రమ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్?ను కోరారు.

## ముక్కాముల బేబీ సరోజిని దశదిన ఖర్మ కార్యా క్రమంలో పాల్గొన్న ప్రముఖులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని ముక్కాముల బేబీ సరోజిని ఇటీవల నిర్యాణం చెందారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఎస్టేట్ లో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికిశేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జ్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , బాలింగ్ యాదగిరి గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ,వెంకటేశ్వరరావు, మహేందర్ ముదిరాజ్ , నాని, వంశీ, గోకినేపల్లి రమేష్, వినోద్, వినయ్ తదితరులు, అలాగే కుటుంబ సభ్యులు బాబ్జీ , వల్లభనేని సత్యనారాయణ , సుధీర్ బాబు కలిసి మియాపూర్ ఎసచవతీచర్ ఎస్టేట్స్ ను సందర్శించి, పటానికి నివాళులు అర్పించారు.శోకతప్త కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అండగా నిలిచారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం, శాంతి, మనోబలాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ముక్కాముల బేబీ సరోజిని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## అంగవైకల్యంతో ఉన్న బాలుడికి ఆర్థిక సహాయం



బోనకల్, **(నేటి శుభోదయ):** మండల కేంద్రంలోని గిరిజన తండాలో పేద కుటుంబం అయినా భూక్య జాను, శశికళ దంపతుల కుమారుడు రుష్విక్ పుట్టుకతోనే అంగవైకల్యంగా పుట్టడంతో శనివారం"ప్రజా ప్రతిభ"దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి వారి స్వగృహం నందు అంగవైకల్యంతో ఉన్న రుష్విక్ కు



పలువురు దాతలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో గ్రామపంచాయతీ 9వ వార్డు మెంబర్ జరపలా లావణ్య శివ కృష్ణ దంపతులు 2000 రూపాయలు, 10వ వార్డ్ మెంబర్ తాళ్లూరి జ్యోతి వెంకటేశ్వర్లు దంపతులు 1500 రూపాయల చెక్కును అందజేశారు. వారితోపాటు బోనకల్ మండల కేంద్రంలో వరల కంపెనీ యజమాని నాని 3 వేల రూపాయలు, కేతేపల్లి వెంకటేశ్వర్లు 1000 రూపాయలు, వెంకట చలపతిరావు, లక్ష్మణాచారి, గోపి మొదలగువారు వారికి తోచిన సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాధిత కుటుంబం ఆర్థికపరంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో అంగవైకల్యంతో ఉన్న రుష్విక్ కు ఆర్థిక సహాయం అందజేయాలని అన్నారు. మానవ సేవే మాధవసేవ అన్న సూక్తి తో ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరారు. మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించిన దాతలకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మియాపూర్ లో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు..

### పాల్గొన్న ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , టీం సభ్యులు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: తెలుగు వారి గుండె చప్పుడు, విశ్వవిఖ్యాత నటసార్వ భౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మియాపూర్ హైటెన్షన్ లైన్ రోడ్ లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ప్రియతమ నాయకుడు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తో పాటు హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు ల తో కలిసి పాల్గొన్న సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.



## 1984 నాటి ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల మహాసంగ్రామం మరువలేనిది

### గెలుపు కోసం హోరాహోరీగా పోరాడిన రాజకీయపార్టీలు

### కాల గమనంలో కరిగిపోని జ్ఞాపకాలు

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: 1984 నాటి ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల మహా సంగ్రామాన్ని ప్రజలు ఎప్పటికీ మరువలేరని, అప్పట్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన ఖమ్మం లోకసభ సీటును కైవసం చేసుకోవటానికి ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు హోరాహోరీగా పోరాడారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. జయాప జయాలు దైవాధీనాలు అని పేర్కొంటూ అప్పటి జ్ఞాపకాలను ఆయన "నేటి శుభోదయ " పత్రికాప్రతినిధి కి తెలియజేసారు. కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరుపొందిన ఖమ్మం లోకసభ సీటును కైవసం చేసుకోవటానికి ప్రధాన రాజకీయ పార్టీలు విశేషంగా కృషి చేశాయి. అప్పట్లో ఖమ్మంలో ఈ ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ ఎంతో ఆసక్తికరంగా మారింది. 'రెడ్ ఫోర్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 'గా ప్రసిద్ధి చెందిన ఖమ్మంలో కమ్యూనిస్టు పార్టీలు ఉమ్మడిగా కాకుండా విడివిడిగా పోటీ చేయటం రాజకీయ విశ్లేషకులకు చర్చనీయాంశం మారింది. సిపిఐ, సిపిఎం పార్టీల మధ్య సయోధ్య కుదరకపోవటం వలన సిపిఐ అభ్యర్థిగా నల్లమల గిరిప్రసాదరావు, సిపిఎం అభ్యర్థిగా పర్సా సత్యనారాయణ పోటీ చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్న ఖమ్మం లోకసభ సీటును తప్పకుండా కైవసం చేసుకోవాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారం అప్పటి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలబడ్డారు. సిపిఐ (ఎంఎల్) అభ్యర్థిగా కందుల నరసింహారెడ్డి, ఇండిపెండెంట్లుగా చింతిరాల జోగారావు, బానోత్ లక్ష్మా నాయక్ పోటీ చేశారు. అప్పట్లో



ఖమ్మం లోక్ సభ నియోజకవర్గం పరిధిలో ఖమ్మం, కొత్తగూడెం, ఇల్లందు, పాలేరు, మధిర, సత్తుపల్లి,సుజాతనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 1984 డిసెంబర్ చివరి వారంలో నిర్వహించిన లోకసభ ఎన్నికల్లో విజయం సాధించటానికి ఈ అభ్యర్థుల ప్రచారంలో ఆ పార్టీలకు అనుబంధంగా వున్న కార్మిక, కర్షక, యువజన, విద్యార్థి సంఘాలు కూడా విశేషంగా కృషిచేసాయి. గ్రామాల్లో ఎంతో బలం వున్న కమ్యూనిస్ట్ పార్టీల అభ్యర్థులు రోజూ సాయంత్రం ఆ గ్రామాలలో సమావేశాలు నిర్వహించేవారు. విపరీతమైన చలిని తట్టుకోటానికి ఆయా గ్రామాల ప్రజలు దుప్పట్లు కప్పుకొని సమావేశాలకు హాజరయ్యేవారు. ఖమ్మం జిల్లా ను తానెంతో అభివృద్ధి చేసానని, ఓటు అడిగేహక్కు తనకు మాత్రమే ఉందని, తనకు ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లేనని మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి జలగం వెంగళరావు వివిధ బహిరంగ సభలలో ప్రజలకు స్పష్టంచేసేవారు. కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసేది కమ్యూనిస్టులేనని, తమను తప్పనిసరిగా గెలిపించాలని ఆయా పార్టీల అభ్యర్థులు బహిరంగ సభల్లో ప్రజలను కోరేవారు. ఈ ఎన్నికల మహా సంగ్రామంలో అప్పట్లో ఖమ్మం లోకసభ సీటు దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్శించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జలగం వెంగళరావు 2,61,056 ఓట్లను సాధించి సమీప అభ్యర్థి నల్లమల గిరిప్రసాద్ పై 91,499 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. సిపిఐ అభ్యర్థి నల్లమల గిరిప్రసాదరావు 1,69,557 ఓట్లు, సిపిఎం అభ్యర్థి పర్సా సత్యనారాయణ 1,18,609 ఓట్లు, సిపిఐ (ఎం ఎల్ ) అభ్యర్థి కందుల నరసింహారెడ్డి 30,126 ఓట్లు, ఇండిపెండెంట్లు గా పోటీ చేసిన చింతిరాల జోగారావు 3,725 ఓట్లు, బానోత్ లక్ష్మానాయక్ 895 ఓట్లు సాధించారు. నియోజకవర్గం లో మొత్తం 7,92,890 ఓట్లు ఉండగా 5,96,809 ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల సమరంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో ఎంతో అంకితభావంతో, సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన జర్నలిస్టులు నిజంగా అభినందనీయులు. అప్పట్లో జిల్లా కేంద్రంలో ఈనాడు కు నాగేశ్వరరావు, ఇండియన్ ఎక్స్ ప్రెస్,ఆంధ్రప్రభలకు ఎస్ వి. సూర్యనారాయణ, ఆంధ్రపత్రికకు ఆర్. భవాని సింగ్, విశాలాంధ్రకు రాఘవయ్య, ఆంధ్రభూమి, డెక్కన్ క్రానికల్ లకు జగడం సూర్యనారాయణ, ఉదయం కు వక్కలంక వెంకటేశ్వర్లు, ఆంధ్రజ్యోతికి కౌముది, ప్రజాశక్తి కి యాద జానయ్య, సియాసత్ (ఉర్దూ పత్రిక)కు మహమ్మద్ ఇస్మాయిల్, జనతకు ఎస్. శివానంద్ కరస్పాండెంట్లు గా పని చేశారు. 1984 ఖమ్మం లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు .

## ఇంటికో మహిళ,ఊరికో బండితో కదిలి రావాలి

### హైదరాబాద్ లో జనవరి 25-28 వరకు 14వ జాతీయ మహాసభలు

### జనవరి 25న ఎన్టీఆర్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ

### ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

### ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, సీనియర్ నాయకులు మచ్చా మణి




వైరా, నేటి శుభోదయ ::: ఐద్వా జాతీయ మహాసభ సందర్భంగా జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభకు ఇంటికో మహిళా ఊరికో బండితో కదిలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, డివిజన్




నాయకురాలు మచ్చా మణి కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆకాంక్షిస్తూ ఐద్వా వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య నగర్ లో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జెండాను ఐద్వా సీనియర్ నాయకురాలు పెద్దమళ్ళ పద్మ తిలకం ఎగురవేశారు. ఐద్వా జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో గుడిమెట్ల రజిత, మచ్చా మణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మొదటిసారి జనవరి 25 నుంచి 28 వరకు ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. మహిళల హక్కులు, విద్య, భద్రత, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తదితర మహిళల అనేక సమస్యలపై ఐద్వా సమరశీల పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని, మహిళలు, యువతులపై వేధింపులు, హత్యలు, లైంగిక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా జాతీయ మహాసభకు జాతీయ నాయకులు బృందాకారత్, అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం దావలే, జాతీయ నాయకులు ఎస్.పుణ్యవతి, సుధా సుందర రామన్ హాజరవుతారని, మహిళలు భారీగా హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ నాయకులు తోట కృష్ణవేణి, బాణాల వెంకట్రావమ్మ, భూక్యా విజయ, చావా కళావతి, మాదినేని రజిని, తాటి కృష్ణకుమారి, తోట పద్మావతి, దేవబత్తిని లక్ష్మితులసి, లైన్స్ క్లబ్ సభ్యురాలు మాదినేని సునిత, కోటేరు మాధవి, ఎనమద్ది సక్కుబాయి, మాయా సింగ్, గుండ్ల కళ్యాణి, నక్క పద్మజ, మాదినేని పద్మ, కుదురుపాక నాగమణి, ఇమ్మడి శైలజ, పొనుగుమాటి అఖిల, మౌనిక, రోజా, భావన, సాహితి, నాళ్ల మాధవి, రత్నకుమారి, విజయ, కుమారి, మహేశ్వరి, వసంత తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వాసవి డైమండ్ క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవం

### నిరుపేద ఆర్యవైశ్యులకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామంటూ ప్రతిజ్ఞ




వైరా, నేటి శుభోదయ ::: ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వర్తక సంఘం వైరా అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం లో ఆదివారం రాత్రి వాసవి డైమండ్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆగిరి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ గవర్నర్ చారుగుండ్ల శ్రీనివాసరావు




ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్ర రావు లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. నూతన కార్యవర్గ సభ్యులు క్లబ్ అభివృద్ధికి పేద ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని పేర్కొన్నారు.. సేవ భావంతో ముందుకు సాగుతూ.. డైమండ్ క్లబ్ కు గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టేలా.. విశేషంగా సేవలు అందించాలని వారు కోరారు.. ఈ సందర్భంగా వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వజినేపల్లి రవి, కోశాధికారి ఇనగుర్తి నాగేశ్వరరావు, తో పాటు 5గురు ఉపాధ్యక్షులు, మరో 3గురు కార్యదర్శులు, 12 మంది గౌరవ సలహాదారులు,14 మంది ఈసీ మెంబర్లు 2గురు కోఆర్డినేటర్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ పొలిటికల్ చైర్మన్ మెంబర్షిప్ చైర్మన్ లు ప్రమాణ స్వీకారం చేశారు.. ఈ సందర్భంగా నిరుపేద ఆర్యవైశ్యులకు సేవనందించటమే ముఖ్య లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.. అనంతరం మూడు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులను వితరణగా అందించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్ర రావు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు , ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళకృష్ణమూర్తి , హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు , వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, వైరా పట్టణ అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ , ఎంద్రపుడి శివశంకర్, కొల్లా రాంబాబు, నూకల ప్రసాద్ రావు, సుబ్బారావు, వజినేపల్లి చక్రధరరావు,కొమిరిశెట్టిశ్రీధర్,కాజాసైదారావు, గ్రంధి విశ్వేశ్వరరావు, గజ్జల భాస్కర్, గజ్జల కృష్ణమూర్తి, కొత్త వెంకటేశ్వరరావు, గుమ్మడిపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి వెంకటరమణ, తెల్లాకుల సందీప్, చల్లా వెంకటరమణ, సముద్రాల మురళీకృష్ణ, కటకం శివకృష్ణ, రఘువీర్, అవినాష్, నంబూరి ప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపల్ చైర్ పర్సన్ పీఠంపై గురి

### అధికార పార్టీలు ఎక్కువగా ఆశావాహులు వ్యూహరచనలు ప్రతిపక్ష బి ఆర్ ఎస్

వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపల్ చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వుడు కావడంతో పోటీ తీవ్రంగానే ఉండనుంది. అధికార కాంగ్రెస్ నుంచి ఇప్పటికే కొందరు పావులు కదుపుతున్నారు వైరా పట్టణంలో ఆర్థికంగా సామాజికంగా ఉన్న సామాజిక వర్గాలే రాజకీయాలను శాసిస్తుంటాయి. ఈసారి చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు కేటాయించడంతో రోజుకో పేరు తెరపైకి వస్తోంది. మరో పక్క ముఖ్య నేతలుఆశించిన వార్డులు రిజర్వేషన్లు తారుమారు కావడంతో ప్రత్యామ్నాయ ల పై దృష్టి సారించారు ఓటరు జాబితా ఆధారంగా సామాజిక సమీకరణలను అంచనా వేసుకుంటున్నారు. అంతేకాక వార్డుల్లో ప్రముఖులను కలిసి పోటీ చేస్తే సహకారం ఎలా ఉంటుందని విషయంపై సమాలోచనలు చేస్తున్నారు ప్రధానంగా జనరల్ మహిళలకు రిజర్వ్ అయిన వార్డుల్లో డిమాండ్ ఉంది.

**ఆశావాహులు ఎక్కువ గెలిచే వారికి టికెట్**

చైర్ పర్సన్ పదవిఆశిస్తున్నట్లు పలువురు పేర్లు తెరపైకి వచ్చాయి లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ సతీమణి కాపా చంద్రకళ జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి కాంగ్రెస్ నాయకుడు కొప్పురావూరి శబరినాథ్ సతీమణి ప్రవళిక మిట్టపల్లి నాగేశ్వరరావు( నాగి) సతీమణి కృష్ణవేణి తదితరులు ప్రయత్నాలు చేసినట్లు సమాచారం అయితే పంచాయతీ ఎన్నికల్లో విలక్షణమైన ఫలితాలు నేపద్యాన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే సత్తా ఉన్నవారికి టిక్కెట్ ఇస్తామని వర్గాలకు అతీతంగా కేటాయింపు ఉంటుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చెప్పినట్లు



తెలుస్తోంది సర్వే నివేదికల ద్వారా టిక్కెట్లు ఇస్తామని పార్టీ వర్గాల ద్వారా చెప్పడంతో ఆశావాహులు వార్డుల్లో కలయ తిరుగుతున్నారు

**అమితుమీకి బి ఆర్ ఎస్**

ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమవుతోంది వైరా మండలంలో పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెబల్స్ కు మద్దతు ఇచ్చినట్లు ఈసారి మరింత ఊహాత్మకంగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కలిసి వచ్చే వారికి అవసరమైన చోట మద్దతు ఇస్తూ మున్సిపల్ పీఠంపై గురి పెట్టారు. బి ఆర్ ఎస్ పార్టీ తరఫున మాజీ కౌన్సిలర్ మాదినేని దుర్గాప్రసాద్ సతీమణి మాదినేని సునీత రిజర్వేషన్ మారడంతో అధికార చైర్ పర్సన్ అభ్యర్థులపై పోటీ చేయించేలా వ్యూహరచన చేస్తున్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

## స్మశాన వాటికలో ఫ్రీజర్ బాక్స్ రిపేరుకు దాత సహాయం

### అందజేసిన దాత గోంగూర రమేష్

### అభినందించిన సర్పంచ్, సర్పంచ్, పాలకవర్గ సభ్యులు



బోనకల్, (నేటి శుభోదయ): మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్మశాన వాటికలో ఫ్రీజర్ బాక్స్ రిపేరింగ్ అవసరం ఉన్నసంగతి తెలిసిందే. అట్టి విషయాన్ని బోనకల్ గ్రామపంచాయతీ 9వ వార్డు మెంబర్ అయిన జరుపుల లావణ్య--శివకృష్ణ దంపతులు సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోత్ కొండ కు తెలియజేయడం జరిగింది. దీనికి స్పందించిన గ్రామపంచాయతీ సర్పంచ్ , ఉప సర్పంచ్ ఫ్రీజర్ బాక్స్ రిపేరింగ్ పనుల బాధ్యతను 9వ వార్డు మెంబర్లైన లావణ్య--శివకృష్ణ దంపతులకు అప్పగించారు. రిపేరింగ్ సమయంలో ఫ్రీజర్ బాక్స్ పై ఉన్న మూత పాడవడంతో బోనకల్ గ్రామానికి చెందిన గోంగూర రమేష్ స్వచ్ఛందంగా ఆ ఫ్రీజర్ బాక్స్ మూతను ఉచితంగా గ్రామపంచాయతీకి అందజేశారు. దీంతో ఫ్రీజర్ బాక్స్ మళ్లీ పనిచేసే విధంగా తయారు చేశారు. ఈ సేవా మనసుకు గాను గ్రామపంచాయతీ సర్పంచ్ , ఉపసర్పంచ్ , పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు 9వ వార్డు మెంబర్ జరుపుల లావణ్య--శివకృష్ణ దంపతులను, అలాగే ఉచితంగా సహకారం అందించిన గోంగూర రమేష్ ను అభినందించారు.

## మల్కాజ్‌గిరిలో స్వచ్ఛతపై ప్రత్యేక డ్రైవ్

## ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రత సాధ్యం

### – డీసీ జకియా సుల్తానా




మల్కాజ్గిరి, జనవరి 19:(నేటి శుభోదయ): మిషన్ స్వచ్ఛభారత్?లో భాగంగా మల్కాజ్?గిరి జోన్ పరిధిలో సోమవారం ఉదయం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించినట్లు డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా తెలిపారు. ప్రజా మరుగుదొడ్ల వినియోగం, చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ మల్కాజ్?గిరిలోని బీఓటీ టాయిలెట్లను తనిఖీ చేసి, ప్రజలు తప్పనిసరిగా మరుగుదొడ్లు ఉపయోగించాలని, బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని సూచించారు. ప్రతి షాపు యజమాని చెత్తబుట్టలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, రోడ్లపై లేదా ట్రాన్స్?ఫార్మర్ల వద్ద చెత్త వేయరాదని హెచ్చరించారు. ఇళ్లలోని చెత్తను జీహెచ్?ఎంసీ స్వచ్ఛ ఆటో టిప్పర్?కు ఇవ్వాలని, నెలకు రూ.100 సేవా రుసుము చెల్లించి చెత్త రహిత మల్కాజ్?గిరి జోన్?గా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు. పదే పదే రోడ్లపై చెత్త వేసే దుకాణదారుల ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు.



అనంతరం సర్దార్ పటేల్ నగర్?లో బహిరంగ చెత్త కుప్పలను తనిఖీ చేసి, కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. స్వచ్ఛ ఆటో టిప్పర్ ప్రతిరోజూ వస్తుందా, ఎన్ని ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారు, చెత్త ఇవ్వని ఇళ్లు ఎన్ని ఉన్నాయో డ్రైవర్?ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోడ్లు, కాలనీల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు సూచించారు. హెచ్?ఎండబ్ల్యూఎస్ తవ్వకాలకు సంబంధించిన మట్టి వెంటనే తొలగించాలని, విద్యుత్ స్తంభాలు అడ్డంగా ఉంటే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, డీఈఈ మహేష్, ఏఈ మౌనిక (ఎస్?డబ్ల్యూఎం), శానిటరీ సూపర్వైజర్ చింత శ్రీనివాస్, నర్సింగ్?రావు, జవాన్ ఎల్లయ్య, రాములు, గిరి అలీ, చిట్టిబాబు (ఎస్?ఎఫ్?ఏ) తదితరులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

## వినాయక్ డివిజన్ లో రూ.3.6 కోట్ల పనులు ప్రారంభం



నేరేడ్?మెట్, జనవరి 19:(నేటి శుభోదయ): వినాయక్?నగర్ డివిజన్?లో జీహెచ్?ఎంసీ బడ్జెట్ ద్వారా మంజూరైన రూ.3.6 కోట్ల అభివృద్ధి పనులను కార్పొరేటర్ క్యనం రాజ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా వాజ్?పేయి నగర్ కమ్యూనిటీ హాల్?తో పాటు జేకే కాలనీలో ఆర్?సిసి పైప్?లైన్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్?లో మౌలిక వసతుల మెరుగుదలే లక్ష్యంగా దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ హాల్?తో సామాజిక కార్యక్రమాలకు సౌకర్యం కలుగుతుందని, డ్రైనేజ్, రోడ్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పనులు నాణ్యతతో, గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బలింగం, డా. నర్సింహగౌడ్, ఆనంద్ గౌలికర్, కాలనీ అధ్యక్షుడు వెంకటయ్యతో పాటు పార్టీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కుంటలో మార్కెట్ వ్యాపారులకు అనువైన స్థలాన్ని పరిశీలించిన టి.డి.పి. నాయకులు



యాడికి జనవరి 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన యాడికిలో ప్రతి సోమవారం కళ్యాణ మండపంలో నిర్వహించే సంతమార్కెట్ ను మాజీ శాసనసభ్యులు జె.సి.ప్రభాకర్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన కళ్యాణమండపంలో వ్యాపారులు మార్కెట్ నిర్వహించుకునేవారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కళ్యాణ మండపం వినియోగంలోకి తేవాలని శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి నాలుగు నెలల క్రితం మండల కేంద్రంలో పర్యటించి కళ్యాణ మండపంలో మార్కెట్ నిర్వహిస్తున్న



వ్యాపారులకు అనువైన ప్రదేశాన్ని చూపించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. సోమవారం టి.డి.పి.మండల కన్వీనర్దడియాలఆదినారాయణ, టి.డి.పి.జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు వేలూరి రంగయ్య, టి.డి.పి.సీనియర్ నాయకులు గోర్తి రుద్రమనాయుడు,పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి అరుణ్ కుమార్ తో కలిసి మండల కేంద్రానికి నడిబొడ్డున ఉన్నటువంటి కుంటలొ మార్కెట్ వ్యాపారులకు అనువైన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి.డి.పి. పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, మైనార్టీ అధ్యక్షుడు సుబహాన్,దాసరి రామచంద్ర, చిట్టిబాబు, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, షేక్షావలి, కోటవీధి షేక్షా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు

### – డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం

### పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు

### చింతకాని మండలం వందనం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం



ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. 2500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు



అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొదుమూరు - వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు. కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల



ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు. నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డి



లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు, గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 35 కోట్ల వ్యయంతో కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని, ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫవతీచ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎసచవతీచ ఎం. వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎసచవతీచ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 19 (నేటి శుభోదయ)యాదగిరిగుట్ట మండలంలోని పలువురి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.కొత్తగా పెళ్లయిన ప్రతి అర్హత కలిగిన మహిళకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని,ఈ పథకం వల్ల వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అన్నారు.


## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### – అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనవరి 26 నాడు కలెక్టర్ సందేశం తయారి నిమిత్తం ప్రతి శాఖ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలు క్లుప్తంగా అందించాలని అన్నారు. ఏన్కూరు మండలానికి



చెందిన మంగిలాల్ ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆరచవతీచ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్నల్ పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 26 వార్షికోత్సవం

### శ్రీ ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవం.



గజ్వేల్ నియోజకవర్గం 19 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట ఉమ్మడి మెదక్ జిల్లా : చేగుంట మండలంలోని కర్నాల్ పల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ 26 వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, దుర్గ రాములు గౌడ్ మాట్లాడుతూ గురువారం రోజున లందకు పోవుట, శుక్రవారం రోజున జోగు ఎత్తుటకు పోవుట, శనివారం రోజున కాటమయ్యను ఎదురుకోనుట, అదేరోజున అమ్మవారికి బోనాలు సమర్పించుట, ఆదివారం రోజునా శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని ల విహహమహోత్సవం, సోమవారం రోజున నాగవెల్లి కార్యక్రమంలో నిర్వహించామని తెలిపారు. అమ్మవారి సేవలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని, సకాలంలో వర్షాలు పడి, పాడి, పంటలు చల్లగా ఉండాలని ఆ జగన్మాత ఎల్లమ్మ తల్లిని ప్రార్థించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఒగ్గు పూజారులు, ఆలయ కమిటీ చైర్మన్, కర్నాల్ పల్లి సర్పంచ్ దుర్గ రాములు గౌడ్, వైస్ చైర్మన్ బుచ్చన్న గారి ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, కర్నాల్ పల్లి గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కొండల లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన వర్సిటీ

## ప్రతిష్టను దెబ్బతీస్తే సహించేది లేదు

### నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షులు

### పోతురాజు యాదయ్య,కార్యదర్శి చెంచు రామయ్య.



రాజేంద్రనగర్,జనవరి19(నేటి శుభోదయ):శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకాల కోసం ఇచ్చిన ఉద్యోగం నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొందరు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వర్సిటీ నాన్ టీచింగ్ అధ్యక్షులు పోతురాజు యాదయ్య,కార్యదర్శి చెంచు రామయ్యలు తీవ్రంగా ఖండించారు.కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టను భంగం కలిగించేందుకు ప్రయత్నించడం తీవ్రంగా ఖండనీయం అని వారు తీవ్రంగా మండిపడ్డారు.గత 12 సంవత్సరాలుగా ఒక్క నియామకం కూడా జరగని పరిస్థితుల్లో,డాక్టర్ దండ రాజిరెడ్డి ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వంతో మాట్లాడి 79 అసిస్టెంట్ ప్రొఫెసర్ 17 ప్రొఫెసర్ 44 అసోసియేట్ ప్రొఫెసర్ల నియామ కోసం అనుమతి తీసుకుని నోటిఫికేషన్ విడుదల చేశారని అన్నారు.అధ్యాపక పోస్టులను తీసుకువచ్చి విశ్వవిద్యాలయ అభివృద్ధికి బలమైన పునాది వేశారని స్పష్టం చేశారు.అలాంటిది నోటిఫికేషన్ జీర్ణించు కోలేక,స్వార్థ ప్రయోజనాలతో కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తూ యూనివర్సిటీ గౌరవాన్ని దెబ్బతీయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మకూడదని,పేర్కొన్నారు.పీజీ, పీహెచ్?డీ విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో నోటిఫికేషన్ విడుదల చేయడాన్నే వక్రీకరించి అసత్య ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా వారు తీవ్రంగా



మండిపడుతున్నారు.పరిశోధన,ఆవిష్కరణలను ప్రోత్సహించాల్సిన సమయంలో యువ శాస్త్రవేత్తల భవిష్యత్తుతో చెలగాటం ఆడేలా కావాలనే తప్పుడు ప్రచారాలు చేయడం మన్నించరాని నేరమని స్పష్టం చేశారు.విద్యార్థుల అకాడమిక్ అభివృద్ధిని అడ్డుకునే ఈ రకమైన నీచ కుట్రలను తక్షణమే నిలిపివేయాలని కోరారు.లేనిపక్షంలో సంబంధితులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని నాన్?టీచింగ్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరించారు.బోర్డు సభ్యులు వైస్ ప్రెసిడెంట్ కే.రాజేశ్వరి,వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ.అపర్ణ,కోశాధికారి ఎస్.రాజు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో నేడు సెమినార్

### హాజరుకానున్న వామపక్ష నేతలు రాజా, ఎంఏ బేబీ, భట్టాచార్య, దేవరాజన్







ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఖమ్మం ఎసచవతీచర్ గార్డెన్స్లో జాతీయ స్థాయి సెమినార్ ఏర్పాటు చేసినట్లు సిపిఐ శతాబ్ది ఉత్సవాల



ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. -నేటి భారతదేశం వామపక్షాలు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై ఈ సెమినార్ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సెమినార్ లో సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీ, సిపిఐ (ఎంఎల్) లేబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆరచవతీచస్పి జాతీయ కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి డి. దేవరాజన్ తో పాటు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి



మల్లు భట్టివిక్రమార్క పాల్గొంటారని హేమంతరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సెమినార్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు బిజెపి తీరుతో పాటు వామపక్షాలు పురోగమనానికి



తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై వక్తలు ప్రసంగించనున్నారన్నారు. ఈ సెమినార్లో సిపిఐ జాతీయ -నాయకత్వంతో పాటు పల్లా వెంకటరెడ్డి, రామకృష్ణ, జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఏపి కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొంటారన్నారు.

## ఎటపాకలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు ఐద్వా ఆధ్వర్యంలో విజేతలకు బహుమతుల ప్రధానం



కూనవరం :- జనవరి 19: (నేటి శుభోదయం) ఎటపాక (రంపచోడవరం జిల్లా): మహిళల మధ్య ఐక్యతను, స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడమే లక్ష్యంగా



ఐద్వా( బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఐ. పద్మ పేర్కొన్నారు. సోమవారం ఎటపాక మండలం గుండాల కాలనీలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు మరియు ఆటల పోటీలు ఉత్సాహంగా జరిగాయి.

### చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడాలి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ. పద్మ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి వ్యసనాల వల్ల యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఐద్వా నిరంతరం పోరాడుతుందని, మహిళలందరూ ఐద్వా పిలుపుని అందుకుని పోరాటాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

### ఐద్వా అఖిల భారత మహాసభల పిలుపు

ఈ నెల 25 నుండి 29 వరకు హైదరాబాద్ లో జరగనున్న ఐద్వా 14వ అఖిల భారత



మహాసభలను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా 25వ తేదీన నిర్వహించే మహిళల భారీ బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

### విజేతల వివరాలు

పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రముఖ లాయర్ అవులూరి సత్యనారాయణ, ఐ.వి., గంజి లక్ష్మయ్య, రూప, ఐ. పద్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

**ప్రథమ బహుమతి: ప్రభావతి**
**ద్వితీయ బహుమతి: కె. భావన**
**తృతీయ బహుమతి: కె. సంజన**

ఈ కార్యక్రమంలో పీఎన్?ఎం జిల్లా కార్యదర్శి ఐ.వి., ఐద్వా నాయకులు తోట వెంకటరమణ, నడిపింటి చిట్టెమ్మ, యేసుపాక రమణ, కొత్తపల్లి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నునావత్ కాంతమ్మ మరణం మాస్ లైన్ పార్టీకి తీరనిలోటు....

కమ్మకోమటి నాగేశ్వరరావు



తిరుమలాయపాలెం జనవరి 19 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం బిసరాజు పల్లి గ్రామంలో మాస్ లైన్ ముఖ్య నేతలు నునావత్ కాంతమ్మకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా, మానభంగాల వ్యతిరేకంగా, గృహహింసలకు, రైతాంగ, కార్మిక వ్యతిరేక, మండలానికి సాగునీరు తాగునీరు వచ్చేంతవరకు ఎన్నో ప్రజా ఉద్యమాలలో తన వంతు పాత్ర ప్రజా పోరాటాలు నిర్వహించిన నునావత్ కాంతమ్మ ఈరోజు తిరుమలాయపాలెం మండలం బిసరాజు పల్లి గ్రామంలో మరణించిన విషయం తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు కమ్మకోమట్టి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, యడ్లపల్లి నవీన్, మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, బానోత్ శంకర్, తావూరియా, తిమ్మిడి రఘుబాబు, కాంతమ్మ భౌతిగాయంపై మాస్ లైన్ ఎర్ర జెండా కప్పి, పూల దండలు వేసి జోహార్లు అర్పించిన రూ వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేసి న కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి పిండిప్రోలు గ్రామ అభివృద్ధిలో అమరుడు రాయల నాగేశ్వరరావు, కల్లూరు వాసయ్య,రాయల బాబు, నాయకత్వంలో ముందుండి అభివృద్ధి పదంలో నడిపించిన గొప్ప మహిళ నాయకురాలని నాగేశ్వర అన్నారు. కాంతమ్మ మరణం విప్లవ ఉద్యమానికి తీరనిలోటని ఉక్కు క్రమశిక్షణ కలిగిన మహిళ నాయకురాలని కోల్పోవడం బాధాకరమని కాంతమ్మ కుటుంబానికి పార్టీ వేళ వేల అండదండలు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నునావత్ వీరన్న, మూడు హాము, మూడు వెంకన్న, సుక్య, బోడ రమ్య, బోడ సేమియా , తాళ్లపల్లి నరసయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మద్యంపై మారని ప్రభుత్వ తీరు

సిపిఐ నాయకులు, డాక్టర్ కంకణాల నారాయణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: మద్యం అమ్మకాలను ఆదాయ వనరులుగా చూస్తూ ప్రజలను దోచుకుంటున్నారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ కంకణాల నారాయణ తెలిపారు. సోమవారం ఖమ్మంలో వైన్ షాపులను ఆయన సందర్శించారు. ప్రభుత్వాలు మారిన లిక్కర్ పాలసీలో మాత్రం మార్పులు రావడం లేదన్నారు. గత ప్రభుత్వాల కంటే లిక్కర్ ద్వారా ప్రస్తుత ప్రభుత్వాలు మరింత ఆదాయాన్ని సంపాదించాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన బెల్ట్ పులను -ఎత్తివేస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు ఆ హామీని మరిచిపోయారని నారాయణ తెలిపారు. లక్ష రూపాయల డిపాజిట్ సొమ్మును ఈ ప్రభుత్వం పెంచిందని బెల్ట్ షాపులను కూడా ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. బార్ షాపుల వద్ద మద్యం వ్యాపారాలను పెంచుకునేందుకు ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారని మద్యం దుకాణాల పక్కనే బార్లను తలపించే రీతిలో సిట్టింగ్లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు. కుటుంబాలు ఛిద్రమవుతున్న పాలకులకు పట్టడం లేదని ఆయన తెలిపారు. మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకునే పద్ధతిని ప్రభుత్వాలు విడనాడాలని నారాయణ డిమాండ్ చేశారు. మద్యాన్ని కూడా అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారన్నారు. మద్యం దుకాణాల్లో విక్రయించాల్సిన మద్యాన్ని బెల్ట్ షాపుల్లో ఉంచి ఎంఆర్పి కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారని ఒక్కో బాటిల్పై రూ. 25ల నుంచి రూ. 50ల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నారాయణ వెంట సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, రావి శివరామకృష్ణ, సిపిఐ నాయకులు మడుపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## రూ 1380 కోట్లతో 81 సోలార్ గ్రామాల ఏర్పాటుకు చర్యలు


డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
సోలార్ రూఫ్ టాప్ ద్వారా గ్రామస్తులకు ఆదాయం
పంట పొలాల్లో మిగిలిన గడ్డి కాల్చొద్దు
బోనకల్ మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ప్రారంభించి, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం



ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వం 1380 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా 81 సోలార్ గ్రామాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం బోనకల్



మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి, రెడ్కో సీఎండి ఏ. శరత్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి ప్రారంభించి గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిపై ప్రభుత్వం పూర్తి ఖర్చు భరిస్తూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి ఉత్పన్నమైన విద్యుత్తును సొంత అవసరాలకు వినియోగించుకుంటూ, మిగిలింది గ్రిడ్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద 1380 కోట్ల ఖర్చుతో 81 సోలార్ గ్రామాలను తీసుకోవడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలు ఉండగా, అందులో బోనకల్ మండలంలో ఉన్న అన్ని 22 గ్రామాలను 306 కోట్లతో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేశామని అన్నారు. 24 కోట్ల రూపాయలతో రావినూతల గ్రామంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సోలార్ రూఫ్ టాప్ సంవత్సరానికి 14 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, అవసరమైన విద్యుత్ మనం వినియోగించు కొని, మిగిలినది గ్రిడ్ కు





అమ్ముకుంటే ప్రభుత్వం యూనిట్ కు 2 రూపాయల 57 పైసల చొప్పున చెల్లించడం జరుగుతుందని అన్నారు. గతంలో ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించేవారని, నేడు అదే విద్యుత్ శాఖ ప్రజలకు నగదు చెల్లించేలా పథకాన్ని రూపొందించామని అన్నారు. ఈ పథకాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని, అవసరం మేరకు మాత్రమే కరెంట్ వాడుకుంటూ మిగిలిన విద్యుత్తు అమ్మడం ద్వారా ఆదాయం పొందాలని డిప్యూటీ సీఎం సూచించారు. బోనకల్ మండలంలో ప్రతి రైతుకు వ్యవసాయ పంప్ సెట్ లు కూడా సోలార్ ద్వారా నడిచేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంట ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా కూడా రైతులు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టామని అన్నారు. సోలార్ పంప్ సెట్ ను షెడ్ లా కూడా ఉపయోగ పడుతుందని అన్నారు. పంట పొలాల్లో మిగిలిపోయిన గడ్డిని కాల్చి వేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని, రైతులు ఎవరు దయచేసి పొలాలకు నిప్పు పెట్టవద్దని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పర్యావరణ కాలుష్యం వల్ల మన జీవనానికి ప్రమాదం ఏర్పడుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఎసచవతీతీచ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలతో మమేకమై ప్రజాసేవ చేస్తాం....

అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది
రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



మంచిర్యాల జనవరి 19, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో : రాష్ట్రంలో ప్రజలతో మమేకమై ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం



వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో చేపట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సేవ చేస్తున్నామని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో 47 కోట్ల 11 లక్షల రూపాయలతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్య శిక్షణను అందించి యువతకు ఉపాధి కల్పించడం కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 40 కోట్ల రూపాయలతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందని, సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా అందని రేషన్ కార్డులను అర్హులకు అందించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ సోమనపల్లి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టి కొనసాగుతున్నాయని తెలిపారు. విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు విదేశీ విద్యా పథకం ద్వారా 20 లక్షల రూపాయలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం 100 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఈ ప్రాంతంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటుచేసి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచడంతో పాటు అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం జరుగుతుందని తెలిపారు. జైపూర్ పవర్ ప్లాంట్ ను విస్తరిస్తూ మరొక ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, తద్వారా ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 9 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ఆర్థిక చేయూత అందించి ప్రోత్సహించడం జరుగుతుందని, క్యాంటీన్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాములు తయారు చేయడం, ఇతర వ్యాపారాలను నిర్వహించే విధంగా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లో మహిళా సంఘాలకు పెట్రోల్ బంకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇసుక మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకు వినియోగదారులకు ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అమృత్ పథకం క్రింద చెన్నూర్ మున్సిపాలిటీ కి 30 కోట్ల రూపాయలు మంజూరు చేసి నీటి ట్యాంకులు, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టి ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని నిరంతరం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ఎంతో మంది తెలంగాణ ప్రజల ప్రాణబ్ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా దాదాపు 20 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, రైతు భరోసా, రైతు భీమా పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజల సంక్షేమం దిశగా కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చెన్నూరు పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా సమీప ప్రాంతాలలోని నిరుద్యోగ యువతకు అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసుకునే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదాయం చేకూరేలా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.. మహిళల సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుల జారీ వంటి అనేక కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో



సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం చెన్నూర్ పరిధిలోని 214 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 76 లక్షల 65 వేల 430 రూపాయల చెక్కును అందజేశారు. చెన్నూర్ పట్టణంలోని 16వ వార్డు కొత్తగూడెం కాలనీలో 50 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. నిధులతో ముదిరాజ్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. 8వ వార్డులో 1 కోటి 40 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో బైపాస్ సి సి రోడ్డు నిర్మాణం, 9వ వార్డులో 18 లక్షల 50 వేల రూపాయలతో సి సి రోడ్డు పనులు, 15వ వార్డులో 20 లక్షల రూపాయల ఎస్ బి ఎం నిధులతో నూతన ఆస్పిరేషన్ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పరిపాలన సాగించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల జనవరి 19, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు పరిపాలన సాగించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లా లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తూ పంచాయత వ్యవస్థను మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత సర్పంచ్ లదే అని, ప్రభుత్వ పథకాలు, ఆర్థిక వ్యవస్థ, పాలన విధానాలు, నిబంధనలు, నిర్వహణ అంశాలలో పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండడం అవసరమని తెలిపారు. శిక్షణలో గ్రామ పంచాయతీ విధులు, అధికారాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారీ విధానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు -- అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ తయారీ, ఖాతాల నిర్వహణ, గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు, డిజిటల్ సర్వీసులు, ప్రజాసేవలో పారదర్శకత, బాధ్య, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమానత్వం, స్వచ్ఛ భారత్, హరిత హారం, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రజలతో సంబంధాలు -- వినతులు, ఫిర్యాదుల పరిష్కారం, గ్రామస్థాయిలో నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిపాలన సమర్ధవంతంగా అమలు చేసేందుకు అవసరమైన నైపుణ్యం, జ్ఞానం అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనలో నూతన దృక్పథంతో ముందుకు సాగేందుకు శిక్షణ తోడ్పడుతుందని, సంబంధిత మండలాలకు చెందిన సర్పంచ్ లు నిర్ణీత తేదీ, సమయం, స్థలం లో తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైనదని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, చెన్నూర్, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపురావు, అనిల్, శ్రీనివాస్, పి. వెంకటేష్, మహేష్, పంచాయితీ కార్యదర్శులు, డి. పి. ఎం. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యే భవిష్యత్తు పిల్లలే దేశ సంపద:సర్పంచ్ కొండల్ యాదవ్



రాజేంద్ర నగర్, జనవరి19(నేటి శుభోదయ):యెల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ తమ గ్రామ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయురాలు వెంకటమ్మ,విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

## ఉపాధి హామీ పథక పరిరక్షణకు ఉద్యమాలు

### ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా



ఖమ్మం, నేటి శుభోదయ ::: వామపక్షాల పోరాట ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని కార్పొరేట్కు సానుకూలంగా వ్యవహరిస్తూ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డి. రాజా తెలిపారు. ఉపాధి హామీ పథక పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం సోమవారం ఖమ్మంలోని సప్తపది ఫంక్షన్ హాల్లో ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డి. రాజా మాట్లాడుతూ అనేక ఏళ్ల పాటు వామపక్ష పార్టీలు పోరాడి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సాధించాయని ఇప్పుడు బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలు 40 శాతం వ్యయం భరించాలంటూ పథకానికి తూట్లు పొడుస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ పేదల కోసం తీసుకు వచ్చిన ఈ పథకాన్ని కార్పొరేట్ సంస్థల కోసం రద్దు చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్, తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాం, కేరళ రాష్ట్రాల్లో వివిధ రాజకీయ పక్షాల పరిస్థితిని ఆయన వివరించారు. మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు కలిసి వచ్చే పార్టీలతో కలిసి పనిచేయాలని రాజా కోరారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ నాలుగు లేబర్ కోడ్ను తీసుకు వచ్చిందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న 10 జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా జాతీయ కౌన్సిల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. ఢిల్లీ లో వాయుకాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిందని దీనిని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. నిపుణులతో చర్చించి దీనిపై కమ్యూనిస్టు పార్టీ ఒక కార్యాచరణ ప్రకటిస్తుందన్నారు. శతాబ్ది ఉత్సవాలను అత్యంత ఘనంగా -నిర్వహించిన ఖమ్మంజిల్లా సమితితో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సిపిఐ శాఖలను జాతీయ కార్యవర్గం అభినందించింది. జాతీయ కార్యవర్గంలో ఎన్నికలు జరగనున్న పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల ప్రతినిధులు చర్చించారు. కార్యవర్గంలో చర్చించిన నిర్ణయాలను మంగళ, బుధవారాల్లో జరిగే జాతీయ కౌన్సిల్లో చర్చించి కార్యాచరణ ప్రకటించనున్నారు. ఈ సమావేశంలో జాతీయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలి

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.



రాజేంద్ర నగర్,జనవరి19(నేటి శుభోదయ):శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామ పంచాయతీ సమీపంలో గల స్వర్ణభారతి ట్రస్ట్ లో నిర్వహించిన శంకర్ పల్లి,చేవెళ్ల,షాబాద్,మొయినాబాద్ మండలాల నూతన సర్పంచులకు శిక్షణా కార్యక్రమంలో



పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.గ్రామాల అభివృద్ధికి సర్పంచ్?లు ప్రభుత్వం అందించే నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై చుక్కాపూర్ గ్రామస్తులకు అవగాహన

### తలకొండపల్లి ఎస్సై శేఖర్



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన తలకొండపల్లి ఎస్సై శేఖర్ మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ నేరాల సంఖ్య అధికమవుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి,తగు జాగ్రత్తలు పాటించాలని తలకొండపల్లి ఎస్సై కె.శేఖర్ అన్నారు.సోమవారం చుక్కాపూర్ గ్రామపంచాయతీ దగ్గర ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.. మొబైల్? ద్వారానే 80 శాతం సైబర్? నేరాలు జరుగుతున్నాయన్నారు.పెరుగుతున్న సాంకేతికను ఆసరాగా చేసుకుని సైబర్? నేరాలకు కొందరు నేరస్తులు అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు.ప్రజలందరూ అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,సర్పంచ్ వీరేష్ లింగం,వార్డ్ మెంబర్లు,సి ఎఫ్ ఎల్ సెంటర్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ జగదీశ్,మహేష్,మహేష్ మరియు పోలీస్ సిబ్బంది,శ్రీనివాస్,కురుమయ్య, సంజీవరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత

### పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు



మంథని/మల్హర్, జనవరి-19 నేటి శుభోదయ: మంథని నియోజక వర్గంలోని మల్హర్ రావు మండలం గాదంపల్లి గ్రామానికి చెందిన పుప్పాల రమేష్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రి లో పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తెలుపగా వెంటనే సిఎంఆర్ఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి 2,50,000 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అందచేయడం జరిగింది. చికిత్స కోసం 2,50,000 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# తగ్గిన మిర్చి ఉత్పత్తి

## అప్రమత్తమవుతున్న స్టాకిస్టులు

హైదరాబాద్, అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఈ ఏడాది తగ్గిన మిర్చి సేద్యం, కొన్ని ప్రాంతాలలో పంటకు నష్టం వాటిల్లినందున ఉత్పత్తి కోసుకుపోయింది. కొత్త సీజన్ ప్రారంభమైనప్పటికీ గత సోమ, మంగళవారాలలో కలిసి గుంటూరు మార్కెట్లో కర్నూలు, ఎమ్మిగనూరు, ప్రకాశం, మహబూబ్ నగర్, గద్వాల, ఖమ్మం , భద్రాద్రి-కొత్తగూడెం ప్రాంతాల నుండి 55 వేల బస్తాల మిర్చి రాబడిపై కారం పొడి తయారీ యూనిట్ల నుండి డిమాండ్ నెలకొన్నందున రాబడి అయిన మొత్తం సరుకు అమ్మకమైంది. ఈ ఏడాది పర్యంతం మిర్చి ధరలు దూసుకుపోయే అవకాశం కనిపిస్తున్నదని వాణిజ్య వర్గాలు భావిస్తున్నాయి. ఎందుకనగా దక్షిణాది రాష్ట్రాలలో సేద్యం తగ్గడమే కాకుండా ఈసారి కురిసిన అతిభారీ వర్షాలతో కొన్ని ప్రాంతాలలో మిర్చి పంటకు నష్టం వాటిల్లి దిగుబడులు కోసుకుపోయి ఉత్పత్తి కుంటుపడింది. శీతల గిడ్డంగులలో కూడా సరుకు నిల్వలు అడుగంటి నందున సరుకు రాబడులు జోరు తగ్గింది. తద్వారా పొరుగు రాష్ట్రాల వ్యాపారులు ఇక్కడి నుండి సరుకు కొనుగోలు చేసేందుకు ఆసక్తి



చూపుతున్నారు. కర్ణాటకలోని రాయిచూర్, బళ్లారి, ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు, తెలంగాణలోని మహబూబ్నగర్ ప్రాంతాలలో ఫిబ్రవరి చివరి వారం నుండి కొత్త సరుకు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. తగ్గిన ఉత్పత్తి, దూసుకుపోతున్న ధరల వలన రైతులు తమ సరుకు తక్షణమే విక్రయించే అవకాశం ఉంది. గుంటూరు, పల్నాడు, భద్రాచలం, క్రిష్ణా, ఖమ్మం ప్రాంతాల దిగ్గజ రైతులు భవిష్యత్తులో ధరలు పెరిగే అంచనాతో తమ సరుకు శీతల గిడ్డంగులకు తరలించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్, పంజాబ్ తదితర రాష్ట్రాలలో యాసంగిలో సాగు చేసే రైతులు ప్రయోజనం పొందనున్నారు. ఈ రాష్ట్రాలలో సాగునీరు సమృద్ధిగా అందుబాటులో ఉంది - పంటకు వాతావరణం అత్యంత సానుకూలిస్తోంది. గుంటూరు, ఖమ్మం, వరంగల్ మార్కెట్లు సంక్రాంతి పండుగ సందర్భంగా గత బుధ నుండి ఆదివారం వరకు మూసి ఉన్నాయి. గుంటూరులో సోమవారం (జనవరి 19న) 60 వేల బస్తాల కొత్త మిర్చి రాబడి అయ్యే అవకాశం ఉండగా మరింత పెరగవచ్చని కొందరు వ్యాపారులు భావిస్తున్నారు.

గుంటూరు మార్కెట్లో కొత్త మిర్చి తేజ రూ. 13,000-14,800,
డీలక్స్ రూ. 14,900-15,000,
సుపీరియర్ రకం రూ. 15,100-15,300,
డిడి రూ. 17,500-20,000,
సుపీరియర్ రూ. 20,500-21,000,
341 రూ. 17,500-20,000,
సుపీరియర్ రూ.20,500-21,000,
పాలా రూ. 15,000-17,000,
2043 18,000-22,000,



డీలక్స్ 23,000-24,000,
నెంబర్-5 రూ. 15,000-18,000,
సుపీరియర్ రూ. 18,500-19,000,
బంగారం రూ. 14,000-17,000,
డీలక్స్ రూ.17,500-18,000,
బుల్లెట్ రూ. 14,000--17,000,
డీలక్స్ రూ. 17,500-18,000,
ఆర్మూరు రకం రూ. 13,000-14,500,
డీలక్స్ రూ. 14,600-34,800,
రోమీ రూ. 13,000--14,500,
డీలక్స్ రూ. 14,600-14,800,
షార్క్ - స్పార్క్ రూ. 13,000--14,000,
డీలక్స్ రూ. 14,100--14,500,
సింజెంట బడిగ-5531 రూ. 14,000-17,500,
సుపీరియర్ క్వాలిటీ రూ. 18,000,
పసుపు పచ్చ సరుకు రూ. 35,000--44,000,
తాలు కాయలు తేజ రూ. 800-10,000,
డీలక్స్ రూ. 10,500-11,500,
సాధారణ రకం తాలు 500-10,000,
సీడ్ రకం రూ. 10,500-13,000 ధరతో వ్యాపారమైంది.

గుంటూరు మార్కెట్లో 1 లక్ష 15 వేల బస్తాల ఏసి సరుకు రాబడి కాగా, 60 వేల బస్తాల సరుకు అమ్మకం అయింది. ఇందులో 355 బడిగ, డిడి, 334, సూపర్-10 రకాలకు 23 బడిగ రూ. 2000, ఆర్మూర్, క్లాసిక్, తేజ తాలు కాయలు రూ.500 ప్రతి క్వింటాలుకు వృద్ధిచెందగా మిగతా అన్ని రకాలు ధరలు నిలకడగా ఉన్నందున నాణ్యతానుసారం వ్యాపారమైంది. గుంటూరులో బిఎఫ్, సిఎఫ్, మీడియం, మీడియం బెస్ట్ రకాలకు మంచి సేల్స్ ఉన్నాయి.

శీతల గిడ్డంగుల సరుకు తేజ రూ. 13,000- 15,000,
డీలక్స్ రూ. 15,100-15,200,
సుపీరియర్ రూ. 15,300-15,500,
బడిగ-355 రూ. 15,000-18,000,
డీలక్స్ రూ. 18,500,
సింజెంట బడిగ-5531 రూ. 14,000-16,500,
డీలక్స్ రూ. 17,000,
డిడి రూ. 15,000-19,000,
బడిగ-2043 18,000- 22,500,

డీలక్స్ 23,000,
341 15,000--18,000,
డీలక్స్ రూ. 18,500,
బిసిఎం 341 రూ. 14,000-17,500,
నెంబర్-5 రూ. 15,000-18,000,
డీలక్స్ రూ. 18,500,
కుబేరా, 273 రూ. 14,000-16,500,
సూపర్-10, 334 రూ. 15,000-18,500,
సుపీరియర్ రూ. 19,000-19,500,
ఆర్మూరు రకం రూ. 13,500-14,500,
డీలక్స్ రూ. 14,500-14,800,
రోమి రూ. 13,500-14,800,
డీలక్స్ రూ.14,900--15,000,
షార్క్-స్పార్క్ రూ. 13,000--14,200,



క్లాసిక్ రూ. 13,500-15,000,
సుపీరియర్ రూ. 15,500,
బంగారం రూ. 14,000--18,500,
డీలక్స్ రూ. 17,000,
బుల్లెట్ రూ. 14,000-16,000,
డీలక్స్ రూ. 16,500,
తాలు కాయలు తేజ రూ. 8000-9500,
ఇతర రకాలు రూ. 5500-7500,
డీలక్స్ రూ. 8000-8500 ధరతో వ్యాపారమైంది.

తెలంగాణలోని ఖమ్మం మార్కెట్లో సోమ, మంగళవారాలలో కలిసి 22 వేల బస్తాల కొత్త మిర్చి రాబడి కాగా రూ. 15,800-15,850,
మీడియం రూ. 14,500-15,500,
తాలు కాయలు తేజ రూ. 9000 మరియు
10 వేల బస్తాల ఎసి సరుకు అమ్మకంపై రూ. 15,200-15,700
మరియు వరంగల్లో సోమ, మంగళవారాలలో కలిసి 5 వేల బస్తాల కొత్త మిర్చి రాబడి కాగా, నాణ్యమైన తేజ రూ. 15,600-15,900,
మీడియం రూ. 14,000,

341 రూ. 20,000-20,500,
మీడియం రూ. 17,000,
వండర్ హాట్ రూ. 21,000,
మీడియం రూ. 16,000 మరియు
7 వేల బస్తా ఎసి సరుకు అమ్మకంపై తేజ నాణ్యమైన సరుకు రూ. 15,500-15,700,
మీడియం రూ.13,500,
341 రూ. 19,000-- 20,000,
మీడియం రూ. 18,000,
వండర్ హాట్ నాణ్యమైన సరుకు రూ. 19,000-20,000,
మీడియం రూ. 17,000,
దీపిక నాణ్యమైన సరుకు రూ. 17,000-17,500,
మీడియం రూ. 15,000,
చపాటా నాణ్యమైన సరుకు రూ. 33,000,
మీడియం రూ. 15,000 ప్రతి క్వింటాలు ధరతో వ్యాపారమైంది.

హైదరాబాద్ మార్కెట్లో సోమ, మంగళవారాలలో కలిసి 4 వేల బస్తాల కొత్త సరుకు రాబడిపై తేజ రూ. 13,000--15,600,
సూపర్-10 రూ. 18,000-17,000,
ఆర్మూర్ రకం రూ. 12,000-15,000,
273 14,000-16,000,
జ 5 16,000-16,700,
341 నాణ్యమైన సరుకు రూ. 15,000--22,000,
డిడి రూ. 14,000-18,000,
2043 రూ. 18,500-25,000,
తాలు కాయలు తేజ రూ. 8000-10,000,
ఇతర
రూ.7000--9000 దరతో వ్యాపారమైంది.

మహారాష్ట్రలోని నందుర్బార్లో ప్రతి రోజు 1800 క్వింటాళ్ల కొత్త మిర్చి రాబడిపై నిమ్ము సరుకు రూ. 3500-4050 మరియు

కర్ణాటకలోని బ్యాడిగిలో సోమ, గురువారాలలో కలిసి 45 వేల బస్తాలు, హుబ్లీలో శనివారం 3 వేల బస్తాల కొత్త మిర్చి రాబడిపై బ్యాడిగిలో డబ్బి కొత్త సరుకు రూ. 45,000--52,000,
కెడిఎల్ డీలక్స్ రూ. 35,000-39,000,
2043 రూ. 20,000-- 26,000,
5531 రకం రూ. 14,500-17,800,
డిడి రూ. 19,000-21,800,
కెడిఎల్ మీడియం రూ. 17,000-22,000,
మీడియం బెస్ట్ రూ. 24,000-29,000,
తాలు కాయలు రూ.6500-7500,
5531 రూ. 8000-10,500,
5531 లాల్-కట్ రూ. 10,500-12,500 మరియు
13 వేల బస్తాల ఎసి సరుకు రాబడి కాగా 8 వేల సరుకు అమ్మకంపై డబ్బీ రూ. 32,000-39,000,
2043 నాణ్యమైన సరుకు రూ.23,000-28,500,
కెడిఎల్ మీడియం బెస్ట్ రూ. 24,000-29,000 ధరతో వ్యాపారమైంది.

## గ్రామపాలనలో సర్పంచ్ లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రభుత్వ పథకాలు ప్రజల గడప గడపకు చేరే విధంగా కృషి చేయాలి

### సర్పంచ్ లు బాధ్యతతో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి బాటలో నిలుస్తాయి

### ఖమ్మం టిటిడిసి సమావేశ మందిరంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు నిర్వహించిన శిక్షణ తరగతులలో పాల్గొని అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరంలోని టిటిడిసీ సమావేశ మందిరం నందు జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు సోమవారం నుండి ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని గ్రామ పాలనలో సర్పంచ్ ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అందించవలసిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొంది సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత పోటాపోటీగా జరిగేవని, అలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని గెలవడం గొప్ప బాధ్యతను తెచ్చిపెడుతుందని గుర్తుచేశారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పరిపాలన అందించాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని, గ్రామ ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు



తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాలనీతో పాటు ప్రధాన కేంద్రాల్లో సరిపడా వీధి లైట్లు ఏర్పాటు చేసి నిర్వహణ చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు నర్సరీలు అభివృద్ధి చేయాలని, ఉన్న చెట్లకు నీరు పోయడం, కొత్త మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీకి మరింత ఆదాయం పెరిగేలా సరైన సమయంలో పన్నుల వసూలు చేపట్టాలని, తద్వారా పంచాయతీ నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరిచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాలని, పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా వేతనాలు సమయానికి చెల్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులుగా కాక ప్రజల సేవకులుగా పనిచేస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పంచాయతీ



సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, శిక్షణా తరగతుల పర్యవేక్షకురాలు విద్యాలత, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ అంబేడ్కరిట్ల గ్లోబల్ నెట్?వర్క్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 19 ( నేటి శుభోదయ)బాబాసాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ గారికి 250వ వారపు పుష్పాంజలి కార్యక్రమంను 2026 జనవరి 25న ఘట్?కేసర్?లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ 250వ వారపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ టీమ్, మల్కాజ్?గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ ఆహ్వానించగా, ఆయన ఆహ్వానాన్ని సంతోషంతో స్వీకరించి, కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మేకల దాస్ మరియు డాక్టర్ మీసాల మల్లేష్ గార్లు, శ్రీ ఈటల రాజేందర్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి మాజీ ఎంపీపీ, మేకల దాస్, డాక్టర్ మీసాల మల్లేష్, కాలేరు రామోజీ, మీసాల అరుణ్ కుమార్, బండారి రాందాస్, బిక్షపతి, బాలనగరం గణేష్ గౌడ్, బాలనగరం సురేష్ గౌడ్, సి. ఆనంద్, ఈ. విష్ణు తదితరులు పాల్గొననున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయ సందేశాలను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పే ఈ కార్యక్రమానికి అంబేద్కర్ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# డిఎస్పీ వై రమేష్ కు నగదు అందజేత



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) డైరెక్టర్ జనరల్ చారు సిన్హా 2025--2026 సంవత్సరానికి గాను రాష్ట్రంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఖమ్మం రేంజ్?ను అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం రేంజ్?కు చెందిన డిఎస్పీ వై. రమేష్ కి నగదు బహుమతి అందజేశారు. వై. రమేష్ డిఎస్పీ సమర్ధ నాయకత్వం, అవినీతి నిర్మూలనకు చేసిన కృషి, సమన్వయంతో కూడిన దర్యాప్తు విధానాలు, ప్రజల్లో అవగాహన కల్పించిన విధానం వల్ల ఖమ్మం రేంజ్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిందని డీజీ ప్రశంసించారు. ఈ విజయానికి ఖమ్మం రేంజ్?లోని ఏసీబీ అధికారులు, సిబ్బంది అందరి అంకితభావం, కష్టపడి పనిచేసిన తీరే కారణమని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ వై. రమేష్ ని, ఖమ్మం రేంజ్ సిబ్బందిని డైరెక్టర్ జనరల్ ప్రత్యేకంగా అభినందించారు.

## మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు
# వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ



నేటి శుభోదయ వికారాబాద్ 19 జనవరి : వికారాబాద్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం వికారాబాద్?లోని స్థానిక సత్యభారతి ఫంక్షన్ హాల్?లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సుధీర్ సార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ, మహిళలు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రజా పాలనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ముందుకు సాగుతున్నారని, ఆ దిశగా ప్రభుత్వ పథకాలు అమలవుతున్నాయని ఆయన తెలిపారు. అదే విధంగా తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, అలాగే పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## చింతూరు సిఐ గోపాలకృష్ణ




చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): రోజు రోజుకు పెరిగి పోతున్న సైబర్ నేరాలపై ప్రజలు యువత అప్రమత్తంగా ఉండాలని, సెల్ ఫోన్ లో అపరిచిత వ్యక్తుల కు సమాచారం ఇవ్వద్దని, ఫోన్ లో వచ్చినటువంటి వెబ్ లింక్ లను క్లిక్ చేయవద్దని.ఆన్ లైన్ గేమ్ లకు బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని.మోసగాళ్ల బారిన పడకుండా ఆధార్ బ్యాంక్ ఎకౌంట్ వివరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని వివరించారు.తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభ ఆశ జూపే వారి వివరాలను పోలిసులకు తెలిజేయాలన్నారు జాగ్రత్త వహించాలని చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ నేతృత్వంలో చింతూరు ఎసచవతీతీచ రమేష్ ఆధ్వర్యంలోపోలీస్ శాఖ కార్యక్రమాన్ని ఏడుగురాళ్లపల్లి గ్రామంలో నిర్వహించారు. అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలు మరియు స్త్రీలపై అఘాయిత్యాలు చేయటం తీవ్రమైన నేరము అనే విషయాలను వివరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్ట్ చేరుకున్న విదేశీ నిపుణుల బృందం

## స్వాగతం పలికిన అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు



పోలవరం, ఏలూరు , నేటి శుభోదయ ::: పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పురోగతిని పరిశీలించేందుకు విదేశీనిపుణుల బృందం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతానికి సోమవారం చేరుకుంది. బృందంలో విదేశీ నిపుణులు సీన్ హించిబెర్గెర్ , డేవిడ్ బి పాల్ , జియాన్ ఫ్రాంకో డి సీకో ఉన్నారు. వీరు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో ఆరో విడత పర్యటిస్తున్నారు. వీరి వెంట కేంద్ర జల సంఘంలోని వివిధ విభాగాల అధికారులు సరబ్జిత్ సింగ్ బక్షి , మనీష్ రాథోర్, గౌరవ్ తివారి, హేమంత్ గౌతమ్, సిసిఎస్ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా , రవి అగర్వాల్ , సీడబ్ల్యూపీఆరచవతీతీచస్ ప్రతినిధి వి ఎస్ రామారావు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, డైరెక్టర్ కె శంకర్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వర రావు, ఎన్ ఐ ఆర్ ఎం డైరెక్టర్ అజయ్ కుమార్ నైతాని ,సీడీఓ చీఫ్ ఇంజనీర్ ఉన్నారు. వీరికి జలవనరుల శాఖ ఈ ఎన్ సి కే నరసింహమూర్తి , పోలవరం ఎస్ ఈ రామచంద్ర రావు, ఏం ఈ ఐ ఎల్ జనరల్ మేనేజర్ గంగాధర్, డి జి ఎం మురళి పమ్మి స్వాగతం పలికారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిని నిపుణుల బృందానికి వివరించిన జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ఏం ఈ ఐ ఎల్ ప్రతినిధులు. నేడు గ్యాప్ 1, డి హిల్, గ్యాప్ 2, జి హిల్, ప్రధాన డాం ఎగువ, దిగువ భాగాలు, డి వాల్ , డీ వాటరింగ్ ఛానల్, రాక్ ఫిల్, క్లే స్టాక్ పరిశీలించిన నిపుణుల బృందం.






# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




పులిచెర్ల, జనవరి 19,(నేటి శుభోదయ) : రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కల్లూరు పశువైద్య కేంద్రం అధికారి ప్రదీప్ అన్నారు. చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, కల్లూరు పంచాయతీ తలారి వారి పల్లెలో సోమవారం పశువైద్యాధికారి ప్రదీప్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పశువులకు. చికిత్సలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. పశుపోషణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు నరసింహులు, కేశవ, ఏహెచచవతీతీచలు దాము, పురుషోత్తం, మురళి, ప్రకాష్, పాడి రైతులు పాల్గొన్నారు.

# జిల్లాల సాహితీవేత్తలకు స్ఫూర్తినిచ్చిన విశ్వ సంబురం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలుగు హృదయాలు ఉప్పొంగేలా తెలుగు ఆత్మను ఆవిష్కరింపజేసిన ప్రపంచ తెలుగు మహాసభలు జిల్లాల సాహితీవేత్తలకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. మారుమూల గ్రామాలకు చెందిన సాహితీవేత్తలు విశ్వ సంబురం లో వివిధ సాహితీ ప్రక్రియలలో తమ సాహితీ నైపుణ్యానికి పదునుపెట్టే సదవకాశం లభించడంతో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా దశదిశలా చాటిచెపుతూ గజల్ మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ జనవరి 3,4,5 తేదీలలో గుంటూరు అమరావతిలో నిర్వహించిన విశ్వ తెలుగు సంబురం జిల్లాలలోని సాహితీవేత్తలకు నూతన ఉత్తేజాన్ని నింపాయి. మూడు రోజుల తెలుగు సంబురంలో వివిధ గ్రామీణ ప్రాంత సాహితీవేత్తలు కవి సమ్మేళనంలో పాల్గొని సామాజిక అంశాలపై తమ గళాన్ని కవితాగానంతో ఆవిష్కరించడంతోపాటు పాడనా తెలుగు పాట ద్వారా కళాకారులు వివిధ రకాల తెలుగు సంస్కృతి గేయాలతో వీణుల విందు చేసే సువర్ణ అవకాశం లభించింది. తెలుగు కళారూపాలు తోలుబొమ్మలాట , కోలాటం, బుర్రకథ, హరికథ, ఖడ్గ తిక్కన తదితర సాంఘిక నాటకాలు, తదితర సకల కళారూపాల ప్రదర్శనలతో పాటు 7 వేదికలపై నిర్వహించిన పలు సాహితీ సాంస్కృతిక ఉత్సవాలతో హృదయాలు ఉప్పొంగాయి. మూడు రోజులపాటు సాహితీమూర్తులకు, సాహితీవేత్తలకు , అతిధులకు అందరూ మెచ్చేలా ఉన్నతశ్రేణి ఆతిథ్యం , తెలుగింటి షడ్రుచుల భోజన వసతులు అందరికీ మధురానుభూతిని కలిగించాయి. ప్రధానంగా వేదికలపై మారిషస్ దేశ అధ్యక్షుడు ధరంబీర్ గోకుల్ , హాజరై తెలుగు భాష పట్ల , తెలుగువారి పట్ల తనకున్న అనురాగ ఆప్యాయతను పంచడంతో 50 దేశాల నుంచి వచ్చిన సాహితీవేత్తలు దేశంలోని తెలుగు సంఘాల ప్రతినిధులు రెండు తెలుగు రాష్ట్రాలలోని సాహితీవేత్తల హృదయాలు ఉరకలేత్తాయి. 4వ ప్రపంచ తెలుగు మహాసభలు మారిషస్ లో నిర్వహించడానికి ఆతిధ్యమివ్వడానికి మారిషస్ దేశ అధ్యక్షుడు ధరంబీర్ గోకుల్ ను సాదరంగా ఆహ్వానించడం అందరి మదిని ఉర్రూతలూగించాయి. ఉత్తరాఖండ్ జ్యోతిష్ మఠ్ ఉత్తరాధికారి ముకుందా నందగిరి శంకరాచార్యులు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పమిడిఘంటం నరసింహ , మాజీ ఉపరాష్ట్రపతి యం. వెంకయ్య నాయుడు, పూర్వ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఎన్వి రమణ, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు,, ఒరిస్సా గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు,,త్రిపుర గవర్నర్ డాక్టర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్లు, న్యాయమూర్తులు ఉభయ తెలుగు రాష్ట్రాల రాజకీయ, సామాజిక ప్రముఖులు, మంత్రులు, శాసనసభ్యులు , సినీ కళాకారులు, బుల్లితెర కళాకారులు, వివిధ దేశాల సాహితీవేత్తలు పాల్గొని అందించిన ప్రసంగాలు తెలుగు భాష ఔనత్యానికి వెన్నుదన్నుగా నిలిచాయి. ముఖ్యంగా తెలుగు తోరణం విద్యార్థులతో బృంద నృత్యరూపకం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని దేవాలయాల విశిష్టతను తెలియజేస్తూ క్షేత్ర దర్శిని ప్రత్యేక నృత్య రూపకాలతో తెలుగు సౌరభాలు వెల్లి విరిసాయి. మూడు రోజుల విశ్వ తెలుగు సంబురానికి రాష్ట్ర ప్రభుత్వం , అధికారుల బృందాలు, పోలీస్ శాఖ, హార్దిక సహకారం, లభించగా దాదాపు లక్ష మందికి పైగా సాహితీ అభిమానులు ఈ విశ్వ సంబురంలో భాగస్వాములు కావడం ప్రత్యేకతను సంతరించుకుంది. మరో విశేషం ఏమిటంటే ఈ సంబరంలో 40, వేల మందికి పైగా విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావడం వీరిలో సాహితీ సృజనను వెల్లి విరిసేలా చేసింది. ప్రాచీన తెలుగు సాహితిమూర్తులు , ఆధునిక దివంగత సాహితిమూర్తుల చిత్రపటాలను వారి విశేషాలను , స్వాగత తోరణాలను , ఏడు సాహితీ వేదికలను ఆధునిక డిజిటల్ లైటింగ్ లతో కాంతులు వెదజల్లేలా తీర్చిదిద్దడం కనువిందు చేసింది. ఆంధ్ర సారస్వతా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల సంబురాలు గజల్ శ్రీనివాస్ నిర్వహణ సామర్థ్యాన్ని చాటి చెప్పాయి. ఈ మహాసభలు నిర్వహించడానికి సంవత్సరం ముందు నుంచే డాక్టర్ గజల్ శ్రీనివాస్ నిర్వహణ వ్యూహరచన చేసి విశ్వ సంబురానికి కావలసిన ఏర్పాట్లను సమీకరించి తన సతీమణి సురేఖ, కూతురు సంస్కృతి , పలు వేదికల నిర్వహణ సమన్వయకర్తలు రామచంద్ర రాజు, డాక్టర్ ఎస్ ఆర్ ఎస్ కొల్లూరి, కొత్తగూడెం రాజేష్, వాసిరెడ్డి విజయ్ కుమార్, కలిమి, కొల్లి రమావతి, నీరజా చంద్రన్, చక్రావధానుల రెడ్డప్ప దవేజీ , పంతుల వేంకటేశ్వర రావు,అమ్మ పందు,అన్నప్రగడ రవి శ్రీనివాస్,లక్కంరాజు సునీత, మనోజ్, సాహితీ బృందాల వెన్నుదన్నుతో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు విశ్వఖ్యాతి గౌరవాన్ని తీసుకొని వచ్చారు.





# రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి : ఎస్పీ రోహిత్ రాజు

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి**

**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ**




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో సోమవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఎస్పీ



మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు,సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని, ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు.

**పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి**


జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల ఫైళ్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. న్యాయాధి కారులతో సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడి తమ డబ్బును కోల్పోకుండా, నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రౌడీ షీటర్లు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి రవాణా,మట్కా,పేకాట, కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గంజాయి హాట్ స్పాట్స్ నందు నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఫోక్సో కేసుల్లోని నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పి చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ మరియు సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు

## సంక్షేమ పథకాల సృష్టికర్త నందమూరి తారక రామారావు :-



నేటి శుభోదయ 19 జనవరి పలనాడు జిల్లా : సంక్షేమ పథకాల సృష్టికర్త స్వర్గీయ నందమూరి తారకరామారావు అని కూటమి నేతలు అన్నారు.కారంపూడి మండలంలో ఒప్పిచర్ల సత్రం దగ్గర ఉన్న తారక రామారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాలను ఆదివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నేతలు పాల్గొని.. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవ కోసం చివరి నిమిషం వరకు పాటుపడ్డ మహానీయులు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. పేదవాడి ఆకలి తీర్చి.., వారికి గూడు,గుడ్డ అందించాలనే కాంక్షతో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టాం న్నారనన్నారు. ఆనాటి సంక్షేమ పథకాలే నేటి దేశ వ్యాప్తంగా అమలులో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పంగులూరి పుల్లయ్య, గోళ్ళ సురేష్ యాదవ్, అంగులూరి అంజి, ఉన్నాశీ లక్ష్మీనారాయణ, మునుగోటి సత్యం నారాయణ, చప్పిడి రాము, జాతి గంగారావు, మాల శ్రీహరి, శివయ్య, శంకర్, నాగేశ్వరరావు, నర్రా కృష్ణ, పెద్ద శ్రీహరి, తదితరులు నాయకులు పాల్గొన్నారు





# బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య వార్షిక సర్వసభ్య సమావేశం



గజ్వేల్ నియోజకవర్గం 19 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రెండవ వార్షిక సర్వ సభ్య సమావేశం కేసరి హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో నల్లవాగు గడ్డ, అధ్యక్షులు దేశపతి శంకరశర్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం యొక్క కార్యక్రమాల నివేదికను ప్రధాన కార్యదర్శి ఆర్. రవీందర్ రావు, ఆర్థిక నివేదికను విఠాల కృష్ణమూర్తి శర్మ సభాముఖంగా సమర్పించారు. వేదికపై డివిజన్ కార్యవర్గ సభ్యులు, యువ పరిషత్ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు విఠాల సాయికృష్ణ శర్మ, ప్రధాన కార్యదర్శి నందగిరి శ్యామ్ ప్రసాద్ శర్మ, కోశాధికారి యం. రాఘవేందర్ రావు ఆసీనులైనారు. ఈ వేదిక నుండి మాట్లాడిన పెద్దల సలహాలు, సూచనలు స్వీకరించడం జరిగింది. గజ్వేల్ డివిజన్ పూర్వపు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీ గౌరీభట్ల ఆంజనేయశర్మ, శ్రీ సోమయాజుల రవీంద్ర శర్మ మాట్లాడుతూ ఇప్పుడున్న కార్యవర్గం అద్భుతంగా ముందుకు సాగుతుందని సంఘానికి స్థల సేకరణ, భవన నిర్మాణమునకు వారి పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. బ్రాహ్మణ కుటుంబాలలో వివిధ రంగాలలో పేరు గడించిన శ్రీమతి చాడ పద్మానందబాల శర్మ, రాయారావు విశ్వేశ్వర్ రావు లను ప్రత్యేకంగా సన్మానించి అభినందన పత్రాన్ని అందించారు. వీరితోపాటుగా ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న బ్రాహ్మణ బంధువులు తిగుళ్ల సాకేత్ శర్మ, కొరిడె హరిణా పవన్, దేశపతి హర్షిణి, దేశపతి వర్షిణి, విఠాల శ్రీహర్ష మరియి బీటుకూరి గాయత్రి లను వేదికపై ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యకు గజ్వేల్ బ్రాహ్మణ సంఘం నుండి ప్రాతినిధ్యం పొందిన సహాయ కార్యదర్శి బెజుగామ నాగేందర్ రావు, పీ.ఆర్.ఓ గా దేవునూరి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాయారావు విశ్వేశ్వర్ రావు, యువజన విభాగం కార్యవర్గ సభ్యుడిగా నందగిరి శ్యాం ప్రసాద్ శర్మ లను గౌరవసూచకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి మహిళా విభాగం, గజ్వేల్ అధ్యక్షులు శ్రీమతి దేశపతి ఉషశ్రీ తో సహా కార్యవర్గ సభ్యులు, బ్రాహ్మణ మహిళామణులు పాల్గొన్నారు. ఇందులో రాయపోల్ వెంకటేశ్వర శర్మ, దేశపతి రాజశేఖర శర్మ, చాడ నందబాల శర్మ, నరసింహ రామశర్మ, వాసవాచార్యులు, జాలిగామ సుధాకర్ రావు, ఆర్.జితేందర్ రావు, మధుసూధన్ రావు, విఠాల మోహన్ శర్మ, కొరిడె పవన్, సనాతన సారథి శర్మ, సాయి భార్గవ్ శర్మ పాల్గొన్నారు. కొరిడె హరిణా పవన్ వ్యాఖ్యాతగా సాగిన ఈ సభకు బ్రాహ్మణ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేదికను మరియి భోజన సదుపాయాన్ని కల్పించిన కేసరి హనుమాన్ దేవాలయం కమిటీని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగిందని సభకు విచ్చేసిన బ్రాహ్మణ బంధువులందరు హర్షం వ్యక్తం చేశారు.



# ఇందిరమ్మ ఇండ్లతో పేదల కల సాకారం

### గ్రామానికి 48 ఇండ్లు మంజూరు -- సర్పంచ్ భాస్కర్ గౌడ్



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి : రాష్ట్రంలోని పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ తెలిపారు. సోమవారం గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామానికి మొత్తం 48 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, వాటిలో చాలా ఇళ్లు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్?తో పాటు వై. చెన్నయ్య, రిజ్వాన్ బేగం, రొయ్యల మంజుల, జంగేష్, సిల్వేర్ చంద్రయ్య, మూడావత్ రమేష్, కాటుక రాములు, కోడిగంటి నాగరాజు, సిల్వర్ వెంకటమ్మ మల్లయ్య, నాయకులు కొత్త శ్రీశైలం, కాజా పాషా, దిద్దెల ముత్యాలు, ఎండి బద్రు, బోడ మల్లేష్, మద్దెల శేఖర్, బండ వీరస్వామి, బుడక వీరస్వామి, గుండమోని తరుణ్, మద్ది శ్రీశైలం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో విశాలాంధ్ర బాపట్ల జిల్లా బ్యూరో కాగిత ప్రశాంత రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన మాజీ ఏపీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



బాపట్ల నేటి శుభోదయ జనవరి 19 : కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో విశాలాంధ్ర బాపట్ల జిల్లా బ్యూరో కాగిత ప్రశాంత రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెండటంతో సోమవారం ప్రశాంత రాజు తండ్రి పాస్టర్ కాగిత డేవిడ్, ప్రశాంత్ రాజు భార్య వసంత కుమారి, సోదరుడు కాగిత మోజేష్ ను పరామర్శిస్తున్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి. ఆయన వెంట మండల కన్వీనర్ ఏడుకొండలు, ప్రముఖ వ్యాపారవేత్త పేరాల వెంకట సురేష్, మందపాటి పరమానంద కుమార్,మండల ఉపాధ్యక్షుడు కాగిత బుల్లయ్య, సర్పంచ్ మల్లెల ఆదాము, యారం ఇస్సాకు, శివరాం,బెనర్జీ, గోవాతోటి సుబ్బారావు, బెనర్జీ, వారధి వీరయ్య, యూత్ సభ్యులు నాగరాజు రెడ్డి, స్వామి రెడ్డి, జోగి బెనర్జీ, సాధు ఆర్ట్స్, జోగి బుజ్జి బాబు, నర్రా మణికంత, అక్కల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద బాదితులకు సహాయం చేసేవారిని ఇబ్బందులకు గురిచెయ్యకుండా, వారిని ప్రోత్సహించాలని, హాస్పిటల్ సిబ్బందిని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు , అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు కోరారు.




బాపట్ల నేటి శుభోదయ జనవరి 19 : రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ఈ రోజు బాపట్ల మరియు చీరాల ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద రవాణా శాఖ అధికారులు హాస్పిటల్ సిబ్బందికి "రహ్ వీర్" ల రక్షణ గురించి వివరించారు. ఈ సందర్భం గా పరంధామ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులకు సహాయపడేవారిని రహ్ వీర్ లు గా గుర్తిస్తారని, వారిని బాధితులను హాస్పిటల్ నందు చేర్పించే సమయంలో ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా ఉండేదుకు మోటార్ వాహనముల చట్టము సెక్షన్ 134 ఎ ద్వారా రక్షణ కల్పించబడినదని తెలిపారు. హాస్పిటల్ సిబ్బంది గాని, పోలీస్ వారు గాని రహ్ వీర్ లను, వారు స్వచ్ఛందంగా తెలియ జేస్తే తప్ప, పేరు చిరునామా తెలుపమని వత్తిడి చెయ్యరాదని, వారు బాధితులను హాస్పిటల్ నందు చేర్చిన వెంటనే అచ్చటి నుండి వెళ్లిపోవుటకు ఎటువంటి అభ్యంతరం పెట్టరాదని తెలిపారు. రహ్ వీర్ లకు రూ. 25,000/- నగదు బహుమతి కూడా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ విషయాలను తెలియచేసే గోడ పత్రికలను ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు మరియు సిబ్బంది బాపట్ల మరియు చీరల లో గల వివిధ హాస్పిటల్స్ నందు ప్రదర్శించారు.



ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి. రంగారావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్, బి. కిషోర్ బాబు, కె, రవినాయక్, మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు .

## బాపట్ల ఏరియా వైద్యశాలలో క్యాంటీన్ లేక పోవడంతో రాత్రుల సమయంలో రోగులకి అల్పాహారానికి ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యని బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు



బాపట్ల నేటి శుభోదయ జనవరి 19: బాపట్ల ఏరియా వైద్యశాలలో క్యాంటీన్ లేక పోవడంతో రాత్రుల సమయంలో రోగులు అల్పాహారం, పాలు దొరకక ఇబ్బందులు పడుతున్నారని క్యాంటీన్ ఏర్పాటు చేసి రోగుల సమస్యలను పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కలిసి వివరిస్తున్న బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు.

## నితిన్ నబీన్ నామినేషన్ కు ఏపీ నాయకులు

### - అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల నేటి శుభోదయ జనవరి 19: బాపట్ల: బిజెపి జాతీయ అధ్యక్ష పదవికి నామినేషన్ వేస్తున్న నితిన్ నబిన్ కు మద్దతుగా ఏపీకి చెందిన భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఢిల్లీకి తరలి వెళ్లారు. ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్,కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పార్టీ జనరల్ సెక్రటరీ రమేష్ తో కలిసి ఢిల్లీకి వెళ్లి నితిన్ నబీన్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఎంపిక చేసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా నితిన్ నబీన్ జాతీయ అధ్యక్షుడిగా నామినేషన్ వేస్తున్న కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా నితిన్ గడ్కరి, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతో విజయవంతం చేశారన్నారు. జాతీయ అధ్యక్షుడిగా ఎంపిక కాబోతున్న నితిన్ నబీన్ ను అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక కలిసి అభినందనలు తెలిపారు. ఆయన సారథ్యంలో దేశంలో భారతీయ జనతా పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఏపీలో రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అయ్యేవిధంగా ప్రతి ఒక్కరం కృషి చేస్తామని నితిన్ నబీన్ కు అన్నం సతీష్ వివరించారు.

# కాపవరం కుంతిదేవి అమ్మవారి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న 'కంబాల'

### అమ్మవారి వార్షికోత్సవానికి లక్ష రూపాయలు విరాళంబి



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కాపవరం గ్రామంలోని కుంతిదేవి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పూలవర్షం కురిపిస్తూ, జై,జైలు పలుకుతూ స్వాగతం పలికారు. ఘనంగా సత్కరించి, మేమేంటో అందజేశారు. అలయంలో అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, పేదలకు తాను ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. అన్ని గ్రామాలలో కూడా కుంతీదేవి అమ్మవారి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ముగింపు

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సౌజన్యంతో తలకొండపల్లిలో క్రికెట్ పోటీల ముగింపు తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్



నేటిశుభోదయ ప్రతినిధి తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలో క్రికెట్ క్రీడాకారులకు తలకొండపల్లి ప్రీమియర్ లీగ్, క్రికెట్ పోటీలు నిర్వహించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సౌజన్యంతో మరియు తలకొండపల్లి గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించినటువంటి తలకొండపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 లో విజేతలుగా నిలిచినటువంటి క్రీడాకారులకు విన్నర్ టీం కు తలకొండపల్లి గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ చేతులమీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన ఆర్గనైజర్లకు గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు, నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తలకొండపల్లి గ్రామా ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్, డైరెక్టర్ అంజయ్య గుప్తా, వార్డు మెంబెర్స్ మరియు గ్రామా పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

## మామిడి పూతపై అసాధారణ వాతావరణ ప్రభావం

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం వి మధుసూదన్





ఖమ్మం, నేటి శుభోదయ ::: మామిడిలో పూత, కాయ ఎదుగుదలకు తక్కువ వర్షపాతం తక్కువ తేమ అవసరం. వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ, గాలి, సూర్యరశ్మి మామిడి చెట్లను వివిధ దశలలో ప్రభావితం చేస్తాయి. పంట పెరుగుదల, ఉత్పాదకతలో ఇవి ప్రధానపాత్ర పోషించి పంట ఉత్పత్తిని నిర్ణయిస్తాయి. మామిడి పండించే అన్ని ప్రాంతాలలో పూత, కాయ ఎదుగుదల, రుచి అనేవి ముఖ్యంగా వాతావరణంపై ఆధారపడి ఉంటాయి అని ఖమ్మం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం వి మధుసూదన్ తెలిపారు. మామిడి పూతసమయంలో వర్షపాతం చాలా కీలకం. మామిడి పండు పెరుగుదల, అభివృద్ధికి నెలవారి వార్షిక వర్షపాతం చాలా ముఖ్యమైనది. సాధారణంగా మామిడిలో పూత డిసెంబర్ రెండవ వారం నుండి జనవరి మొదటి వారంలోపు ప్రారంభమవుతుంది. ఉష్ణోగ్రత పెరుగుతున్న కొద్దీఆలస్యంగా పూతకు వచ్చిన కొమ్మల్లో మగపుష్పాలు అధికంగా ఏర్పడతాయి. 14డీ సి కంటే తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడుపూత ఆలస్యంగా వస్తాయి. పూతకు రాని తోటల్లో, తేలికపాటి తడులు ఇచ్చినట్లయితే పూమొగ్గలు విచ్చుకొని పుష్పగుచ్ఛాలు ఏర్పడతాయి. పూమొగ్గలువిచ్చుకొని పుష్పగుచ్ఛాలు ఏర్పడతాయి. పూమొగ్గలు పిందెగా మారుతున్న దశలో చెట్లకు నీరు ఇవ్వడం మొదలుపెట్టి, ఎరువులు వేసుకొని క్రమం తప్పకుండా నీరు ఇచ్చినట్లయితే త్వరగా పిందె కడుతుంది, కట్టిన పిందె రాలిపోకుండా కాపాడుకోవచ్చు. రాత్రి ఉష్ణోగ్రత 10డీసి కంటే తక్కువ ఉంటే, గాలిలో తేమ ఎక్కువ ఉన్నా కూడా పూతపై ప్రభావం చూపిస్తుంది, రాత్రి ఉష్ణోగ్రత 15డీసి కంటే ఎక్కువ ఉంటే, పగటి ఉష్ణోగ్రత 25-30డీసి ఉన్న యెడల పుష్పాలు పగిలి పిందెలుగా మారతాయి. ఉష్ణోగ్రత లో వ్యత్యాసం, గాలిలో తేమ ఎక్కువగా ఉండుట వలన, అసమాన వర్షపాతం మరియు వాతావరణం పూత రావడంపై ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా వాతావరణ పరిస్థితులలో పూత ఆధారపడి ఉంటుంది. పూత వెనుక, ముందు రావడం అనేది వాతావరణం పై ఆధారపడి ఉంటుంది. రైతులు ఎటువంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదు. నివారణకు కారకాలు 1. చీడ పీడల నివారణ, 2. పొటాషియం నైట్రేట్ పిచికారి చేయడం,3. పలుచగా నీటి తడులను ఇవ్వడం చేయాలని సూచించారు.






## సంకల్పయాత్ర దిగ్విజయవంతం కావాలి

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

### సంకల్ప యాత్రలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 19: సినీ నిర్మాత బండ్ల గణేష్ తిరుపతి మహా పాదయాత్ర కార్యక్రమం దిగ్విజయవంతం కావాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం నుంచి సినీ నటుడు నిర్మాత బండ్ల గణేష్ నిర్వహిస్తున్న తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర లో పాల్గొన్న షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, ఈ కార్యక్రమంలో శశిధర్, సతీష్, సుదర్శన్ గౌడ్,శ్రీశైలం గౌడ్ (లడ్డు),ఇసాక్,మార్గం రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# పరిగి రోడ్డుకు ప్రగతి కాంతులు..

### రూ.5.54 కోట్లతో అభివృద్ధి పనులు..

### పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### మాటల్లో కాదు.. చేతల్లోనే ప్రగతి: ఎమ్మెల్యే



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 19: షాద్ నగర్ పట్టణ కూడలితోపాటు పరికి రోడ్డును విస్తరించి, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందడుగు వేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని పరిగి రోడ్డు అభివృద్ధి పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విస్తరణ ద్వారానే పట్టణ అభివృద్ధి జరుగుతుందని, విస్తరణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పరిగి రోడ్ లో ఒక 10 ఫీట్లు, పట్టణ కూడలిపై విస్తరణ కోసం కొంత నష్టం వాటిల్లుతుందని అన్నారు. అయితే బాధితులకు పరిహారాలు ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. పట్టణ కూడలి విషయంలో నియంత్రత ధోరణి ప్రదర్శించకుండా అందరికీ ఆమోదయోగ్యమయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ప్రయత్నానికి మున్సిపాలిటీ ప్రజలు, నాయకులు, ముఖ్యంగా వ్యాపారులు తమ సహకారాన్ని అందించాలని కోరారు. మేం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో మున్సిపాలిటీకి సంబంధించిన ఒక పని కూడా ఆగలేదని, కాంట్రాక్టర్ల కారణంగా కొన్ని పనులు మాత్రం వెనకబడ్డాయని స్పష్టం చేశారు. అన్ని విధాల మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. నేతలు అగునూరు విశ్వం, కాశీనాథ్ రెడ్డి, జమ్రుద్ ఖాన్, అగునూరు బస్వం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కంచర్ల వీణ కుమారి ఆర్థిక సహాయం



### మతిస్థిమితం కోల్పోయి ఇబ్బంది దిక్కు తోచని స్థితిలో కుటుంబం సహాయం కోసం ఎదురుచూపు

వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నా మెరిపో ప్రకాష్ కుమార్,సంధ్యారాణి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వీరిలో పెద్ద కుమార్తె లుధియా రాణి గత కొన్ని నెలలు క్రితం మతిస్థిమితం కోల్పోయింది. కూతురుకి చికిత్స చేయడం కోసం వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వైరా మాజీ జెడ్పిటిసి కంచర్ల వీణ కుమారి కూతురు వైద్య ఖర్చుల నిమిత్తం 5000రూపాయలను తన వంతు ఆర్థిక సహాయంగా తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాష్ కుమార్ సంధ్యారాణి దంపతులు నిరుపేద కుటుంబంకు చెందిన వారని తెలిపారు. రోజు కూలీ పనికి వెళ్తే తప్ప వారికీ ఇల్లు గడవదని అలాంటి పరిస్థితుల్లో కూతురి ఆరోగ్య పరిస్థితి ఇలా జరగటం చాలా బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం లూదియాకు సరైన చికిత్స అందించి వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆమె కోరారు. అలాగే ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం అందించి వారికీ సహాయపడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తమ కూతురు వైద్య ఖర్చుల నిమిత్తం విషయం తెలుసుకొని మొదటగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన కంచర్ల వీణ కుమారికు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి తమ కూతురును ఆదుకోవాలని లూదియ తల్లి దండ్రులు వేడుకున్నారు.

## రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో ఇమ్మిడి మహేష్ కురుమకి ఘన సన్మానం

### వెంకట్రావుపేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఇమ్మిడి మహేష్ కురుమ




నేటిశుభోదయ: తలకొండపల్లి: తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కురుమ సర్పంచ్ లకు హైదరాబాద్ లోని నాగోల్ లో ఎగ్గే మల్లేశం భవనంలో సన్మాన కార్యక్రమంలో వెంకట్రావుపేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఇమ్మిడి మహేష్ కురుమని నేడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం,హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తత్రేయ, రాష్ట్ర నాయకులు క్యామా మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చెయ్యడం జరిగింది .ఈ కార్యక్రమంలో కురుమ సంగం రాష్ట్ర నాయకులు గొరిగే వెంకటయ్య ,మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్, వార్డు మెంబర్ గౌర్ల లింగం ,గ్రామ పెద్దలు ఇమ్మిడి రాములు, బోడ వెంకటయ్య, గొరిగే తిరుపత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ యూత్ నూతన కమిటీ ఏర్పాటు

### అధ్యక్షునిగా గుండు మహేందర్ ముదిరాజ్

### యువతలో ఉత్సాహం.



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 19: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గ్రామ యువత ఏకగ్రీవంగా గుండు మహేందర్?ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు కార్యదర్శిగా గట్టు రాజేష్, కోశాధికారిగా చాకలి మణికంఠను నియమించగా పవన్ను సలహాదారుగా ఎంపిక చేశారు నూతన కమిటీతో గ్రామ అభివృద్ధి యువత సంక్షేమం సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు ఛత్రపతి శివాజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ సేవా భావంతో ముందుకు సాగుతామని నూతన అధ్యక్షుడు గుండు మహేందర్ ఈ సందర్భంగా తెలిపారు

**కమిటీ సభ్యులు :**

యాదగిరి,గట్టు శివలింగం,గుండు రాఘవేందర్,భైరమోని సందీప్, సుధాకర్,గట్టు మహేష్,గుండు నవీన్, కుమారి దిలీప్,గుండు వసంత్,కావాలి ప్రశాంత్,గట్టు శ్రీకాంత్,గట్టు పవన్,గట్టు అనిల్,గుండు శ్రీకాంత్,మధు చారి, బ్యాగారి వికాస్,గుండు అనిల్,గట్టు సాయి రామ్,గుండు నవీన్,గుండు ఆనంద్,గట్టు నవీన్,గుండు ప్రవీన్, సకాలి పవన్,గుండు అభిలాష్, గట్టు రాకేష్,గట్టు నవదీప్,గుండు జస్వంత్,గట్టు విఘ్నేష్,గుండు మణి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నితిన్ నబిన్‌కు మద్దతుగా నామినేషన్ వేసిన తెలంగాణ నేతలు




న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్ష ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో సోమవారం తెలంగాణ రాష్ట్ర నేతలు పాల్గొన్నారు. ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్ష అభ్యర్థిగా యువనేత నితిన్ నబిన్?కు మద్దతు ప్రకటిస్తూ వారు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ,బిజెపి జాతీయ నాయకులు , తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల కో ఇన్చార్జ్ , మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరంతా కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్న డాక్టర్ కె. లక్ష్మణ్?కు నామినేషన్ పత్రాల సెట్?ను స్వయంగా అందజేశారు.

# రైతన్న కోసం ప్రత్యేక యాప్




నేటి శుభోదయ - వెలుగోడు నంద్యాల ప్రతినిధి : రైతన్న ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ ను రూపొందించినట్లు వ్యవసాయ అధికారిణి స్వాతి పేర్కొన్నారు. రైతులు ఏపిఎఐఎంఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని , అన్ని వ్యవసాయ సమాచారం పొందవచ్చుని అన్నారు. తాజా వ్యవసాయం సూచనలు , ముందస్తు చీడ పీడల సమాచారం , మార్కెట్ పంట ధరలు, వార్తలు , ప్రకటనలు, ముఖ్యమైన అధికారుల వివరాలు , పంట నష్టం సమాచారం పొందవచ్చుని అన్నారు.ఈ యాప్ ను రైతులు డౌన్లోడ్ చేసుకుంటే పంట వేసినప్పటి నుంచి పంట దిగుబడి వచ్చేంత వరకు అన్ని వివరాలు తెలుసుకుని అధిక దిగుబడి సాధించవచ్చుని వివరించారు.

# వికారాబాద్ పట్టణం లో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపండి



నేటి శుభోదయ వికారాబాద్ 19 జనవరి : మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో వెలువడే అవకాశాలు కనిపిస్తున్న నేపథ్యంలో పట్టణ రాజకీయ వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. రాజకీయ నాయకులు ఇప్పటి నుంచే అప్రమత్తమై తమ అనుచర వర్గాలను సమీకరించుకుంటూ, ఎన్నికల్లో ఎలా గెలవాలన్న దానిపై వ్యూహాలు రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. నోటిఫికేషన్ ఇంకా రాకముందే ప్రణాళికలు సిద్ధం చేసుకునే ప్రయత్నాలు మొదలవడం ద్వారా, రాబోయే ఎన్నికలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో స్పష్టంగా కనిపిస్తోంది. అయితే, రాజకీయ నాయకుల ఈ ఎన్నికల సన్నాహాల మధ్య పట్టణ ప్రజల్లో మాత్రం భిన్నమైన ఆవేదన వ్యక్తమవుతోంది. ఎన్నికలు, పదవులు, రాజకీయ లెక్కలకే పరిమితం కాకుండా, ముందుగా పురపాలక సంఘ పరిధిలోని మౌలిక సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా వికారాబాద్ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అత్యంత దయనీయ స్థితిలో ఉందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. మిషన్ భగీరథ నీటిని వదిలిన సందర్భాల్లో కూడా డ్రైనేజీ సరిగా పనిచేయకపోవడంతో రోడ్లపై నీరు ప్రవహిస్తూ, పట్టణం మొత్తం చెరువును తలపించే పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి వర్షాకాలంలో మరింత భయంకరంగా మారుతోందని ప్రజలు చెబుతున్నారు. కొద్దిపాటి వర్షం పడితేనే నీరు రోడ్లపై భారీ ప్రవాహంలా పారుతూ, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా రూపకల్పన చేయకపోవడం, నిర్వహణ లోపించడమే ఇందుకు ప్రధాన కారణమని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యలు సంవత్సరాలుగా అలాగే ఉండిపోవడం పట్ల



ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి, కోపం పెరుగుతున్నట్టు సమాచారం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా, రాజకీయాలకు అతీతంగా ముందుగా డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా సరిచేయాలని, అవసరమైన చోట్ల డ్రైనేజీపై కప్పులు ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని వికారాబాద్ పట్టణ ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో కూడా కొన్ని చోట్ల మౌలిక వసతులు మెరుగ్గా ఉండగా, జిల్లా కేంద్రంగా పేరున్న పట్టణంలో ఆ వసతులు ఎందుకు లేవని ప్రశ్నిస్తూ, పాలకుల నిర్లక్ష్యంపై విమర్శలు చేస్తున్నారు. మొత్తంగా చూస్తే, వికారాబాద్ పట్టణ ప్రజలు ఎన్నికల హామీలకంటే ముందుగా తమ నిత్యజీవితాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్న మౌలిక సమస్యలకు పరిష్కారం కావాలని కోరుకుంటున్నారు. రాబోయే ఎన్నికలు రాజకీయ నాయకులకు ఒక పరీక్ష అయితే, పట్టణ ప్రజల దృష్టిలో మాత్రం ఇది తమ సమస్యలను పాలకుల ముందు ఉంచే అవకాశంగా మారుతున్నది.

# పర్యాటక సమాచార లభ్యతతో నంద్యాల జిల్లాకు పర్యాటకుల రాక పెరుగుతుంది




నంద్యాల,జనవరి 19:- పర్యాటకులకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం ద్వారా పర్యాటకుల సంతృప్తి పెరిగి, నంద్యాల జిల్లాకు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆరచవతీతీచస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ అనంతరం పర్యాటక సమాచార స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన బిల్వ స్వర్గం గుహలు, వాల్మీకి గుహలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు, విద్యార్థుల క్షేత్ర పర్యటనల్లో ఈ గుహలను చేర్చాలని, ఉపాధ్యాయుల ద్వారా ఫీల్డ్ విజిట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. ఈ చర్యలతో జిల్లాలో పర్యాటకుల సంఖ్య పెరిగి, జిల్లా స్థూల దేశీయోత్పత్తి (+ఱణూ) వృద్ధికి తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. పర్యాటక సమాచారాన్ని ప్రజలకు చేరవేసే దిశగా నంద్యాల జిల్లాలోని అన్ని గ్రామ సచివాలయాలలో పర్యాటక సమాచార స్టిక్కర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక పర్యాటకం, ఈకో టూరిజం, సహజ గుహలు వంటి విభిన్న ఆకర్షణలు కలగలిసిన నంద్యాల జిల్లా పర్యాటకులకు అనుకూలమైన జిల్లాగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తో పాటు, పర్యాటక అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, టూరిజం అధికారి ఉమాదేవి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, బెలుం గుహల యూనిట్ మేనేజర్ కిషోర్, బిల్వ స్వర్గం యూనిట్ మేనేజర్ మధు మోహన్ రెడ్డి, వాల్మీకి గుహల యూనిట్ మేనేజర్ గిరి పాల్గొన్నారు.

# ఈ ప్రగతినెవరు ఆపరు.. దర్గా ఇక సూపరు..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి రూ. 12 కోట్లు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్
### హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 19: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గా ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి కోసం ఎదురుచూస్తుంది.. ఇప్పుడు మొదలైంది.. ఈ ప్రగతిని ఇక ఎవరు ఆపలేరు.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గాలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డిలతో కలిసి రూ. 12 కోట్లతో దర్గా అభివృద్ధి పనులను ప్రారంభించారు. దర్గా అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఇంతకుముందే మాట ఇచ్చానని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. భవిష్యత్తులో కూడా దర్గా ప్రగతి కోసం నిధులు తీసుకువస్తానని ఆయన స్పష్టం చేశారు. దర్గా అభివృద్ధికి సంబంధించి ఇది తొలి విడత మాత్రమేనని, రెండవ విడతలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ఒక అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి కమిటీతో చర్చించి, మత పెద్దలు, ఇమాం లు తదితరులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. వ్యాపారులు కూడా అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని, ఎవరు ఏది చేసినా బాబా కోసమేనని గుర్తించాలని కోరారు. గత ప్రభుత్వంలో కాగితాలు చూపించి మాయ చేసే అలవాటు తమకు లేదని, చెప్పింది చెప్పినట్టు చేసి చూపిస్తామన్నారు.దర్గాను కలిసికట్టుగా ప్రగతి వైపు నడిపించాలని ఆయన కోరారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, మసూద్ ఖాన్, ప్రభాకర్, గోపాల్ నాయక్, సిరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**19/01, 6:16 పిఎం = రేంజ్: అభివృద్ధి ఇలా..**

జహంగీర్ పీర్ దర్గాలో అభివృద్ధి నిమిత్తం మొత్తం రూ.11.67 కోట్లు కేటాయిస్తున్నారు. ఇందులో ఐదు కోట్ల రూపాయలతో బస్టాండ్ ను ఏర్పాటు చేస్తుండడం విశేషం. నిత్యం వేలాదిమంది భక్తులు ఇక్కడికి వస్తుండడంతో బస్సుల సంఖ్య విపరీతంగా పెరిగింది. రహదారి ఇరుకుగా ఉండడంతో బస్టాండ్ ఏర్పాటు తప్పనిసరి అని భక్తులు ఎప్పటినుంచో కోరుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ నిర్మాణం చేపడుతున్నారు. అదేవిధంగా రూ. 2.47 కోట్లతో సిసి రోడ్లు నిర్మిస్తున్నారు. ఇక 1.50 కోట్లతో కార్యాలయంతో పాటు ఆఫీస్ కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నారు. ఇక జహంగీర్ పీర్ దర్గా నుంచి ఇనుముల నర్వ తండా వరకు రూ.2.70 కోట్లతో బీటీ రోడ్డును నిర్మిస్తుండడం విశేషం. సోమవారం ఈ పనులన్నింటికీ ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. త్వరలో జహంగీర్ పీర్ దర్గాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు..

# రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి

### ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి




ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ఖమ్మం రూరల్ ఏసీపి తిరుపతిరెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. పది రోజుల ప్రణాళికతో కార్యాచరణ ఈ అవగాహన కార్యక్రమాన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా, పది రోజులపాటు నిరంతరంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రత నిబంధనలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు. భవిష్యత్తులో వాహనాలు నడిపే వారే ఈ యువత కావడంతో, ఇప్పుడే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటూనే, అవగాహన ద్వారా మార్పు తీసుకురావాలని పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జైలు శిక్ష, జరిమానాలు తప్పవని, ప్రాణాలకు విలువ కట్టలేమని ప్రజలు గ్రహించాలని ఆయన అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులతో, గాయపడిన బాధితులతో నేరుగా మాట్లాడుతున్నామని తెలిపారు. వారి అనుభవాలు, బాధలు వింటే ఎవరి హృదయమైనా కదిలిపోతుందని, ఇది ప్రజల్లో ఆలోచన మార్పుకు దోహదపడుతుందని చెప్పారు. ఈ ప్రత్యక్ష సంభాషణల ద్వారా ప్రజల్లో బాధ్యత భావం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే విజయం ఈ కార్యక్రమంలో పోలీసులు మాత్రమే కాకుండా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, డ్రైవర్లు, రైతులు, వ్యాపారులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములుగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

# మహిళలు ఆత్మ గౌరవంగా జీవించేలా వడ్డీ లేని రుణాల కార్యక్రమం అమలు

### తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
### మహిళలు వ్యాపారులు చేసి ఆర్థికంగా ఎదగాలి
### మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్క్ ఏర్పాటు
### 100 పడకల ఆసుపత్రి ప్రారంభించి, మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం








ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మహిళలు ఆత్మ గౌరవంగా జీవించేలా వడ్డీ లేని రుణాల కార్యక్రమం అమలు జరుగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం మధిరలో 34 కోట్లతో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించి, ఆసుపత్రిలోని సర్జికల్ కన్సల్టేషన్ రూమ్, ఆర్థోపెడిక్ రిసెప్షన్ రిజిస్ట్రేషన్, శానిటేషన్ వర్క్ డిస్పెన్సరీ, క్యాజువాలిటీ డయాలసిస్ కాంప్లెక్స్, బయో మెడికల్ వేస్ట్ రూమ్, లేబర్ బ్లాక్ రూమ్స్, ఎమర్జెన్సీ వార్డు లను డిప్యూటీ సీఎం పరిశీలించి, డయాలసిస్ మెషిన్ ను ప్రారంభించారు. అనంతరం రెడ్డి ఫంక్షన్ హాల్లో మహిళా శక్తి సభ్యులకు వడ్డీ లేని రుణాలను డిప్యూటీ సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో మహిళలకు 5 వేల కోట్ల రూపాయల రుణాలను నేడు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కుటుంబ అవసరాలకు, వ్యాపారాల నిమిత్తం డబ్బును వినియోగించుకునే మహిళలకు వడ్డీ లేని రుణాల



కార్యక్రమం గొప్పతనం తెలుస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. స్వయం సహాయక మహిళ సంఘాలలో అధికంగా పేదలు, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు అధికంగా ఉంటారని అన్నారు. ఎస్.హెచ్.జి లు లేని పక్షంలో పిల్లల చదువులకు,అనారోగ్య సమస్యలకు, అత్యవసర పరిస్థితులకు బయట అధిక వడ్డీకి రుణాలు తీసుకునే దుస్థితి ఉండేదని, అటువంటి పరిస్థితుల నుంచి మహిళలను బయటకు తీసుకుని వచ్చేందుకు ఆనాడు వైయస్సార్ వడ్డి లేని రుణాల కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. మహిళలు ఆత్మ గౌరవంతో జీవించేలా స్వయం సహాయక సంఘాలు ఉపయోగ పడుతున్నాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు వడ్డి లేని రుణాల కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చర్చించి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని మరోసారి ప్రారంభించామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 21 వేల కోట్ల రూపాయలకు సంబంధించిన వడ్డీ లేని రుణాలు సొమ్ము మహిళా సంఘాలకు చెక్కుల ద్వారా అందించామని, నేడు పట్టణ ప్రాంతంలోని సంఘాలకు మరో 5 వేల కోట్ల రుణాలకు సంబంధించి సొమ్మును అందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. వడ్డీ లేని రుణాలతో స్వయం సహాయక మహిళా సంఘాలు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళా సంఘాలు వ్యాపారం చేయడంలో సంపూర్ణ సహకారం జిల్లా యంత్రాంగం అందించాలని, లాభదాయకమైన వ్యాపారం, మార్కెటింగ్ అవకాశాలు, ఉత్పత్తి నైపుణ్యాలు వంటి అన్ని అంశాలలో సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. ఉత్పత్తి రంగంలో మహిళలు కీలకపాత్ర పోషించాలని ప్రభుత్వం భావిస్తున్నదని, అందుకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు మధిర సెంటర్ లో ఎన్జీవోల సమన్వయంతో ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా చిన్న, సూక్ష్మ కుటీర పరిశ్రమల పార్క్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేసిన కరెంటు ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వం పరంగా ఉన్న క్యాంటీన్ లను ఇందిరమ్మ క్యాంటీన్ పేరిట మహిళా సంఘాలకు అందించామని అన్నారు. ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు కూడా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మధిర పట్టణంలో మహిళా సంఘాల కోసం ప్రత్యేక అధికారిని నియమించామని తెలిపారు. మధిర పట్టణంలో ప్రస్తుతం 5688 మంది మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, మరో 5000 మంది మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరాలని, కనీసం 10 వేల మంది మహిళలతో మధిర పట్టణంలో మహిళా సంఘాలలో చేరాలని డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళా సంఘాలు అమూల్ వంటి పెద్ద సంస్థలకు ధీటుగా 40 వేల మంది మహిళలతో ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మధిర పట్టణానికి సమీపంలో అభివృద్ధి చేస్తున్న పరిశ్రమల పార్క్ లో మహిళ వ్యాపారులకు ప్రత్యేకంగా భూమి కేటాయింపు చేస్తామని అన్నారు. వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా అవసరమైన శిక్షణ, బ్యాంకుల ద్వారా రుణాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మధిర పట్టణ పరిధిలో కోటి 86 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ప్రభుత్వం నేడు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు మంచి లాభదాయకమైన వ్యాపార యూనిట్లు స్థాపించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల మాదిరిగానే పట్టణ ప్రాంతాలలో కూడా వడ్డి లేని రుణాలు కార్యక్రమం అమలు అవుతుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం వినూత్నమైన కార్యక్రమం చేపట్టిందని, స్వశక్తి మహిళా సంఘాల ద్వారా ఖమ్మం మహిళా మార్ట్ ఏర్పాటు చేసి నెలకు 50 వేల వరకు లాభం సంపాదిస్తున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ విద్యా సంస్థల నిర్వహణ, అభివృద్ధి పనులు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టడం మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహారావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



నేటి శుభోదయ వికారాబాద్ 19 జనవరి : తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆదేశాల మేరకు, వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో నాఫెడ్, టీజీ మార్క్ ఫెడ్, డీసీఎంఎస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కందులు విక్రయించే రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని కింటాలకు రూ. 8,000 మద్దతు ధర పొందాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా, నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే తమ పంటను విక్రయించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ వి. సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ ఎన్. కిషన్ నాయక్, మాజీ జడ్పీటీసీ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి, అనంత్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రమేష్ నాయక్, రాజు నాయక్, సురేష్, నాగిరెడ్డి, పాపిరెడ్డి, పాండురంగ రెడ్డి, ప్రభాకర్, నర్సిములు, రంగా రెడ్డితో పాటు మార్కెట్ కమిటీ అధికారులు, మార్క్ ఫెడ్, డీసీఎంఎస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఐ లవ్ మన నరసాపురం బోర్డు ఏర్పాటు

## టిడిపి నాయకులు మరియు రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు(బుడ్డయ్య)







విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమాలాకర్): విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామ నాలుగు రోడ్ల కూడలి నందు ఐ లవ్ మన నరసాపురం బోర్డును టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు(బుడ్డయ్య)ప్రారంభించారు ఈ కార్యక్రమలో ఎంపీడీవో చేకు.చిన్న రాట్నాలు,గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వాతి. టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జనసేన గ్రామ అధ్యక్షులు జనపనేని వెంకట రవీంద్ర,సిద్ధసాహెబ్,రామారావు,సతీష్, పజ్జూరి చెన్నారావు,అరుణ్ కుమార్, గంధంజనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలుచేయాలి..

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, జనవరి-19 నేటి శుభోదయ: జిల్లాలో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహార చెల్లింపులు జిల్లా స్థాయిలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వానికి పరిహార ప్రతిపాదనలు కూడా ఎప్పటికప్పుడు సమర్పించాలని అన్నారు. ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ స్కాలర్ షిప్ లకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం పెండింగ్ ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల స్థితిగతుల గురించి కలెక్టర్ రివ్యూ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, ఆర్డీవోలు గంగయ్య, సురేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు లో బిఆర్ ఎస్ జెండా ఎగురవేయాలి

## ఇల్లందులో మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: బీఆరచవతీతీచస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మునిసిపల్ ఎన్నికలలో పార్టీకి ఘన విజయం చేకూర్చేందుకు గాను ఇల్లందు పట్టణంలో సోమవారం విస్తృత ప్రచారం చేశారు. కొత్తగూడెం తెలంగాణ భవన్ లో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశాక సోమవారం సాయంత్రం ఎంపీ రవిచంద్ర ఇల్లందు చేరుకుని ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.




ఎంపీ రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ తదితర నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఇల్లందులోని 1,2,4 వార్డుల్లో కాలినడకన ఇల్లిల్లూ తిరిగి కారు గుర్తుకు ఓటేసి బీఆరచవతీతీచస్ కు ఘన విజయం చేకూర్చాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు రంగనాథ్,లక్కినేని సురేందర్,హరిసింగ్ నాయక్,ధన్ సింగ్ నాయక్,జే.కే.శ్రీనివాస్,జబ్బార్, అబ్దుల్ నబీ తదితరులు పాల్గొన్నారు.పార్టీ శ్రేణులు,మహిళలు,యువత, కార్మికులు, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు గులాబీ కండువాలు ధరించి, జెండాలు చేతబట్టి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా కోరుతూ ఓటర్లకు కరపత్రాలు పంచుతూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# ఎమ్మెల్యే చొరవతో సీసీ రోడ్ల శంకుస్థాపన



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూరు మండల పరిధిలోని భద్ర తండా గ్రామపంచాయతీ లో ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్ శంకుస్థాపన చేశారు. అనంతరం లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ.... వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో సీసీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లను ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే చొరవ తీసుకుంటున్నారని, ప్రతి గ్రామ అభివృద్ధితో పాటు ప్రతి పేద కుటుంబం అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. పల్లె రోడ్లన్నీ కాంగ్రెస్ ప్రభుత్వంలోని అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రోడ్లను పట్టించుకునే నాథుడే కరువయ్యారుని , ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. వైరా ఎమ్మెల్యేకు, గ్రామపంచాయతీ సర్పంచ్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మాజీ ఎంపిటిసి మేడ ధర్మారావు , బద్రు తండా సర్పంచ్ బానోతులక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ ఎస్ కే గాలిబ్, ఓ బి సి మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు, గ్రామ పెద్దలు బడేటి అంకమ్మ రావు బానోత్ చంద్రు, ఆరెం వెంకటేశ్వర్లు బానోత్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి.

## ఔట్సోర్సింగ్ కార్మికుల వలె ఉద్యోగ భద్రత కల్పించాలి:సిఐటియు జిల్లా అధ్యక్షులు రుద్ర కుమార్.

రాజేంద్రనగర్,జనవరి19(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో జిహెచచవతీతీచంసీలో విలీనమైన మున్సిపల్ కార్మికులందరినీ ఔట్సోర్సింగ్ కార్మికుల వలె పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ శంషాబాద్ లోని జోనల్ కమిషనర్ చంద్రకళను కలిసి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ప్రధానంగా తుర్కయంజాల్,మీర్పేట్,బడంగ్పేట్,జల్ పల్లి,తుక్కుగూడ తదితర మున్సిపాలిటీలలో పారిశుద్ధ విభాగంలో డ్రైవర్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ చంద్రకళ స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే అందరికీ వచ్చే



విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.పర్మినెంట్ కు సంబంధించి పై అధికారులతో చర్చిస్తామన్నారు.అనంతరం సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.కిషన్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జే రుద్రకుమార్ మాట్లాడుతూ..తుర్కయంజాల్ డివిజన్,ఇతర మున్సిపల్ సర్కిల్లలో ఇటీవల కాలంలోనే పెరుగుతున్న జనాభా,విస్తరిస్తున్న కాలనీలలో



పారిశుద్ధ్య పనులు,ఇతర పనులను నిర్వహించడానికి నాలుగైదు సంవత్సరాల నుండి పాతవారు కాకుండా అనేకమంది కొత్త కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించడం జరిగిందనీ వీరందరికీ ఔట్సోర్సింగ్ కార్మికుల వలే కాకుండా మూడు,నాలుగు నెలలకోసారీ వేతనాలు ఇస్తున్న పరిస్థితి ఉందనీ అంతేకాకుండా ఈఎస్ఐ,పీఎఫ్ లాంటి చట్టబద్ధ సౌకర్యాలు కూడా వర్తించడం లేదనీ ముఖ్యంగా శానిటేషన్ విధులు నిర్వహిస్తున్న వీరికి మౌలిక సదుపాయాలైన సబ్బులు,నూనెలు,మాస్కులు,చెప్పులు,బట్టలు కూడా ఇవ్వకుండా ఈ రెండు సంవత్సరాల కాలంలో వీరందరికీ తీవ్రమైన అన్యాయం చేశారని మండిపడ్డారు.ప్రతి నెలకు 5వ తేదీ లోపు రెగ్యులర్గా వేతనాలు,మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు,కాంట్రాక్టర్లు ఒకరి మీద ఒకరు చెప్పుకొని అంతిమంగా కార్మికులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న జీవో నెంబర్ 4 ప్రకారం రూ15600,మేడే కానుకగా రూ.1000లు కలుపుకొని రూ.16,600ల వేతనాలను చెల్లించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కానీ దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు కార్మికుల పాలిట శాపంగా మారి సకాలంలో రాకపోవడంతో తమ కుటుంబాలు గడవక ఇంటి అద్దెలు,పిల్లల ఫీజులు కట్టుకోలేక కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని,అంతేకాకుండా అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి కుటుంబాలను పోషించుకుంటూ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు.కనుక పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే అందజేయాలని,లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని డిమాండ్ చేశారు.అదేవిధంగా జిహెచ్ఎంసిలో విలీనమైన తర్వాత పాత కార్మికులందరినీ జిహెచచవతీతీచంసిలో పేర్లు నమోదు చేయించి,వీరిని మాత్రం డైలీ వైజ్ కార్మికుల లాగే చూడడం దుర్మార్గం అనీ కనుక వెంటనే వీరందరినీ కూడా జిహెచచవతీతీచంసిలో అవుట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించి పేర్లు నమోదు చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిహెచచవతీతీచంసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ,నాయకులు సీహెచ్ జ్యోతిబస్,కార్మికులు నార్ల కంటి సాలయ్య,గోపాల్, ప్రవీణ్,అంజి, వెంకట్ రెడ్డి,వెంకటయ్య,చెక్క ప్రదీప్,స్వప్న,మల్లెల జయ,యశోద,వినోద,మంజుల,విష్ణు,రాధిక, లలిత,యాదమ్మ, యశోద, జ్యోతి, సంజయ్,పి.బాబు,రామచందర్ మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలిచ్చేలా ఎన్నార్టీలు ఎదగాలి

రూ. 50 కోట్లతో ఏపీ ఎన్నార్టీ కార్పస్ ఫండ్

విదేశీ విద్య కోసం ప్రభుత్వ గ్యారెంటీ తో రుణాలు

జ్యూరిచ్ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

20 దేశాల నుంచి కుటుంబాలతో డయాస్పోరాకు హాజరైన తెలుగు ప్రజలు

తెలుగు కుటుంబాలను ఆత్మీయంగా పలకరించిన సీఎం చంద్రబాబు





జ్యూరిచ్, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి , "నేటి శుభోదయ " అమరావతి , హైదరాబాద్ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: తెలుగు జాతి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే తనకు సంతృప్తిగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వివిధ దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరాలని సీఎం ఆకాంక్షించారు. వినూత్న రీతిలో ఆలోచన చేస్తే ఉద్యోగాలు చేసే ఎన్నార్టీలు పారిశ్రామిక వేత్తలుగా మారడం పెద్ద కష్టం కాదని అభిప్రాయపడ్డారు. దావోస్ తొలి రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జ్యూరిచ్ లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ "దావోస్ కు నేను తొలిసారి వచ్చినప్పుడు భారతీయులు తక్కువగా ఉన్నారు. తెలుగు వాళ్లు అసలు లేరు. ప్రస్తుతం ఉన్నది విజయవాడలోనా తిరుపతిలోనా అనేలా జ్యూరిచ్ లో పరిస్థితి ఉంది. 20 దేశాల నుంచి తెలుగు వారు ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది. 195 దేశాల్లో తెలుగు వారు ఉన్నారు. 148 దేశాల్లో ఎన్నార్టీ వ్యవస్థను ఏర్పాటు చేశాం. విదేశాల్లో ఉన్నా తెలుగు సంప్రదాయాలను పాటిస్తూ సంక్రాంతి పండుగ జరుపుకున్నారు. విజన్ 2020, ఐటీ గురించి నేను మాట్లాడిన రోజుల్లో అందరూ విమర్శించారు. కానీ నేను ఆనాడు తీసుకున్న నిర్ణయం వల్ల 195 దేశాలకు తెలుగు వారు వెళ్లడానికి అవకాశం కల్పించింది. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలను ప్రారంభించడం గర్వకారణం. 2047కు భారత దేశం ప్రపంచంలో నెంబర్ ఎకానమీ దేశంగా అవతరిస్తుంది. భారత దేశానికి అత్యంత బలమైన నాయకత్వం నరేంద్ర మోదీ రూపంలో ఉంది. ఉన్నత విద్యను అభ్యసించిన వారిని యువకులను పార్టీలో, ప్రభుత్వంలో ప్రోత్సహిస్తున్నాం. అందుకే లోకేష్, రామ్మోహన్ నాయుడు, టీజీ భరత్ వంటి వారికి పదవులు దక్కాయి. రామ్మోహన్ నాయుడు కేంద్రంలో యువ కెబినెట్ మంత్రి."అని ముఖ్యమంత్రి అన్నారు.

## ఎన్నికల్లో ఎన్నార్టీల సహకారం మరవలేం

"సవాళ్లను ఎదుర్కోవాలి ఇబ్బందులను అధిగమించాలి. దీన్ని యువత అందిపుచ్చుకోవాలి. పదవులు వస్తే గ్లామరే కాదు. రాళ్లు కూడా పడతాయి. వీటిని ఎదుర్కొనడం యువత అలవరచుకోవాలి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నార్టీలు అద్భుతంగా పని చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ కళ్యాణ్ సహకరించారు, బీజేపీ కలిసి వచ్చింది. రాష్ట్రానికి పూర్వ వైభవం తేవాలి. సహకరించమని ఎన్నార్టీలను కోరితే క్షణం కూడా ఆలోచన చేయకుండా తరలి వచ్చారు. కూటమి కోసం పని చేశారు. రాష్ట్రంలోని నేతలు, కార్యకర్తలతో సమానంగా కొందరు ఎన్నార్టీలు కూడా కేసులు పెట్టించుకున్నారు. ప్రజల ఆశీస్సులు, మీ సహకారంతో 93 స్ట్రైక్ రేట్ తో అద్భుత విజయం సాధించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్ నిర్మించడం సాధ్యమా...? అని అందరూ ఆందోళ చెందారు. కానీ 18 నెలల కాలంలో బ్రాండ్ పునరుద్ధరించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పని చేస్తున్నాం. అభివృద్ధి విషయంలో మంత్రులు, నేను పోటీ పడ్డాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించాం. దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. అలాగే దేశానికి వచ్చిన అతి పెద్ద పెట్టుబడి గూగుల్ రూపంలో ఏపీకే వచ్చింది. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తున్నారు. కాకినాడలో గ్రీన్ అమోనియ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశాను. ఏఎం గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. తక్కువ ఖర్చుతో కరెంట్ ఉత్పత్తి చేసేలా పరిశ్రమలు స్థాపిస్తున్నాం. అలాగే తక్కువ ఖర్చుతో విద్యుత్ కొనుగోళ్లు చేపడుతున్నాం. విద్యుత్ విషయంలో సంస్కరణలు చేపట్టడం వల్ల డేటా సెంటర్లు రాష్ట్రానికి వస్తున్నాయి. మొత్తంగా రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడులపై కసరత్తు చేస్తున్నాం. ఇది సాకారమైతే 20 లక్షల ఉద్యోగాలు కల్పించగలం. రాష్ట్రంలోని మారుమూల గ్రామాల నుంచి వచ్చి విదేశాల్లో స్థిరపడ్డారు... మీ ఊళ్లల్లో ఉన్న వారిని అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి చేస్తున్నాం. యూరప్ లో లిచెన్ స్టైన్ చాలా చిన్న దేశం. టెక్నాలజీని అందిపుచ్చుకోవడం వల్లే లిచెన్ స్టైన్ సంపన్న దేశంగా ఎదిగింది. అందుకే క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నాం. డ్రోన్ల ద్వారా ప్రజలకు, వ్యవసాయ, వైద్య రంగాలకు సేవలు అందించేలా చూస్తాం. డ్రోన్ ఆపరేషన్లకు పర్మిషన్లు ఇచ్చే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తీసుకోవాలని కోరుతున్నాను. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా రంగాల అభివృద్ధిపై రాష్ట్రం దృష్టి సారించింది. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్యం మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నాం. ప్రకృతి సేద్యం ద్వారా నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి భద్రతకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం ఏపీ రిజర్వాయర్ల లో 958 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఏఐకు చిరునామాగా భారతీయులు, తెలుగు వాళ్లే ఉన్నారు. దీన్ని అందిపుచ్చుకుని మరింత అభివృద్ధి సాధించాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

## ఒకరు ఉద్యోగం, మరొకరు వ్యాపారం

"జన్మభూమిని మరిచిపోతే చరిత్ర హీనులవుతారు. అలాగే ఖర్మ భూమికి సేవలు అందించాలి. విదేశాల్లో ఉద్యోగాల కోసం వచ్చే వాళు అక్కడి స్థానిక పరిస్థితులతో కలిసిపోవాలి. ఏ ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంతంలోని స్థానికులతో మమేకం కావడమనేది తెలుగు వారి ప్రత్యేకత. ఉద్యోగాలు చేసే వాళ్లుగా కాదు, ఉద్యోగాలు ఇచ్చే వాళ్లుగా తెలుగు జాతి ఎదగాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తాం. ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ అనేది ప్రభుత్వ విధానం. విదేశాల్లో స్థిరపడ్డ తెలుగు వాళ్లల్లో భార్య-భర్త ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే ఒకరు ఉద్యోగం చేయండి. మరొకరు వ్యాపారం చేయండి. ఏపీలో వ్యాపారాలకు, పరిశ్రమలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వ్యాపార, వాణిజ్య రంగంలోకి రావాలనుకున్న ఎన్నార్టీలకు సహకరిస్తాం. విదేశాల్లోను వ్యాపారాలు చేసుకుంటామంటే చేయండి. ఏపీలో పెట్టుబడులు పెడతామన్నా స్వాగతిస్తాం. ఎన్నార్టీలను పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందిస్తూ రూ. 50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నుంచి ప్రభుత్వం తరపున సహకరిస్తాం, గైడ్ చేస్తాం. కొంచెం కొత్త తరహాలో ఆలోచన చేస్తే పారిశ్రామిక వేత్తలుగా రాణించగలరు. వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారిని కో-ఆర్డినేట్ చేసి వారిని అభివృద్ధి చేసేలా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా లోకేష్, రామ్మోహన్ నాయుడు, టీజీ భరత్ వంటి వారు బాధ్యత తీసుకోవాలి. ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలి."అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## విదేశీ విద్య మా బాధ్యత

"చదువు కోవాలని అనుకునే ప్రతి ఒక్కరినీ చదివిస్తాం. ప్రపంచ వ్యాప్తంగా మంచి యూనివర్శిటీలు ఎక్కడున్నా విద్యార్థులకు అవకాశాలు అందేలా చేస్తాం. 4 శాతం వడ్డీతో రుణాలు ఇప్పించి విదేశీ విద్య అందించేలా మేం చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ గ్యారెంటీతో రుణాలు ఇస్తాం. ఏపీ ఫస్ట్ అనే అతి పెద్ద రీసెర్చ్ వ్యవస్థను తెస్తున్నాం. ఐఐటీ-ఐఐఎసచవతీతీచఆర్ కాంబినేషన్ తో ఈ రీసెర్చ్ సెంటర్ తిరుపతిలో స్థాపిస్తున్నాం. కొత్త ఆవిష్కరణలతో యువతకు ఉపాధి చూపించేలా కృషి చేస్తున్నాం. 2047 నాటికి దేశం అగ్రభాగాన నిలుస్తుంది. దేశంలో ఆంధ్రప్రదేశ్ నెంబర్-1 కావాలి.. తెలుగు జాతి వెలగాలి. 30 ఏళ్లకు ముందు భారత దేశం గురించి ప్రత్యేకంగా చర్చించుకునే వారు కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోంది. ఇందులో మనం భాగస్వాములం కావాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

## ఉత్సాహంగా, ఉల్లాసంగా

ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న తెలుగు డయాస్పోరా కార్యక్రమం ఆసాంతం ఆసక్తిగా సాగింది. ఐరోపాలోని 20 దేశాల నుంచి తెలుగు ప్రజలు తరలి వచ్చారు. డయాస్పోరా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తెలుగు వారు వచ్చి స్థిరపడ్డారని చెబుతూ చంద్రబాబు రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల పేర్లు ప్రస్తావించినప్పుడు సభికుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. వివిధ దేశాలకు చెందిన ఎన్నార్టీ ప్రతినిధులు ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రస్తుతం ప్లకార్డులు ప్రదర్శిస్తున్నా వచ్చే ఏడాది తన పర్యటనలో ఎన్నార్టీల అభివృద్ధి గురించి ప్లకార్డులు ప్రదర్శించాలని సీఎం సూచించారు. స్విట్జర్లాండ్ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన సంక్రాంతి పోటీల్లో విజేతలకు సీఎం చంద్రబాబు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం అనంతరం తెలుగు కుటుంబాలను సీఎం చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు. గోదావరి పుష్కరాలకు రావాల్సిందిగా సీఎం చంద్రబాబు తెలుగువారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, ఏపీ ఎన్నార్టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరి రవి పాల్గొన్నారు.

# నగరంలో పలు డివిజన్ల లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

## ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన పలు డివిజన్ల కు చెందిన కాలనీవాసులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 19 నేటి శుభోదయ: నిజామాబాద్ అర్బన్ అభివృద్ధి లక్ష్యంగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తూ డివిజన్ కు కోటి రూపాయల చొప్పున రోడ్లు,డ్రైనేజీ ఇతర అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసినట్లు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు.టియుఎఫచవతీతీచడిసి పథకం ద్వారా నగరంలోని 19వ డివిజన్ పరిధిలోని రోడ్ నెంబర్ 5 లో భూమి పూజ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా 20వ డివిజన్ ఎల్లమ్మ గుట్ట,36వ డివిజన్ నాందేవ్ వాడ,34వ డివిజన్ మిర్చి కాంపౌండ్,49వ డివిజన్ శ్రీదేవి టాకీస్ రోడ్డు,50వ డివిజన్ పరిధిలోని గురుద్వార్ దగ్గర,27వ డివిజన్ పరిధిలోని వర్ని చౌరస్తా ప్రాంతాల్లో,8వ డివిజన్ పరిధిలోని బంగారు మైసమ్మ గుడి,సాయి నగర్ రోడ్ నెంబర్ 2,46వ డివిజన్ పరిధిలోని ముదిరాజ్ గల్లీ (పోచమ్మ గల్లి),44వ డివిజన్ పరిధిలోని ఖలీల్ వాడి ప్రాంతాల్లో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ..నగర అభివృద్ధి లక్ష్యంగా తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన రోడ్లు,నాణ్యమైన డ్రైనేజీ వ్యవస్థ,స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు ఈ ప్రత్యేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.రాబోయే రోజుల్లో అర్బన్ నియోజకవర్గాన్ని దేశంలోనే కాకుండా రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ,ఇంచార్జ్ మునిసిపల్ నగేష్ రెడ్డి,పబ్లిక్ హెల్త్ ఎఈ లు శివకృష్ణ,శంకర్ లు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతో ఉండి పేద పెరిక కులస్తులను
# ఆర్థికంగా ఆదుకోండి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 19 నేటి శుభోదయ**



సోమవారం నగరంలోని యేశీడల టవర్స్ సమీపంలోని శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన పెరిక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలోని అన్ని కుల సంఘాల కంటే పెరిక సంఘం కుల భవనం ఎంతో గొప్పగా నిర్మించారని వారిని అభినందించారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన కార్యవర్గం ఐక్యమత్యంతో ఉండి మీలో మీకు ఉన్న విభేదాలు వీడి అన్నదమ్ముల్లా ఉండి మీలో ఉన్న పేద కులస్తులను ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని వారిని కోరారు.ఐక్యమత్యంతో ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అది లోపిస్తే సంఘ అభివృద్ధి అసాధ్యమని తెలిపారు.మీరు ఐక్యమత్యంతో ఉంటే రాజకీయ నాయకుల దగ్గరికి మీరు వెళ్లాల్సిన అవసరంలేదని,తమలాంటి ఆయా రాజకీయ పార్టీ నేతలు మీ దగ్గరికి వచ్చి మీ బాగోగులు ఏంటో తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తారని తేల్చి చెప్పారు.ప్రమాణ స్వీకారం అయిన తర్వాత పెరిక సంఘం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అరవింద్,అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి,తాహెర్ బిన్ హందన్,గడుగు గంగాధర్,మండవ వెంకటేశ్వర్లు,పెరిక సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 19 నేటి శుభోదయ: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ,ఈ నెల 21వ తేదీ లోగా పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు.దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు.అగ్నిమాపక శకటం అందుబాటులో ఉండాలని ఫైర్ డిపార్ట్మెంట్ వారికి,అంబులెన్స్,ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్,సబ్ కలెక్టర్ వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,అదనపు డీసీపీ బస్వారెడ్డి,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 73 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 19 నేటి శుభోదయ: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లు అంకిత్,కిరణ్ కుమార్ లతో పాటు సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,అదనపు డీసీపీ బస్వారెడ్డి,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,నిజామాబాద్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్,హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్,బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ 17వ వార్డులో బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు

**కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలు గ్రహించారు: మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 19 నేటి శుభోదయ: ఆర్మూర్ మున్సిపాలిటీలోని 17వ వార్డులో బీఆర్ఎస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు జరిగాయి.మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఇమ్రాన్ వారి సతీమణి కౌసర్ బేగం,దాదాపు 500 మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు.మహిళలకు రూ.2500,పెన్షన్ రూ.4000కు పెంపు,కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్‌లో తులం బంగారం వంటి హామీలు ఏవీ అమలు కాలేదని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మి మోసపోయామని ఆర్మూర్ ప్రజలు బాధపడుతున్నారని అన్నారు.కేసీఆర్,జీవన్ రెడ్డిల నాయకత్వాన్ని ప్రజలు కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత పదేళ్ల కాలంలో కేసీఆర్,కేటీఆర్ సహకారంతో జీవన్ రెడ్డి ఆర్మూర్‌లో వందల కోట్ల రూపాయలతో ఊహించని అభివృద్ధి చేశారని కొనియాడారు.కాంగ్రెస్ మోసానికి ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి,ఆర్మూర్ మున్సిపాలిటీపై మళ్లీ గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఫిబ్రవరిలోగా వయనాడ్ బాధితులకు
# మొదటి దశలో పూర్తయిన ఇళ్లు

తిరువనంతపురం : వయనాడ్ బాధితుల కోసం పూర్తయిన మొదటి దశ ఇళ్లను 2026 ఫిబ్రవరిలోగా అందిస్తామని కేరళ రెవిన్యూ మంత్రి కె. రాజన్? పేర్కొన్నారు. పునరావాస ప్రక్రియలో ఇది కీలకమైన మైలురాయిగా నిలవనుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం వయనాడ్?లో మంత్రి మీడియాతో మాట్లాడారు. కల్పేట సమీపంలోని ఎల్సన్ ఎస్టేట్ లో విస్తృత టౌన్ షిప్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఈ ఇళ్లు, అవసరమైన అన్ని ప్రాథమిక సౌకర్యాలతో నివాసానికి సిద్ధంగా ఉంటాయని అన్నారు.

# ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

### వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

### పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 19 నేటి శుభోదయ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ సలహాదారు,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత సంకల్పంతో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు.బోధన్ పట్టణంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు సోమవారం బోధన్ లోని రోటరీ భవన్ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి రూ.కోటీ 99 లక్షల విలువ చేసే వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.పట్టణ మహిళా సంఘాలకు మొట్ట మొదటిసారి తమ ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కింద నిధులను కేటాయించిందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న ఇతోధిక తోడ్పాటు గురించి ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,సమాఖ్య ప్రతినిధులు ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ప్రకటించారు.బ్యాంకు లింకేజీ,వడ్డీ లేని రుణాలతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించాలని సూచించారు.మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం విరివిగా రుణాలు అందించడమే కాకుండా సోలార్ విద్యుత్ ప్లాంట్లు,పెట్రోల్ బంకులు,ఆర్టీసీ అద్దె బస్సులు,స్కూల్ యూనిఫాంల స్టిచింగ్,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి వాటిని సైతం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇళ్ళను మహిళల పేరిట మంజూరు చేస్తోందని,మహిళా సంఘాల సభ్యులకు ఇంటి నిర్మాణం కోసం రుణాలను కూడా అందజేస్తున్నామని తెలిపారు.ఎంబ్రాయిడరీ వర్క్ నైపుణ్యం కలిగి ఉన్న మహిళా సభ్యులకు కుట్టు యంత్రాలు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..మహిళల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసేలా ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు.రుణాలతో పాటు మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తోందని అన్నారు.ప్రభుత్వ తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వడ్డీ లేని రుణాలను ఇతర అవసరాలకు మళ్లించకుండా,లాభాలను అందించే వ్యాపారాలలో పెట్టుబడిగా వినియోగించాలని హితవు పలికారు.ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ,ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు.సరికొత్త ఆలోచనలతో ప్రణాళికాబద్ధంగా అంకిత భావంతో కృషి చేస్తే అనూహ్య రీతిలో ఆర్థిక విజయాలు సాధించవచ్చని అమెజాన్ వంటి వ్యాపార సంస్థల విజయాల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ ఉటంకించారు.అయితే,ఎంత ఉత్సాహంగా రుణాలు తీసుకుంటున్నారో,అంతే ఉత్సాహంతో తిరిగి చెల్లించేందుకు చొరవ చూపాలని అన్నారు.ప్రభుత్వ పథకాలు,కార్యక్రమాల గురించి ప్రతి మహిళా సభ్యురాలు అవగాహన కలిగి ఉండాలన్నారు.అప్పుడే అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకుని,ప్రభుత్వ లక్ష్యం దిశగా ముందుకు సాగుతారని సూచించారు.కేవలం ఆర్థిక ప్రగతి మాత్రమే కాకుండా సామాజిక అభివృద్ధిని సైతం సాధించేలా మహిళలను చైతన్యవంతులను చేయాలని సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు.సంఘాల కార్యకలాపాల నిర్వహణను పకడ్బందీగా పర్యవేక్షించాలని,తీర్మానాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,డీఆర్డీఏ సాయాగౌడ్,మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ,నిజామాబాద్ డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి,పట్టణ మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్గానిక్ పసుపు పంటకు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్

### పసుపు బోర్డు తొలి వార్షికోత్సవ సభలో ఎం.పీ,కలెక్టర్ వెల్లడి

### సేంద్రీయ సాగుపై దృష్టి సారించాలని పసుపు రైతులకు పిలుపు

### ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని హామీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 19 నేటి శుభోదయ: జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఆర్గానిక్ పసుపు పంటకు విస్తృత స్థాయిలో డిమాండ్ ఉన్నందున సేంద్రీయ విధానంలో పసుపు పంట సాగుపై దృష్టిని కేంద్రీకరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి,కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు పిలుపునిచ్చారు.జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో తొలి వార్షికోత్సవ సభ,రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎం.పీ అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేయగా,కలెక్టర్ ఇలా త్రిపాఠి,పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి,బోర్డు కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఐ.ఏ.ఎస్ అధికారిని ఎన్.భవాని శ్రీ,రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా పసుపు బోర్డు ద్వారా ఏడాది కాలంగా రైతులకు అందించిన తోడ్పాటు,చేపట్టిన కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోర్డు చైర్మన్,కార్యదర్శులు వివరించారు.ఎం.పీ అరవింద్ మాట్లాడుతూ..పసుపు సాగులో నిజామాబాద్ జిల్లా ప్రత్యేకతను కలిగి ఉందని,మూడు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంత రైతులు అలుపెరుగకుండా కొనసాగించిన పోరాటాలు,నిరవధిక కృషి ఫలితంగా జాతీయ పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏడాది క్రితం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిందని అన్నారు.బోర్డు ఏర్పాటైన ఫలితంగా ఇక్కడి పసుపు పంటకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఏర్పడుతోందని,విదేశాలకు నిజామాబాద్ ప్రాంత పసుపు పంటను పరిచయం చేయడంలో బోర్డు సఫలీకృతం అయ్యిందని అన్నారు.మునుముందు బోర్డు ద్వారా పసుపు రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటికే దేశ వ్యాప్తంగా చూస్తే పసుపు పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని అన్నారు.అయితే రైతులు ఆర్గానిక్ పసుపు పంటను సాగు చేస్తే మరింత డిమాండ్ ఉంటుందని ఎం.పీ సూచించారు.ఎన్ని వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసినా,ఆర్గానిక్ పసుపు పంటను మంచి డిమాండ్ తో కూడిన ధర పొందవచ్చని,ఈ మేరకు ట్రేడర్లను రప్పించే బాధ్యతను బోర్డు స్వీకరిస్తుందని అన్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..పసుపు రైతుల సాధకబాధకాల గురించి తనకు స్పష్టమైన అవగాహన ఉందని,వారికి ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని భరోసా కల్పించారు.రైతులు పురాతన సంప్రదాయ పద్ధతులకు బదులుగా,అందుబాటులోకి వచ్చిన ఆధునిక,సాంకేతిక విధానాలలో నాణ్యమైన పసుపు పంటను సాగు చేసేందుకు కృషి చేయాలని సూచించారు.ఆధునిక యంత్ర పరికరాలను,నాణ్యమైన వంగడాలను వినియోగించడంతో పాటు,సేంద్రీయ విధానంలో పంటను సాగు చేస్తే జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంటుందని హితవు పలికారు.పసుపు ఎగుమతులను అంతర్జాతీయ స్థాయిలో జరిగేలా పసుపు బోర్డు విశేషంగా కృషి చేస్తోందని,రైతులు కూడా మరింత నాణ్యమైన పసుపు పంటను పండిస్తే మంచి మద్దతు ధర పొందవచ్చని సూచించారు.కేవలం పంట సాగుకే పరిమితం కాకుండా,పసుపు ప్రాసెసింగ్ విధానాలలోనూ శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలని,ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.ఈ దిశగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని,పసుపు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకుడు శ్రీనివాస్ రావు,పసుపు బోర్డు అధికారులు,రైతులు,ట్రేడర్లు పాల్గొన్నారు.




## ఖానాపూర్,కాలూర్,సారంగాపూర్ డివిజన్ ల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఖానాపూర్ లో రూ.ఒక కోటి పనులకు,కాలూర్ లో రూ.3.69 కోట్ల పనులకు,సారంగాపూర్ లో రూ.ఒక కోటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 19 నేటి శుభోదయ: నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని ఖానాపూర్,కాలూర్,సారంగాపూర్ డివిజన్ లలో మొత్తం రూ.5.69 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతి రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.ఖానాపూర్ డివిజన్‌లో సీసీ రోడ్లు,డ్రైనేజీ వంటి పనులకు రూ.1 కోటి నిధులు,కాలూర్ లో మరో రూ.3.69 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఖానాపూర్, కాలూర్ లలో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్,కాలూర్ డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత ప్రభుత్వ కాలంలో పట్టించుకోని ఖానాపూర్,కాలూర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే ఖానాపూర్ కి రూ.442 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని గుర్తు చేశారు.కాలూర్ కి రూ.673.73 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.సారంగాపూర్ గ్రామానికి మాత్రమే ఇప్పటి వరకు 387.06 కోట్ల అభివృద్ధి పనులు చేశామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అద్దె బస్సులు,ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత రేషన్ కార్డుసన్న బియ్యం,రైతులకు రుణమాఫీ,రైతు భరోసా బోనస్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరుతున్నాయని వివరించారు.ఖానాపూర్,కాలూర్ లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఇప్పటి వరకు రూ.11.88 కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టామని,తాజా శంకుస్థాపనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఖానాపూర్,కాలూర్ ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు.త్వరలో జరిగే నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కాలూర్ లో తన సొంత సిడిపి నిధులతో రూ.10 లక్షలతో మహిళా భవనం చేపడతామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని,గుజరాత్ మోడీ దేశాన్ని అమ్ముకుంటున్నాడని విమర్శించారు.ఎయిర్ పోర్టులు,రైల్వే స్టేషన్లు,రోడ్లు,టోల్ గేట్లను ఆదాని,అంబానికి బిజెపి వాళ్లు అమ్ముకుంటున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.త్వరలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయని టిఆర్ఎస్ బిజెపి ఒకటై రాముడు అక్షింతలు తీసుకువచ్చి ఓట్లు అడుగుతారని అన్నారు.బిఆర్ఎస్ బిజెపిని నమ్మి ఓట్లు వేస్తే నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధి చెందదని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడీల రాములు,గంగా నర్సయ్య,అగ్గు భోజన్న,యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,ఖానాపూర్ డివిజన్ అధ్యక్షులు రాజేందర్,ఎఎంసి డైరెక్టర్ లు రాజలింగం,భాగరెడ్డి,గంగారెడ్డి,నరేందర్,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,హనుమండ్లు,మునిపల్లి సాయిరెడ్డి,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

